సాధన గ్రంథ మండలి, 54.

గీతా కదంబము

ప్రథమ దళము

అనువాదకుడు

గట్టి లక్ష్మీనరసింహ శాస్త్రి

ప్రకాశకులు

సాధన గ్రంథ మండలి, తెనాలి.

★

ప్రథమ ముద్రణము
1954

★

మూల్యము
రూపాయి పావలా

★

జానకీరాం ప్రెస్, తెనాలి.

సాధన పంచకమ్

శ్రీమదాచార్యస్వామి విరచితమ్

వేదో నిత్య మధీయతాం తదుదితం కర్మ స్వనుష్ఠీయతాం
తేనేశస్య విధీయతా మపచితిః కామ్యే మతి స్త్యజ్యతామ్,
పాపౌఘః పరిధూయతాం భవసుఖే దోషోఽనుసంధీయతా
మాత్మేచ్ఛా వ్యవసీయతాం నిజగృహా త్తూర్ణం వినిర్గమ్యతామ్. ౧

సంగః సత్సు విధీయతాం భగవతో భక్తి ర్దృఢా ధీయతాం
శాంత్యాదిః పరిచీయతాం దృఢతరం కర్మాశు సంత్యజ్యతామ్,
సద్విద్వా నుపసర్ప్యతాం ప్రతిదినం తత్పాదుకా సేవ్యతాం
బ్రహ్మైకాక్షర మర్థ్యతాం శ్రుతిశిరోవాక్యం సమాకర్ణ్యతామ్. ౨

వాక్యార్థశ్చ విచార్యతాం శ్రుతిశిరఃపక్షః సమాశ్రీయతాం
దుస్తర్కాన్ సువిరమ్యతాం శ్రుతిమత స్తర్కోఽనుసంధీయతామ్,
బ్రహ్మైవాస్మి విభావ్యతా మహరహః గర్వః పరిత్యజ్యతాం
దేహేఽహమ్మతి రుజ్ఝ్యతాం బుధజనై ర్వాదః పరిత్యజ్యతామ్. ౩

క్షుద్వ్యాధిశ్చ చికిత్స్యతాం ప్రతిదినం భిక్షౌషధం భుజ్యతాం
స్వాద్వన్నం న తు యాచ్యతాం విధివశాత్ ప్రాప్తేన సంతుష్యతామ్,
శీతోష్ణాది విషహ్యతాం న తు వృథా వాక్యం సముచ్చార్యతా
మౌదాసీన్య మభీప్స్యతాం జనకృపానైష్ఠుర్య ముత్సృజ్యతామ్. ౪

ఏకాంతే సుఖ మాస్యతాం పరతరే చేతః సమాధీయతాం
పూర్ణాత్మా సుసమీక్ష్యతాం జగ దిదం తద్బాధితం దృశ్యతామ్,
ప్రాక్కర్మ ప్రవిలాప్యతాం చితిబలా న్నాప్యుత్తరైః శ్లిష్యతాం
ప్రారబ్ధం త్విహ భుజ్యతా మథ పరబ్రహ్మాత్మనా స్థీయతామ్. ౫

యః శ్లోకపంచక మిదం పఠతే మనుష్యః
సంచింతయ త్యనుదినం స్థిరతా ముపేత్య,
తస్యాశు సంసృతి దవానల తీవ్ర ఘోర
తాపః ప్రశాంతి ముపయాతి చితిప్రసాదాత్.

మనవి

మహాశయులారా !

మా సాధన గ్రంథ మండలికి, ఈ గీతాకదంబము అను గ్రంథముతో, సప్తవర్షములు పూర్తియైనవి. నేటివరకు మండలి చేసిన కృషి మీకు విదితమె గదా. మండలికి తగిన ఆర్థికసంపద లేకపోవుటచేతను, పోషకవర్గము తాము చూపవలసిన ఆదరాభిమానములు చూపకపోవుటచేతను, అనేక కష్టనష్టములకు లోనై గ్రంథ ముద్రణ నడుచుచున్నది. నేటికి షుమారు ఇరువదియైదువందల రూపాయలకు పైగా ఋణమైయున్నది. ఈ విషయము మా పోషకవర్గమునకు లోగడ రెండుమూడు మారులు ఈ విధముగ తెలుపుచు, ప్రత్యేకముగ జాబులు కూడ వ్రాసితిమి. ఏకొలదిమందియో తప్ప, మిగిలినవారందరు సమాధానమైన వ్రాయలేదు. మీ వంటి సహృదయులను ఆధారముగా గొని యీ కృషి చేయుచుంటిమి.

నేటికి 3, 4, 5 సంవత్సరముల పారితోషికములు, అభిమానులు, సభ్యులు, పోషకులు యివ్వవలసియుండిరి. రాజపోషకులలోను కొందరు గలరు. దయచేసి వెంటనె తాము లోగడ యివ్వవలసిన చందా పంపి, ఈ 1954 సంవత్సరము తాలూకు చందాకూడ పంపి, మా యీ కృషిని ప్రోత్సహింప గోరుచుంటిమి. ఇట్టి ఉత్తమసంస్థలు మీవంటి సహృదయుల ఆధారమువలననే నడచుచుండును. మీయందలి విశ్వాస అభిమానములచే నేటివరకు గ్రంథములు పంపుచుంటిమి. గ్రంథములు ఎక్కువ పేజీలు గలవిగా ప్రకటించుటవలన పోస్టు ఖర్చులుకూడ యెక్కువగుచున్నవి. కావున, తామీయవలసిన రుసుమును ఇచ్చి సాయపడగల రని అట్టివారిని కోరుచున్నాము.

మండలి ప్రారంభించిననాటినుండి నేటివరకు మాకు యథోచితముగ కోరినతోడనే ప్రతిసంవత్సరము తోడ్పడుచున్న మా మండలి పోషకవర్గమునకు మా కృతజ్ఞతలు తెలుపుచుంటిమి.

రాబోవు ఎనిమిదవవత్సర గ్రంథము "శంకర గ్రంథ రత్నావళి" శ్రీ శంకరాచార్యులవారి ఉపదేశప్రకరణ గ్రంథములు 40, ఒక సంపుటముగా వెలువరించు చున్నటుల లోగడ తెలిపియుంటిమి. ఈ గ్రంథము షుమారు 300 పేజీలలో చక్కని బైండుతో, ఈ నెలాఖరుకు తయారగుచున్నది. సహృదయుల కెల్లరకు మా కృతజ్ఞతలు.

తెనాలి
విజయ మాఘము }

సంపాదకులు
బులుసు సూర్యప్రకాశ శాస్త్రి
సాధన గ్రంథ మండలి.

ప్రస్తావన

వేదమునందు చొరవ గలుగనివారి నుద్ధరించు తలంపున శ్రీ వేదవ్యాస భగవానుడు పురాణవాఙ్మయమును నిర్మించి నాడు. వ్యాస భగవానుడు సాక్షాద్భగవానుని మాఱురూపే యయినట్లు, పురాణములును వేదముల మాఱురూపే యని చెప్ప వచ్చును. వ్యాసభగవానునిచే నిర్మితము లైన పురాణములు, మహాపురాణములు అని పేరొందినవి.

మహాపురాణముల ననుసరించి ఆయా కాలములందు ఆయా పురాణములు కొన్ని, ఆయా మహర్షులచే ప్రవర్తితము లై యున్నవి. అవి ఉపపురాణములు అనుపేర ప్రసిద్ధములు. ఉపపురాణముల అభిప్రాయము సైతము భగవత్తత్త్వ నిరూపణముతో పాటు ధర్మోపదేశముగూడ గావించి, లోకము నుద్ధరించుటయే.

మహాపురాణ ఉపపురాణములలో 'గీతలు' అనుపేర కొన్ని ఘట్టములు గ్రథితములై యున్నవి. గీత లేక గీతము అనగా గానము చేయబడినది అనగా ఉపదేశింపబడినది అని తాత్పర్యము. కావున, సనందనాది బ్రహ్మపుత్త్రులు, లేక వసిష్ఠ వామదేవాది మహర్షులు, లేక నారాయణ నారదాదులు, మరీచ్యాదులకు, దేవగణములకు, మహర్షులకు లేక సాక్షాద్భగవానుడే స్వభక్త శిష్య గణములకు, బోధించి యున్నట్లు ఆయా గీతలు మహోత్తమ సంప్రదాయ బద్ధములై ఆయా పురాణములలో కూర్పబడి యున్నవి.

వేదములకు ఉపనిషత్తులువలె, పురాణములకు గీతలు శిరోమణులు అని చెప్పవలెను. అవి ఆత్మానుశాసనమును, ధర్మానుశాసనమును, యోగానుశాసనమును, భక్త్యనుశాసన

మును, గావించినవి. గీతలను నిత్యపారాయణ విధానమున అభ్యాసమున నుంచుకొని, తదర్థము నెఱిగి, అనుభవమున నిడుకొను వారు ఇహ పర సుఖముల నొంద గలుగుదు రనుటలో సందియము లేదు. ఆ విషయమును గీతలే స్వయముగా నిరూపించి యున్నవి.

మనకు మిక్కిలి అనుభవములో నున్న భగవద్గీత మున్నగునవియే గాక, పెక్కుగీతలు పురాణములలో నున్నవని పూర్వమే చెప్పితిమిగదా. అవి, కపిలగీత, భరతగీత, గోపికాగీత, భ్రమరగీత, శ్రుతిగీత, అవధూతగీత, హంసగీత, భిక్షుగీత, ఐలగీత, శ్రీరామగీత, యమగీత, పింగళగీత, శంపాకగీత, మంకిగీత, బోధ్యగీత, విచఖ్యుగీత, హారీతగీత, వృత్రగీత, పరాశరగీత, అనుగీత, బ్రాహ్మణగీత, ఈశ్వరగీత, హనుమద్గీత, అరుణగీత, పాండవగీత, అష్టావక్రగీత, గణేశగీత, ఉత్తరగీత, శ్రీదేవిగీత, బ్రహ్మగీత, శివగీత, వ్యాసగీత, సూతగీత, సూర్యగీత, ఇత్యాది నామములతో నెన్నియో ప్రసిద్ధములుగా నున్నవి. ఈ గీతలలో కొన్నిగీతలు ఈశ్వరగీత, శివగీత, గణేశగీత ఇత్యాదులు, అదే పేరున రెండు మూడు పురాణములలోగూడ చెప్పబడి యున్నవి. అవి పరమార్థమున నొకే యాశయముతో నున్నను, వివరణమున కొద్దికొద్ది మార్పులతో నున్నవి. అది యుక్తమే.

మొత్తముమీద, ప్రతిమనుజుడును ఈ గీతలను పఠించి, అర్థము దెలిసికొని, అనుభవమున నిడుకొని, ఆత్మోద్ధరణము గావించుకొనవలసినదే. ఇహ పర కల్యాణమును బడయుటకు గీతాభ్యాసముకన్న సులభమైన మార్గ మింకొకటి లేదు. గీతాభ్యాసరతు డగువాడు ఆత్మరతు డగు ననుటలో సందియము లేదు.

సకలజనులకు ముఖ్యముగా సాధకులకు అత్యంతోపకార కారులుగా నుండునట్లు ఈ గీతలను కూర్చి, గీతాకదంబము అను పేర కొన్ని దళసంపుటములుగా వెలువరింప బూనితిమి. ఫలవ దర్థావబోధ అత్యంతావశ్యకము కావున, సులభమై సరళమైన శైలిలో, శ్లోకానుక్రమమున తెలుగున తాత్పర్యముకూడ వానితో జతపఱుప సంకల్పించితిమి.

అందు, ఈ ప్రథమ దళమును ఐదు గీతలతో ముగించితిమి. అవి వరుసగా ౧ గోపికాగీత, ౨ భ్రమరగీత, ౩ హంసగీత, ౪ భిక్షు గీత, ౫ అవధూత గీత అనునవి. గోపికాగీత, శ్రీమద్భాగవతము దశమ స్కంధమున ముప్పదియొకటవ యధ్యాయము. భ్రమర గీత, శ్రీమద్భాగవతము దశమస్కంధమున నలువదియేడవ యధ్యాయము. హంసగీత, శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధ మున పదమూడవ యధ్యాయము. భిక్షుగీత, శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున ఇరువదిమూడవ యధ్యాయము. అవధూత గీత, శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ యధ్యాయములు. పై విషయములు వివరముగా తెలియుటకును ఆయా గీతల పూర్వాపరసందర్భములు ప్రదర్శిం చుటకును, కదంబములో ఆయా గీతల ప్రారంభమున సవిశేషము లగు అవతారికలు పొందుపఱిచితిమి.

పై గోపికాగీత మొదలు అవధూతగీత వఱకు గల ఐదు గీతలే గాక, శ్రీమద్భాగవతమున, శ్రుతిగీత, ఐలగీత, కపిలగీత, భరతగీత అను మఱి నాలుగు గీతలు కలవు. శ్రుతిగీత, దశమ స్కంధమున నెనుబదియేడవ అధ్యాయమునను; ఐలగీత, ఏకాదశ స్కంధమున ఇరువదియాఱవ యధ్యాయమునను; కపిల గీత,

తృతీయ స్కంధమునను; భరతగీత, పంచమస్కంధమునను నిబద్ధములు. భరతగీత, మా సాధన గ్రంథ మండలిలో 'జడభరతుడు' అను పేర 46 వ గ్రంథముగా వచనరూపమున 1951 వ సంవత్సరమున ప్రకటితము.

ఇట్లే, తక్కిన గీత లన్నియు గీతాకదంబ సంపుటములలో దళములుగా, వరుసగా, సాధక పాఠక లోకముల కరకమలాంజలులకు అందజేయ గలము.

గీతాకదంబ ప్రకాశములో లోకము తగిన చేయూత నీయగల దను నమ్మికతోడనే, గ్రంథమండలి ఈ కార్యక్రమము నవలంబించినది.

తమ తొందరపనులను గూడ లెక్కింపక వెనువెంటనే మా పుస్తకములను సర్వాంగ సుందరముగా ముద్రించి యిచ్చుచున్న శ్రీ జానకీరాం ప్రెస్సువారికి మా కృతజ్ఞత దెలుపుకొనుచున్నాము.

— ప్రకాశకులు

౧ గోపికాగీత

భగవంతునియందు నిరూఢమైన సర్వాత్మభక్తి గలవారిలో మొట్టమొదటివారు గోపికలు. గోపికలకు, శ్రీకృష్ణభగవానునికంటె వేఱు లేదు. శ్రవణ స్పర్శన దర్శనాలాప నిషేవణాదులతో భగవంతునిగూడి కాలము గడపవలయునేకాని, అట్టిది లేనిక్షణము గోపికలకొక మహాయుగముగా దుర్భరముగా నుండెడిది. శ్రీకృష్ణభగవానుడు దూరమైన క్షణము, వారినాపాదమస్తకము దావాగ్నివలె దహించెడిది. వారిపలుకులు, చేతలు, అన్నియు, శ్రీకృష్ణభగవత్పరాయణములే. వేదమయుడగు శ్రీకృష్ణభగవానుడు, ఉపనిషత్స్వరూపములగు గోపాంగనలతో, అట్టి అద్భుతలీలలను గావించి, కేవల గ్రామ్యవిలాసమున లోకమునకు గనిపించుచు, భక్తబృందము నుద్ధరించినాడు. ఈ చరిత్రమును శ్రీ వ్యాసభగవానుడు, శ్రీమద్భాగవతమున, పారవశ్యముతో వర్ణించినాడు. అందు దశమస్కంధమున గోవిందపరాయణలైన గోపికలు, తమ సర్వస్వమగు శ్రీకృష్ణుడు దూరము కాగా, సహింపనేరక, దేహగేహాదికము మఱచి, కలిసి కట్టుగా శ్రీకృష్ణునిలీలను దలచి చెప్పుకొని, ముక్తకంఠముతో నాతనినే గానముచేసిరి. అదియే గోపికాగీత యని, ప్రసిద్ధమై యున్నది. ఇది అతిపవిత్రమైన ఘట్టము. సామాన్యవిచారమున నీఘట్టము, కథారూపమున స్ఫురించినను, ప్రతిపదమున మహార్థబోధకమై, సర్వశ్రుతిసారసంగ్రహమై అనుభవమున కందును. ఇది అనుదినము అనన్యభావమున గానము చేయువారలకు గోపికలకువలె శ్రీకృష్ణుడు దివ్యదర్శన మిచ్చి, పాయకుండగలడు.

ధనమానమదములతో నిండియున్నవానికి, భగవదనుగ్రహమును బడయుటకవకాశమే లేదనియు, భగవంతుడు తా ననుగ్రహింపదలచినవారి ధనమానమదముల నడగించి హరించివేయుననియు, గోపికాగీత ఘట్టము పారమార్థికముగా వివరించుచున్నది.

గోప్య ఊచుః

జయతి తేఽధికం జన్మనా వ్రజః
శ్రయత ఇందిరా శశ్వ దత్ర హి,
దయిత ! దృశ్యతాం దిక్షు తావకా
స్త్వయి ధృతాసవ స్త్వాం విచిన్వతే. ౧

శరదుదాశయే సాధుజాతస
త్సరసిజోదరశ్రీముషా దృశా,
సురతనాథ ! తేఽశుల్కదాసికా
వరద ! నిఘ్నతో నేహ కిం వధః ? ౨

విషజలాశయాద్ వ్యాళరాక్షసా
ద్వర్ష మారుతా ద్వైద్యుతానలాత్,

గోపిక లనిరి

ఓ ప్రియుఁడా ! నీవు జన్మించుటచేత, వ్రజము సర్వోత్కృష్టముగా నున్నది. ఎందువలన ననఁగా — లక్ష్మీకూడ, ఈ నంద గోకులమునే ఆశ్రయించినది. ఈ గోపికలుమాత్రము నీయందే ప్రాణము లిడుకొని అన్నిదిక్కుల నిన్నే వెదకుచున్నారు. కావున, దర్శన మిమ్ము. ౧

ఓ సురతనాథ ! నీవు వరదుఁడవుకదా ? శరత్సరోవరము నందలి సరసిజశ్రీ నపహరించు శ్రీగంటిచూపుతో నీవు, ప్రతిఫలము నపేక్షింపక నీ దాస్యమును చేయుచున్న యీ గోపికలను ప్రహరించి, బాధించుట వధ కాదా ? ౨

ఓ శ్రేష్ఠుఁడా ! విషమయమైన మడుగునుండియు, సర్పరూపుఁడైన రాక్షసునిబారినుండియు, పెద్ద గాలివాననుండియు,

వృషమయాత్మజా ద్విశ్వతో భయా
దృషభ ! తే వయం రక్షితా ముహుః. ౩

న ఖలు గోపికానందనో భవా
నఖిలదేహినా మంతరాత్మదృక్,
విఖనసార్థితో విశ్వగుప్తయే
సఖ ! ఉదేయివాన్ సాత్వతాం కులే. ౪

విరచితాభయం వృష్ణిధుర్య ! తే
శరణ మీయుషాం సంసృతే ర్భయాత్,
కరసరోరుహం కాంత ! కామదం
శిరసి ధేహి నః శ్రీ కరగ్రహమ్. ౫

పిడుగుపాటులనుండియు, దావాగ్నినుండియు, మయాసురుని బారి నుండియు, మఱి యితరములైన అనేక భయకష్టములనుండియు నీవు మమ్ము పలుమారులు రక్షించియే యుంటివిగదా ? ౩

ఓ సఖుడా ! నీవు నిజమునకు గోపికానందనుడవు కావు. అఖిలదేహులలో నంతరాత్మవుగా నుండువాడవు. బ్రహ్మ ప్రార్థింపగా, లోకములను రక్షించుటకై సాత్వతకులమున నుదయించితివి. ౪

ఓ వృష్ణివర్యా ! మనఃకాంతుడా ! కృష్ణా ! సంసారమునకు వెఱచి శరణు పొందినవారలకు అభయ మొసగి, సమస్త కామముల నిచ్చునట్టియు, శ్రీని చెట్టబట్టినట్టియు, నీ కరపద్మమును మా శిరస్సున నుంచుము. ౫

వ్రజజనార్తిహన్! వీర! యోషితాం
నిజజనస్మయధ్వంసనస్మిత!
భజ సఖే! భవత్కింకరీః స్మ నో
జలరుహాననం చారు దర్శయ. ౬

ప్రణతదేహినాం పాపకర్శనం
తృణచరానుగం శ్రీనికేతనమ్,
ఫణిఫణార్పితం తే పదాంబుజం
కృణు కుచేషు నః కృంధి హృచ్ఛయమ్. ౭

మధురయా గిరా వల్గువాక్యయా
బుధమనోజ్ఞయా పుష్కరేక్షణ!
విధికరీరిమా వీర! ముహ్యతీ
రధరసీధునాప్యాయయస్వ నః. ౮

ఓ సఖుడా! నీవు వీరాధివీరుడవు. నిజజనుల గర్వమును నవ్వుతోడనే హరించువాడవు. వ్రజవాసుల ఆర్తిని బాపగొట్టు వాడవు. కావున, నీ సేవికలమైన మాదగ్గఱకు రమ్ము. చక్కని నీ ముఖారవిందము నీ గోపికలకు జూపుము. ౬

ప్రణతులగువారల పాపముల నశించునదియు, శ్రీకి నివాసమైనదియు, గోవులవెంట నడచినట్టిదియు, కాళియుని పడగలపై నిలువబడినదియు, గాను నీ పాదారవిందమును, మా కుచములపై నిడి, మా హృదయవ్యథను తొలగింపుము. ౭

ఓ పుండరీకాక్ష! బుధులమనస్సులను హరించి, చమత్కారము లైన వాక్యములతో మధురమధురమైన నీపలుకులకు మోహపడి సర్వాత్మనా నీయాజ్ఞావర్తినులమైన, ఈ మమ్ము అధరామృతముతో తృప్తిపఱుపుము. ౮

తవ కథాఽమృతం తప్తజీవనం
కవిభి రీడితం కల్మషాపహమ్,
శ్రవణమంగళం శ్రీమ దాతతం
భువి గృణంతి యే భూరిదా జనాః. ౯

ప్రహసితం ప్రియ! ప్రేమవీక్షితం
విహరణం చ తే ధ్యానమంగళమ్,
రహసి సంవిదో యా హృదిస్పృశః
కుహక! నో మనః క్షోభయంతి హి. ౧౦

చలసి యద్వ్రజా చ్చారయన్ పశూన్
నలినసుందరం నాథ! తే పదమ్,
శిలతృణాంకురైః సీదతీతి నః
కలిలతాం మనః కాంత! గచ్ఛతి. ౧౧

నీకథామృతము తాపత్రయతప్తు లగువారలకు జీవనము గలిగించునది. మహాకవులు దానినే కీర్తించుచుందురు. సమస్త కల్మషములను హరించునది. వీనులకు విందులు గూర్చునది. అతివిస్తారమై, శ్రీమంత మైనది. భూలోకమున నద్దానిని గీర్తించువారు, బహుసుకృతులు సుమా! ౯

ఓ ప్రియుడా! నీచిఱునవ్వు, ప్రేమపూరితమైన చూపు, విహారము, హృదయమున నదుకు నర్మక్రీడలు, ఓ కపటవర్తనుడా! మా మనస్సును చాల క్షోభపెట్టుచున్నవి. ౧౦

ఓ మనఃకాంతుడా! నీవు ఆవులను దోలుకొని, వ్రజములోనుండి బయలుదేఱగానే నలినసుందరమైన నీచిన్నియడుగు, ఱాళ్లు, ముండ్లు, తృణములు మున్నగువాని వలన, కంది, ఎంత బాధపడునో యని మా మనస్సు ఊరక వ్యథపడెడిది, ౧౧

దినపరిక్షయే నీలకుంతలై
ర్వనరుహాననం బిభ్ర దావృతమ్,
ఘనరజస్వలం దర్శయన్ ముహు
ర్మనసి నః స్మరం వీర! యచ్ఛసి. ౧౨

ప్రణతకామదం పద్మజార్చితం
ధరణిమండనం ధ్యేయ మాపది,
చరణపంకజం శంతమం చ తే
రమణ! నః స్తనే ష్వర్పయాధిహన్! ౧౩

సురతవర్ధనం శోకనాశనం
స్వరితవేణునా సుష్ఠు చుంబితమ్,
ఇతరరాగవిస్మారణం నృణాం
వితర వీర! న స్తేఽధరామృతమ్. ౧౪

ఓకృష్ణా! సాయంకాలమున నల్లని ముంగురులు క్రమ్ముకొని గోధూళితో నిండియుండు, నీవదనారవిందము మాటిమాటికి జూపుచు, మా మనస్సులయందు దడగని మదనతాపమును గూర్చుచున్నావు.

నీ చరణపంకజము శరణ మనినవారల కెల్లకోరికలను ఇచ్చును. బ్రహ్మదేవుడు దానినే అనవరతము పూజించుచుండును. ఈ భూమికి అది అలంకారమైనది. ఆపదలు సంభవించినపుడు ధ్యానించిన, అది సకలక్షేమములను సమకూర్చునుగదా! ఓ రమణుడా! అద్దానిని నీవు మా మనోవ్యథ లడగునట్లు మా స్తనములయందు దర్పింపుము. ౧౩

సురతవర్ధనము, శోకనాశనము మొరయింపబడు వేణువుచే పరిచుంబితము, మానవుల కితరరాగ విస్మారణము నగు నీ అధరామృతమును మాకు దయచేయుము. ౧౪

అటతి యద్భవా నహ్ని కాననం
త్రుటి యుగాయతే త్వా మపశ్యతామ్,
కుటిలకుంతలం శ్రీముఖం చ తే
జడ ఉదీక్షతాం పక్ష్మకృ ద్దృశామ్. ౧౫

పతిసుతాన్వయభ్రాతృబాంధవా
నతివిలంఘ్య తే హ్యచ్యుతాగతాః,
గతివిద స్తవోద్గీతమోహితాః
కితవ! యోషితః క స్త్యజే న్నిశి? ౧౬

రహసి సంవిదం హృచ్ఛయోదయం
ప్రహసితాననం ప్రేమవీక్షణమ్,
బృహదుర శ్శ్రియో ధామ వీక్ష్య తే
ముహు రతిస్పృహా ముహ్యతే మనః. ౧౭

పగటివేళ నీవు అడవులకు పోయి, మా కన్నుల కగపడక ముండు క్షణకాలమే మాకొక యుగముగా దోచెడిది. కుటిల ంతలమై మనోహరమైన నీ శ్రీముఖమును జూచు మా కన్ను కు రెప్పలు సృష్టించి, బ్రహ్మ వట్టి తెలివితక్కువవాడై నాడు. ౧౫

భర్తలను, అత్తమామలను, కొడుకులను, కూతులను, ంప గోడి వదలివైచి, నీ శరణు మని నీవే కావలెనని, నీ గీతము చే మోహితులమై ఇటు వచ్చితిమి. ఓ ధూర్తుడా! ఎవడైన ాతిరివేళ, కావలెనని వచ్చిన స్త్రీల నుపేక్షించునా? ౧౬

నీ నర్మక్రీడయు, నీ చిఱునవ్వు, నీ ప్రేమవీక్షణము, శ్రీ లయమైన నీ విశాలవక్షస్థలమును జూచి, మాటిమాటికి దీఱని రిక పొడముచున్నది. మామనస్సు మోహమునమునుగుచున్నది.

వ్రజవనౌకసాం వ్యక్తి రంగ! తే
వృజినహంత్ర్యలం విశ్వమంగళమ్,
త్యజ మనాక్చ న స్త్వత్స్పృహాత్మనాం
స్వజనహృద్రుజాం యన్నిషూదనమ్. ౧౮

యత్తే సుజాతచరణాంబురుహం స్తనేషు
భీతాః శనైః ప్రియ! దధీమహి కర్కశేషు,
తేనాటవీ మటసి తద్వ్యథతే న కింస్వి
త్కూర్పాదిభి ర్భ్రమతి ధీ ర్భవదాయుషాం నః. ౧౯

ఇతి శ్రీమద్భాగవతే దశమస్కంధే గోపికాగీతం నామ
ఏకత్రింశోఽధ్యాయః.

సమస్తక్లేశహరము, విశ్వమంగళప్రదము, స్వజనహృద్రోగహారము నగు నీ సాక్షాత్కారమును త్వద్గతాత్ములమగు మా వ్రజవనవాసుల కందఱకును అనుగ్రహింపుము. ౧౮

ఓ ప్రియుడా! అతిసుకుమారమైన నీ చరణారవిందమును కర్కశములైన మా స్తనములయందు, అతిభీతులమై మెల్లమెల్లగా నిడుకొందుము. అట్టి ఆ పదముతో నీవు, అడవులలో సంచరించుచుంటివి. ఎచ్చట ఏ కఠిన పాషాణ కంటక తరు లతా గుల్మాదికములకు కంది, బాధపడుదువో యని మా మనస్సు ఊరక వ్యథ పడుచున్నదిసుమా! ౧౯

ఇది శ్రీమద్భాగవతము దశమస్కంధమున గోపికాగీత మను
ముప్పదియొకటవ యధ్యాయము.

౨ భ్రమర గీత

పరమ భాగవతరత్నములగు గోపికల నిరూఢ భక్త్యతిశయ వైభవమును దెలుపు ఘట్టములలో భ్రమరగీత యొకటి. ఇది అన్యాపదేశ విధానమున నున్నది. గోపికల వృత్తాంతము నరసి రమ్మని శ్రీకృష్ణుడు పంపగా, ఉద్ధవుడు నందగోకులమునకు వచ్చెను. తెల్లవారుసరికి నందుని యింటిముంగిట రథమును జూచి, శ్రీకృష్ణుని యెడబాటు కలిగించుటకు మఱొక యుత్పాతము వచ్చెనని గోపికలు తొలుదొలుత మిక్కిలి భయమున కంపించిపోయిరి. క్రమముగా వారందఱు ఉద్ధవునిదగ్గఱకు జేరిరి. తమ మనఃప్రియుడగు శ్రీకృష్ణుడు తమకై పంపిన దూతయని తెలిసికొనిన పిమ్మట వారు ఉద్ధవుని తమవానినిగా గౌరవించి, శ్రీకృష్ణునితో గలిసి తా మనుభవించిన అనుభవములను, పొందిన మహానిర్వృతిని ఆ రాసలీలా మహోత్సవములను వర్ణించి వర్ణించి, చెప్పి చెప్పి, ప్రస్తుతము శ్రీకృష్ణుని యెడబాటుతో తాముపడు బాధను ఉద్ధవునకు దెలియబలుక మొదలిడిరి. భ్రమరగీత బాహ్యమునకు అన్యాపదేశమున శ్రీకృష్ణుని అసూయతో నిందించుచున్నట్లు కనబడినను, అంతరమున మహోదాత్తమైన అభిప్రాయముతో ఉత్తమ భక్తిరస నిర్భరమై యున్నది.

శ్రీ శుక ఉవాచ

తం వీక్ష్య కృష్ణానుచరం వ్రజస్త్రియః
ప్రలంబబాహుం నవకంజలోచనమ్,
పీతాంబరం పుష్కరమాలినం లస
న్ముఖారవిందం పరిమృష్టకుండలమ్.
శుచిస్మితాః కోఽయ మపీచ్యదర్శనః
కుతశ్చ కస్యాచ్యుతవేషభూషణః,
ఇతీవ సర్వాః పరివవ్రు రుత్సుకా
స్త ముత్తమశ్లోకపదాంబుజాశ్రయమ్.
తం ప్రశ్రయే ణావనతా స్సుసత్కృతం
సవ్రీడహాసేక్షణసూనృతాదిభిః,
రహ స్యపృచ్ఛ న్నుపవిష్ట మాసనే
విజ్ఞాయ సందేశహరం రమాపతేః.

శ్రీ శుకుడు చెప్పెను

ఆజానుబాహువు, నవపద్మలోచనుడు, పీతాంబరుడు, పద్మ మాలాలంకృతుడు, సుందర ముఖారవిందుడు, మణికుండలాలంకృతుడు శ్రీకృష్ణసఖుడు నగు నయ్యుద్ధవుని జూచి, వ్రజాంగనలు—

చూడ ముచ్చట గొలుపుచున్నవాడు. ఈతఁ డెవఁడో ? ఎందుండి వచ్చినాఁడో ? ఎవరివాఁడో ? అచ్చగా శ్రీకృష్ణుని వేషభూషణములతో నున్నవాఁడుసుమా ! అని ఉత్సుకలై ఉత్తమశ్లోక పదాంబుజాశ్రయు డగు నయ్యుద్ధవునిచుట్టును మూఁగిరి.

శ్రీకృష్ణసందేశహరుడగు నయ్యుద్ధవుని వినయమున మ్రొక్కి సవ్రీడ హాసేక్షణ సూనృతాదులతో గౌరవించి, ఏకాంతమున శుభాసనమున గూర్చుండబెట్టి, గోపికలు వాని నిట్లని యడిగిరి.

జానీమ స్త్వాం యదుపతేః పార్షదం సముపాగతమ్,
భర్త్రేహ ప్రేషితః పిత్రో ర్భవాన్ ప్రియచికీర్షయా. ౪

అన్యథా గోవ్రజే తస్య స్మరణీయం న చక్ష్మహే,
స్నేహానుబంధో బంధూనాం మునే రపి సుదుస్త్యజః. ౫

అన్యే ష్వర్థకృతా మైత్రీ యావ దర్థవిడంబనా,
పుంభిః స్త్రీషు కృతా యద్వత్ సుమనస్స్వివ షట్పదైః. ౬

నిస్స్వం త్యజంతి గణికా, అకల్యం నృపతిం ప్రజాః,
అధీతవిద్యా ఆచార్య, ఋత్విజో దత్తదక్షిణమ్. ౭

ఓయీ! నీవు యదుపతి సేవకుడవు. మా భర్తయగు శ్రీకృష్ణుడు, తన తలిదండ్రులకు సంతసము గూర్పవలె నని, పంపగా నీ విచ్చటికి వచ్చితి వని మే మెఱుగుదుము. ౪

అట్లు గాకున్న ఆ శ్రీకృష్ణున కీ నందగోకులములో స్మరింపదగినది యేమున్నది? బంధువులపై గల స్నేహానుబంధము మునియైనవానికి గూడ విడువరానిదిగదా? ౫

పురుషులు స్త్రీలపై వలెను, తుమ్మెదలు పూవులపై వలెను, బంధువులుకాని వారలపై గావింపబడు స్నేహము, స్వార్థము ననుసరించి కృత్రిమమై యుండును. ౬

ధనము గోలుపోయినవానిని వేశ్యలును; అసమర్థుడగు ప్రభువును ప్రజలును; చదువు ముగిసినవెనుక ఆచార్యుని శిష్యులును; దక్షిణ లిచ్చివేసినవెనుక యజమానుని ఋత్విక్కులు; ౭

ఖగా వీతఫలం వృక్షం, భుక్త్వా చాతిథయో గృహమ్,
దగ్ధం మృగా స్తథారణ్యం, జారో భుక్త్వా రతాం స్త్రియమ్. ౮

శ్రీ శుక ఉవాచ

ఇతి గోప్యో హి గోవిందగతవాక్కాయమానసాః,
కృష్ణదూతే వ్రజం యాతే ఉద్ధవే త్యక్తలౌకికాః. ౯
గాయంత్యః ప్రియకర్మాణి రుదంత్యశ్చ గతహ్రియః,
తస్య సంస్మృత్య సంస్మృత్య యాని కైశోరబాల్యయోః. ౧౦
కాచి న్మధుకరం దృష్ట్వా ధ్యాయంతీ కృష్ణసంగమమ్,
ప్రియప్రస్థాపితం దూతం కల్పయిత్వేద మబ్రవీత్. ౧౧

పండ్లయిపోయినవెనుక వృక్షమును, పక్షులును; భుజించి వెనుక గృహమును, అతిథులును; తగులబడిపోయిన అరణ్యమును మృగములును; అనుభవించినవెనుక తన్ను గోరిన స్త్రీని జారుడును; వదలివేయుట ప్రసిద్ధమేకదా ? ౮

శ్రీ శుకుడు చెప్పెను

కృష్ణదూతయై ఉద్ధవుడు గోకులమునకు వెళ్ళగా, గోపికలిట్లు గోవిందగత వాక్కాయ మానసలై లౌకికక్రియల నెల్ల వదలివైచి_ ౯

ప్రియుడగు శ్రీకృష్ణుడు కిశోర బాలావస్థలయందు చేసిన పనులను ఊరక స్మరించి స్మరించి, చెప్పికొని, సిగ్గువిడిచి పెద్దగా విలపింపసాగిరి. ౧౦

ఒక గోపిక, అపుడొకతుమ్మెదను చూచి, కృష్ణునితోడి సంగమమును గోరుచు, స్వప్రియుడగు శ్రీకృష్ణునిచే దూతగా పంపబడిన ఉద్ధవు నుద్దేశించి, ఇట్లనెను. ౧౧

గోపికోవాచ

మధుప! కితవబంధో! మా స్పృశాంఘ్రిం సపత్న్యాః
కుచవిలులితమాలాకుంకుమశ్మశ్రుభి ర్నః,
వహతు మధుపతి స్తన్మానినీనాం ప్రసాదం
యదుసదసి విడంబం యస్య దూత స్త్వ మీదృక్. ౧౨
సకృ దధరసుధాం స్వాం మోహినీం పాయయిత్వా
సుమనస ఇవ సద్య స్తత్యజేఽస్మాన్ భవాదృక్,
పరిచరతి కథం తత్పాదపద్మం ను పద్మా ?
అపి బత హృతచేతా హ్యుత్తమశ్లోకజల్పైః ? ౧౩
కి మిహ బహు షడంఘ్రే! గాయసి త్వం యదూనా
మధిపతి మగృహాణా మగ్రతో నః పురాణమ్ ?

ఓ భ్రమరా! నీవు వట్టి వంచకుని మిత్రుడవు. సపత్నీ కుచ విలులిత మాలా కుంకుమములతో నిండిన యీ మీసలతో మా పాదములను ముట్టుకొనకుము. మధురాపతి యగు శ్రీకృష్ణుడు, ఆ నాగరిక స్త్రీల అనుగ్రహమునే పడయునుగాక! తద్ద్వారా యదుసభలో కలుగు అపహాస్యములను ఆతడే పొందునుగాక! నీవు అట్టివానికేగదా యిట్లు దూత వైతివి? ౧౨

మోహపెట్టి మాయలమచ్చులు చల్లు తన యధరసుధారసము నొకసారి త్రావనిచ్చి నీవు పూవులనువలె, ఆతడు మమ్ము వదలివైచినాడు. అట్టి ఆతని పాదపద్మమును లక్ష్మీదేవి యెట్లు సేవించుచున్నదో? బహుశః ఆతని ఆ గొప్పమాటలకు మోసపడి, లోబడిపోయినది కాబోలు? ౧౩

ఓ షట్పదమా! అశరణులమైయున్న మాయెదుట ఊరక ఆతని పురాణమును గానము చేసెదవేల? చాలును. ఇది మాకు

విజయసఖసఖీనాం గీయతాం తత్ప్రసంగః
కుసితకుచరుజ స్తే కల్పయం తీష్ట మిష్టాః. ౧౪
దివి భువి చ రసాయాం కాః స్త్రియ స్తద్దురాపాః
కపట రుచిర హాస భ్రూవిజృంభస్య యాః స్యుః,
చరణరజ ఉపా స్తే యస్య భూతి ర్వయం కా
హ్యపి చ కృపణపక్షే హ్యుత్తమశ్లోకశబ్దః ? ౧౫
విసృజ శిరసి పాదం వేద్మ్యహం చాటుకారై
రనునయవిదుష స్తేఽభ్యేత్య దౌత్యై ర్ముకుందాత్,
స్వకృత ఇహ విసృష్టాపత్యపత్యన్యలోకా
వ్యసృజ దకృతచేతాః కిం ను సంధేయ మస్మిన్ ? ౧౬

తెలియనిది గాదు. పొమ్ము. ఆ విజయసఖ సఖుని స్త్రీలయెదుట మధురలో గానము చేయుము. వారు తమ హృదయవ్యధలు తొలగి, నీకు కావలసిన దేదియేని యిత్తురు. ౧౪

ద్యులోకమునగాని, భూలోకమునగాని, ఏస్త్రీ లాతనికి పొందరానివారు? మోసపు నవ్వులు, పలుకులు, భ్రూభంగములు, ఆతని సొమ్ములే గదా? సాక్షాత్తు శ్రీదేవియే ఆతని చరణరజమును సేవించుచుండ, ఇక మే మాతనిదృష్టిలో నెవరము? కృపణపక్షమున నీ యుత్తమశ్లోక శబ్దము సైతము బాగుగానున్నది. ౧౫

అట్లు ఊరక తలపై నడుగు లిడుకొనెద వేల? మానుము. ముకుందుని దగ్గఱనుండి సందేశవాక్యములను గొనివచ్చి, అనునయకోవిదుడవై, చాటూక్తులను బలుకు నీవిషయమంతయు నే మెఱుగుదుము. తనకై సంతానమును, భర్తలను, ఇతరలోకములను, సమస్తమును వదలుకొనిన మమ్ము కృతఘ్నుడై వదలివైచిన ఆతని కింక కూర్పవలసిన దేమున్నది? ౧౬

మృగయు రివ కపీంద్రం వివ్యధే లుబ్ధధర్మా,
స్త్రియ మకృత విరూపాం స్త్రీజితః కామయానామ్,
బలి మపి బలి మత్త్వావేష్టయ ద్ధ్వాంక్షవ ద్య
స్త దల మసితసఖ్యై ర్దుస్త్యజ స్తత్కథార్థః. ౧౭

యదనుచరితలీలాకర్ణపీయూషవిప్రు
ట్సకృదదనవిధూతద్వంద్వధర్మా వినష్టాః,
సపది గృహకుటుంబం దీన ముత్సృజ్య దీనా
బహవ ఇవ విహంగా భిక్షుచర్యాం చరంతి. ౧౮

వయ మృత మివ జిహ్మవ్యాహృతం శ్రద్దధానాః
కులికరుత మివాజ్ఞాః కృష్ణవధ్వో హరిణ్యః,
దదృశు రసకృ దేత త్తన్నఖస్పర్శతీవ్ర
స్మరరుజ ఉపమంత్రిన్! భణ్యతా మన్యవార్తా. ౧౯

అతడు లుబ్ధధర్ముడై, వేటకానివలె, వానరేంద్రుని వధించెను. తన్ను గామించి వచ్చిన స్త్రీని స్త్రీజితుడై విరూప నొనరించివైచెను. అతనివలన బలిని గొని, బలిచక్రవర్తిని, కాకివలె, బంధించివైచెను. కావున ఆనల్లనివానితో చెలిమి మాకిక చాలును. అతని కథార్థము విడువరానిదసుమా! ౧౭

అతని కథామృతమున నొక్కబిందువును కర్ణపుటములతో నొక్కమారు చవిజూచిన మాత్రమున ద్వంద్వ ధర్మములను విడనాడి, గృహములను దీనమైన కుటుంబమును విడిచివైచి, పలువురు విహంగములవలె భిక్షుచర్య నాచరింతురు. ౧౮

ఓయీ దూతుడా! వేటకాని సంగీతధ్వనిని నమ్మి, లేళ్ళవలె, మే మా కృష్ణునిమాటలను నిజమని నమ్మి, నఖస్పర్శముతో

ప్రియసఖ! పున రాగాః ప్రేయసా ప్రేషితః కిం
వరయ కి మనురుంధే మాననీయోఽసి మేంగ!
నయసి కథ మిహాస్మా న్దుస్త్యజద్వంద్వపార్శ్వం
సతత మురసి సౌమ్య! శ్రీర్వధూ స్సాక మాస్తే. ౨౦

అపి బత మధుపుర్యా మార్యపుత్రోఽధునాస్తే
స్మరతి స పితృగేహా న్సౌమ్య! బంధూంశ్చ గోపాన్?
క్వచి దపి స కథా నః కింకరీణాం గృణీతే
భుజ మగరుసుగంధిం మూర్ధ్న్యధాస్య త్కదా ను? ౨౧

చెప్పరాని స్మరవ్యథలపాలైతిమి. కావున మాకీ ప్రసంగము వలదు. చాలించి మఱొకటేదేని చెప్పుము. ౧౯

ఓయీ! శ్రీకృష్ణునిచే పంపబడి మరల వచ్చుచున్నావా యేమి? అయిన సంతోషమే. నేను నిన్నిదే గౌరవించుచున్నాను. వదలుకొనలేని మిథునీభావమున మునిగి యున్న ఆ శ్రీకృష్ణు దగ్గఱకు మమ్మిచ్చటినుండి కొనిపోదువా యేమి? ఆతని ఱొమ్మునందే అనపాయినియై లక్ష్మీదేవి నివసించుచున్నదిగదా.

ఓ బుద్ధిమంతుడా! ఇప్పుడు శ్రీకృష్ణుడు మధుపురిలో నివసించుచున్నాడుగదా! ఎన్నడేని ఆతడు పితృకులములను గోపాలురను, స్మరించునా? తన చరణసేవికలమైన మమ్మెప్పుడేని స్మరించునా? అగరుగంధముతో పరిమళించు నాతని భుజమును మా మస్తకముపై నెప్పుడిడునోగదా? ౨౧

శ్రీ శుక ఉవాచ

అథోద్ధవో నిశ మ్యైవం కృష్ణదర్శనలాలసాః,
సాంత్వయన్ ప్రియసందేశై ర్గోపీ రిద మభాషత. ౨౨

ఉద్ధవ ఉవాచ

అహో! యూయం స్మ పూర్ణార్థా, భవత్యో లోకపూజితాః,
వాసుదేవే భగవతి యాసా మత్యర్పితం మనః. ౨౩
ధ్యాన వ్రత తపో హోమ జప స్వాధ్యాయ సంయమైః,
శ్రేయోవిధిభి రన్యైశ్చ కృష్ణే భక్తి ర్హి సాధ్యతే. ౨౪
భగవ త్యుత్తమశ్లోకే భవతీభి రనుత్తమా,
భక్తిః ప్రవర్తితా దిష్ట్యా మునీనా మపి దుర్లభా. ౨౫

శ్రీశుకుడు చెప్పెను

అనంతరము ఉద్ధవుడు, అది యంతయు విని, కృష్ణసందర్శనలాలసలైన గోపికలను, ప్రియుని సందేశవాక్యములతో ననునయించుచు నిట్లు పలికెను. ౨౨

ఉద్ధవు డనెను

ఆహా గోపికలారా! మీరు సర్వభావమున పూర్ణార్థలు సుడీ! ఎల్లలోకములకును మీరు పూజ్యులుసుడీ! శ్రీవాసుదేవ భగవానునియందు మీమనస్సిట్లు అత్యంతము నిహితమైయున్నది.

ధ్యానము, వ్రతము, తపము, హోమము, జపము, స్వాధ్యాయము, సంయమము, మున్నగువానివలనను, మఱి యితరములైన పుణ్యవిధానములవలనను, శ్రీకృష్ణునియందు భక్తి సాధ్యపడును.

కాని అవన్నియును లేకుండగనే మీరు ఉత్తమశ్లోకుడైన శ్రీకృష్ణభగవానునియందు మునులకును దుర్లభమైన ఉత్తమోత్తమమైన నిరూఢభక్తిని గావింప గలిగితిరి. ౨౫

దిష్ట్యా పుత్రాన్ పతీన్ దేహాన్ స్వజనం చ గృహాం స్తథా,
హిత్వా వృణీత యూయం యత్ కృష్ణాఖ్యం పురుషం పరమ్.
సర్వాత్మభావోఽధికృతో భవతీనా మధోక్షజే,
విరహేణ మహాభాగా! మహా న్మేఽనుగ్రహః కృతః. ౨౭
శ్రూయతాం ప్రియసందేశో భవతీనాం సుఖావహః,
య మాదా యాగతో భద్రా హ్యాహం భర్తూ రహస్కరః. ౨౮

శ్రీ భగవా నువాచ

భవతీనాం వియోగో మే న హి సర్వాత్మనా క్వచిత్,
యథా భూతాని భూతేషు ఖం వాయ్వగ్ని ర్జలం మహీ,
తథాఽహం చ మనఃప్రాణబుద్ధీంద్రియగుణాశ్రయః. ౨౯

సుతులను, పతులను, దేహములను, స్వజనమును, గృహములను వదలివైచి, మీరు భాగ్యవశమున శ్రీకృష్ణ నాముడగు పరమపురుషు నాశ్రయించితిరి. ౨౬

అధోక్షజునియందు అత్యంతము ఏకాంతభక్తిని పొందగలిగితిరి. అహా! ఈవిరహముచే నేనును ఎంతయు ననుగ్రహింపబడితిని.

ప్రియుడగు శ్రీకృష్ణునియొద్దనుండి ప్రియమై సఖావహమైన సందేశమును దూతుడనై నే నిదే కొనివచ్చితిని. తెలిపెద మీరు వినుడు. ౨౮

శ్రీకృష్ణభగవానుడు చెప్పెను

ఓ గోపికలారా! మీకును నాకును సర్వాత్మనా వియోగము ఎన్నడును లేదు. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, మహీ అను పంచభూతములు భూతము లొండింటియందు అనపాయముగా నుండియుండునట్లు నేను మనః ప్రాణ బుద్ధీంద్రియ గుణముల నాశ్రయించియే యుందును సుమా! ౨౯

ఆత్మన్యే వాత్మనాత్మానం సృజే హ న్మ్యనుపాలయే,
ఆత్మమాయానుభావేన భూతేంద్రియగుణాత్మనా. ౩౦
ఆత్మా జ్ఞానమయః శుద్ధో వ్యతిరిక్తోఽగుణాన్వయః,
సుషుప్తిస్వప్నజాగ్రద్భి ర్మాయావృత్తిభి రీయతే. ౩౧
యేనేంద్రియార్థాన్ ధ్యాయేత మృషా స్వప్నవ దుత్థితః,
తం నిరుంధ్యా దింద్రియాణి వినిద్రః ప్రత్యపద్యత. ౩౨
ఏతదంత స్సమామ్నాయో యోగ స్సాంఖ్యో మనీషిణామ్,
త్యాగ స్తపో దమ స్సత్యం సముద్రాంతా ఇవాపగాః. ౩౩

భూతేంద్రియ గుణాత్మకమైన ఆత్మమాయానుభావముచే నేను నాచేత నన్ను సృజించుకొందును. పాలింతును. నశింపజేయుదును.

ఆత్మ, గుణములతో నన్వయింపదు. కావున శుద్ధము. జ్ఞానమయము కావున వ్యతిరిక్తము. అయినను, మాయావృత్తులైన సుషుప్తి స్వప్నజాగ్రదభిమానులగు విశ్వ తైజస ప్రాజ్ఞ రూపములతో ప్రతీయమాన మగును. ౩౧

నిదురించి మేలుకొనినవాడు, స్వప్నదృష్ట పదార్థములను అసత్యము లనియే తలపోయునట్లు, జీవుడు, ప్రకృతిపరిణామమైన మనస్సుచేత, లేనివే యైన శబ్దాదింద్రియార్థములను తా ననుభవించినట్లు, తలపోయుచు, ఆ మనస్సుద్వారా బాహ్యేంద్రియములను పొందుచున్నాడు. కావున జాగరూకుడై ఆ మనస్సును అరికట్టవలెను. ౩౨

నదుల కన్నిటికిని సముద్రము అవధి యైనట్లు, ఈ మనోనిరోధమే, వేదమునకును, యోగమునకును, సాంఖ్యమునకును, త్యాగమునకును, తపస్సునకును, దమమునకును, నిక్కువముగా అవధిసుమా! ౩౩

య త్త్వహం భవతీనాం వై దూరే వర్తే ప్రియో నృణామ్,
మనస స్సన్నికర్షార్థం మదనుధ్యానకామ్యయా. ౩౪
యథా దూరచరే ప్రేష్ఠే మన ఆవిశ్య వర్తతే,
స్త్రీణాం చ న తథా చేత స్సన్నికృష్టేఽక్షిగోచరే. ౩౫
మయ్యావేశ్య మనః కృత్స్నం విముక్తాశేషవృత్తయః,
అనుస్మరంత్యో మాం నిత్య మచిరా న్మా ముపైష్యథ. ౩౬
యా మయా క్రీడతా రాత్ర్యాం వనేఽస్మిన్ వ్రజ ఆస్థితాః,
అలబ్ధరాసాః కల్యాణ్యో మాపు ర్మద్వీర్యచింతయా. ౩౭

మీ కత్యంతము ప్రియుడనైన నేను, మీచూపుల కతి దూరమున నుంటి నన, నా ధ్యానమునం దాసక్తి బాయక, అత్యంతము మీ మనస్సు నన్ను సమీపించి యుండుటకొఱకే గాని, వేఱొండు గాదు. ౩౪

స్త్రీలకు, దూరమునం దున్న ప్రియతమునిపై నావేశించి యున్నట్లుగా, మనస్సు, సమీపమున నుండి కంటికి కనబడుచున్నప్పుడు, ఉండదు. ౩౫

కావున, ఇతరవృత్తుల నెల్ల విడిచి, సంపూర్ణముగా నాయందే మనస్సును లగ్నము గావించి, నిత్యము నన్నే స్మరించుచు, మీరు అచిరకాలముననే నన్నే పొందగలరు. ౩౬

ఓ కల్యాణులారా! నేను క్రీడించుచున్న ఆరాత్రి, భర్తలచే నిరోధింపబడి, రాసోత్సవసుఖమును పొందనేరక, వ్రజమునందే నిలిచిపోయిన గోపికలు, నాయనుభావమును స్మరించి నన్నే పొందిరిగదా! ౩౭

శ్రీ శుక ఉవాచ

ఏవం ప్రియతమాదేశ మాకర్ణ్య వ్రజయోషితః,
తా ఊచు రుద్ధవం ప్రీతా స్తత్సందేశాగతస్మృతీః. ౩౮

గోప్య ఊచుః

దిష్ట్యాఽహితో హతః కంసో యదూనాం సానుగోఽఘకృత్,
దిష్ట్యాప్తై ర్లబ్ధసర్వార్థైః కుశల్యాస్తేఽచ్యుతోఽధునా ? ౩౯

కచ్చి ద్గదాగ్రజం సౌమ్యః కరోతి పురయోషితామ్,
ప్రీతిం న స్స్నిగ్ధసవ్రీడహాసోదారేక్షణార్చితః ? ౪౦

కథం రతివిశేషజ్ఞః ప్రియశ్చ పురయోషితామ్,
నానుబధ్యేత తద్వాక్యై ర్విభ్రమై శ్చానుభాజితః ? ౪౧

శ్రీశుకుడు చెప్పెను

ఇట్లు ప్రియతముని సందేశమును విని గోపికలు, ప్రీతిపడి, తత్సందేశవాక్యములచే నొడలు దెలిసి స్వస్థలై ఉద్ధవున కిట్లనిరి.

యదుకుల కంటకుడగు కంసుడు దైవానుగ్రహమున నిహతుడగుటతో సర్వార్థములను బడయ నేరిచిన ఆప్తులతో, అచ్యుతు డిప్పుడు కుశలముగా నున్నాడుగదా ? ౩౯

సిగ్గుతో ముసిముసి నవ్వులతో, ఉదారములైన వాలు చూపుల కగ్గమై, ఇపుడు గదాగ్రజుడు, మాకుగావింపవలసిన సంప్రీతిని మధురాపురాంగలకు లెస్సగా గావించుచున్నాడు గదా? ౪౦

రతివిశేషజ్ఞుడై, మధురాపురాంగనలకు ప్రియుడైన ఆ శ్రీకృష్ణుడు, వారల విలాసములకును, తీపిపలుకులకును కఱగి, వారలయందే ఎట్లు ఆసక్తుడు కాడు ? ౪౧

అపి స్మరతి న స్సాధో! గోవిందః ప్రస్తుతే క్వచిత్,
గోష్ఠీమధ్యే పురస్త్రీణాం గ్రామ్యా స్స్వైరకథాంతరే? ౪౨

తాః కిం నిశాః స్మరతి యాసు తథా ప్రియాభి
ర్బృందావనే కుముదకుందశశాంకరమ్యే,
రేమే క్వణచ్చరణనూపురరాసగోష్ఠ్యా
మస్మాభి రీడితమనోజ్ఞకథః కదాచిత్? ౪౩

అప్యేష్యతీహ దాశార్హ స్తప్తాః స్వకృతయా శుచా,
సంజీవయంస్తు నో గాత్రై ర్యథేన్ద్రో వన మంబుదైః? ౪౪

కస్మాత్ కృష్ణ! ఇహాయాతి ప్రాప్తరాజ్యో హతాహితః,
నరేంద్రకన్యా ఉద్వాహ్య ప్రీత స్సర్వసుహృద్వృతః. ౪౫

ఓ మహానుభావా! నిజము చెప్పుము. ఆ గోవిందుడు, పురస్త్రీలతో గోష్ఠులలో ఎన్నడేని పల్లెటూరి పామరస్త్రీల మగు మా విషయమును స్మరించునా? ౪౨

కుముదములతో కుందములతో చంద్రునితో రమ్యమైన బృందావనమునందు ప్రియురాండ్రమగు మేము తనకథలు గానము చేయుచుండగా కాలియందెల్ల చప్పుళ్లతో మాఱు మ్రోగు చున్న రాసగోష్ఠియందు రమించిన ఆరాత్రుల నెన్నడైన నా గోవిందుడు స్మరించుచుండునా? ఆ దాశార్హు డెన్నడైన నిచ్చటికి వచ్చునా? ౪౩

తాను కలుగజేసిన దుఃఖముతో కుమిలి ఉడికిపోవుచున్న మమ్ము ఇంద్రుడు మేఘములతో అరణ్యమునువలె చల్లని తన యవయవములతో జీవింపజేయునా? ౪౪

ఇసీ! ఆకృష్ణు డిచ్చటి కేల వచ్చును? శత్రువులను వధించి నిష్కంటకమైన రాజ్యమును సంపాదించి నరేంద్రకన్య

కి మస్మాభి ర్వనౌకోభి రన్యాభి ర్వా మహాత్మనః,
శ్రీపతే రాప్తకామస్య క్రియతేఽర్థః కృతాత్మనః ? ౪౬

పరం సౌఖ్యం హి నైరాశ్యం స్వైరిణీ ప్రాహ పింగళా,
తజ్జానతీనాం నః కృష్ణే తథాప్యాశా దురత్యయా. ౪౭

క ఉత్సహేత సంత్యక్తు ముత్తమశ్లోకసంవిదమ్ ?
అనిచ్ఛతోఽపి యస్య శ్రీ రంగాన్న చ్యవతే క్వచిత్ ! ౪౮

సరిచ్ఛైలవనోద్దేశా గావో వేణురవా ఇమే,
సంకర్షణసహాయేన కృష్ణే నాచరితాః ప్రభో ! ౪౯

లను పెండ్లియాడి ఆప్తమిత్రవృతుడై సంతోషముతో సుఖించు చున్నవాడుగదా ! ౪౫

సాక్షా ల్లక్ష్మీపతియు ఆప్తకాముడు కృతాత్ముడు నగు శ్రీకృష్ణునకు వనచరుల మగు మాతోగాని, మఱి మావంటి యితరస్త్రీలతోగాని యేమి పని ? ౪౬

స్వైరిణి యగు పింగళ చెప్పినట్లు నైరాశ్యము అత్యంతము సుఖము అని బాగుగా దెలిసియే యుండియు, మాకు శ్రీకృష్ణునిపై వదలివేయరాని యాశ పొడమినది. ౪౭

ఉత్తమశ్లోకుడగు నాతనితోడి ఏకాంత క్రీడావృత్తాంతము నెవడు విడువ నుత్సహించును ? ఇష్టపడకపోయినను, ఆతని శరీరమునుండి విడివడి లక్ష్మి పోనేరకున్నదిగదా ! ౪౮

ఈ నదులు, కొండలు, అటవీప్రదేశములు, ఆవులు, వేణురవములు, ఇవన్నియు, సంకర్షణ సహాయుడగు నా శ్రీకృష్ణునిచే అనుసేవింపబడినవి. ౪౯

పునః పునః స్మారయన్తి నందగోపసుతం బత,
శ్రీనికేతై స్తత్పదకై ర్విస్మర్తుం నైవ శక్నుమః. ౨౦
గత్యా లలితయోదారహాసలీలావలోకనైః,
మాధ్వ్యా గిరా హృతధియః కథం తం విస్మరామహే ? ౨౧
హేనాథ ! హేరమానాథ ! వ్రజనాథార్తినాశన !
మగ్న ముద్ధర గోవింద ! గోకులం వృజినార్ణవాత్. ౨౨

శ్రీ శుక ఉవాచ

తత స్తాః కృష్ణసందేశై ర్వ్యపేతవిరహజ్వరాః,
ఉద్ధవం పూజయాంచక్రుః జ్ఞాత్వాత్మాన మధోక్షజం. ౨౩

శ్రీనికేతనము లైన ఆతని పాదారవిందముల చిహ్నములతోడి యివన్నియు మమ్ము మాటిమాటికి వీనినే స్మరింపజేయుచున్నవి. మఱచిపోద మన్నను మాకు సాధ్యము కాకున్నది.

లలితమై గంభీరమైన నడకతో, తీయని నవ్వుతో, లీలావలోకన విలాసములతో, మనోహరమైన పలుకులతో, ఆతడు, మా మనస్సులను పూర్తిగా హరించివైచినాడు. ఇంక మే మెట్లు వానిని మఱవగలము ? ౨౧

ఓ నాథ ! ఓ రమానాథ ! ఓ వ్రజనాథ ! ఓ ఆర్తినాశన ! ఓ గోవింద ! వృజినార్ణవమున మునిగి యాకులమై పోయిన యీ గోకులమును ఉద్ధరింపుము. ౨౨

శ్రీకృష్ణుడు చెప్పెను

అనంతర మా గోపికలు, కృష్ణ సందేశ వాక్యములతో, విరహజ్వరతాపములు తొలగి, శ్రీకృష్ణుని యాంతర్యము నర్థము చేసికొని, తమయొడలు దెలసి, ప్రియుని దూత యగు నుద్ధవుని లెస్సగ బూజించిరి. ౨౩

ఉవాస కతిచి న్మాసాన్ గోపీనాం వినుదన్ శుచః,
కృష్ణలీలాకథా గాయన్ రమయామాస గోకులమ్. ౫౪

యావం త్యహాని నందస్య వ్రజేఽవాత్సీ త్స ఉద్ధవః,
వ్రజౌకసాం క్షణప్రాయా ణ్యాసన్ కృష్ణస్య వార్తయా. ౫౫

సరిద్వనగిరిద్రోణీ ర్వీక్షన్ కుసుమితద్రుమాన్,
కృష్ణం సంస్మారయన్ రేమే హరిదాసో వ్రజౌకసామ్. ౫౬

దృష్ట్వైవమాది గోపీనాం కృష్ణావేశాత్మవిక్లబమ్,
ఉద్ధవః పరమప్రీత స్తా నమస్య న్నిదం జగౌ. ౫౭

ఉద్ధవుడును గోపికల దుఃఖములను బాపుచు, కొన్ని మాసము లచ్చటనే యుండి, కృష్ణలీలాకథా గానముతో గోకులము నంతయు రమింప జేసెను. ౫౪

ఉద్ధవుడు నందవ్రజములో నున్న రోజు లన్నియు శ్రీకృష్ణ కథాప్రసంగములతో క్షణప్రాయముగ గడచిపోయెను. ౫౫

నదులును, వనములును, గిరిద్రోణులును, కుసుమితము లైన వృక్షములును, జూచుచు, హరిదాసు డగు నయ్యుద్ధవుడు వ్రజవాసులను మాటిమాటికి శ్రీకృష్ణుని స్మరింప జేయుచు, మహానందము ననుభవించెను. ౫౬

ఈవిధముగా గోపికలకు శ్రీకృష్ణావేశముచే గలిగిన మనోవైకల్యమును గన్నులార జూచి, ఉద్ధవుడు, పరమప్రీతుడై వారలకు నమస్కరించుచు, ఇట్లు గానము చేసెను. ౫౭

ఉద్ధవ ఉవాచ

ఏతాః పరం తనుభృతో భువి గోపవధ్వో
గోవింద ఏవ మఖిలాత్మనిరూఢభావాః,
వాంఛంతి య ద్భవభియో మునయో వయం చ
కిం బ్రహ్మజన్మభి రనంతకథారసస్య ? ౫౮

క్వేమాః స్త్రియో వనచరా వ్యభిచారశీలాః?
కృష్ణే క్వ చైష పరమాత్మనిరూఢభావః ?
న న్వీశ్వరోఽనుభజతోఽవిదుషోఽపి సాక్షాత్
శ్రేయ స్తనో త్యగదరాజ ఇవోపయుక్తః. ౫౯

ఉద్ధవుడనెను

ఆహా! ఈ గోపికలే కృతార్థజన్మలు సుమా! భవభీతిలో బడి మహామునులును మేమును అనవరతము నెవ్వానిని గోరుచుందుమో, ఆ అఖిలాంతరాత్మ యగు గోవిందునియందు, సర్వాత్మనా నిరూఢమైన భావమును జేయగలిగినారు. అనంతుని కథలయం దత్యంతము ననురాగము గలవానికి బ్రాహ్మణాది జన్మములతో పనిగాని విశేషముగాని ఏమి ? ౫౮

వనచరలు వ్యభిచారశీలలు నగు గోపకాంత లెక్కడ? పరమాత్మ యగు శ్రీకృష్ణునియందు నిరూఢమైన యీ భావమెక్కడ? ఏమియు నెఱుగని వాడైనను, తన్ను సర్వాత్మనా భజించువానికి పరమేశ్వరుడు, సేవింపబడిన అమృతరసమువలె, శ్రేయస్సును సమకూర్చును జుమా! ౫౯

నాయం శ్రియోఽంగ ఉ నితాంతరతేః ప్రసాదః
స్వర్యోషితాం నళినగంధరుచాం కుతోఽన్యాః,
రాసోత్సవేఽస్య భుజదండగృహీతకంఠ
లబ్ధాశిషాం య ఉదగా ద్వ్రజవల్లవీనామ్. ౬౦

ఆసా మహో చరణరేణుజుషా మహం స్యాం
బృందావనే కి మపి గుల్మలతౌషధీనామ్,
యా దు స్త్యజం స్వజన మార్యపథం చ హిత్వా
భేజు ర్ముకుందపదవీం శ్రుతిభి ర్విమృగ్యామ్. ౬౧

యా వై శ్రియార్చిత మజాదిభి రా ప్తకామై
ర్యోగీశ్వరై రపి యదాత్మని రాసగోష్ఠ్యామ్,

రాసోత్సవమునందు శ్రీకృష్ణునిచే స్వయంగ్రాహగృహీత లైన యీ గోపాంగనలకు గలిగిన ప్రసాదము, అనవరతాన పాయిని యగు లక్ష్మికిగాని, మఱి యితర దేవతాంగనలకుగాని, మఱి యే యింకెవ్వరికిగాని, లేదు. ౬౦

దుస్త్యజమైన స్వజనమును, ఆచారాదికమును వదలి శ్రుతి విమృగ్యమైన ముకుంద పదవిని సేవింపగలిగిన యీ వల్లవాంగనల పవిత్ర పాదపరాగములను మోయు భాగ్యము గడించిన యీ బృందావన లతౌషధులలో నొకటిగ నేనుకూడ నగుదును గాక ! ౬౧

లక్ష్మీదేవిచేతను, బ్రహ్మాదుల చేతను, ఆప్తకాములగు యోగీశ్వరులచేతను, సమర్చితమైన శ్రీకృష్ణభగవానుని చరణార విందమును రాసగోష్ఠిలో తమ హృదయములందును, స్తనముల

కృష్ణస్య త ద్భగవత శ్చరణారవిందం
న్యస్తం స్తనేషు విజహుః పరిరభ్య తాపమ్. ౬౨
వందే నందవ్రజస్త్రీణాం పాదరేణు మభీక్ష్ణశః,
యాసాం హరికథోద్గీతం పునాతి భువనత్రయమ్. ౬౩

శ్రీ శుక ఉవాచ

అథ గోపీ రనుజ్ఞాప్య యశోదాం నంద మేవ చ,
గోపా నామంత్ర్య దాశార్హో యాస్య న్నారురుహే రథమ్. ౬౪
తం నిర్గతం సమాసాద్య నానోపాయనపాణయః,
నందాదయోఽనురాగేణ ప్రావోచ న్నశ్రులోచనాః. ౬౫

యందును, నిడుకొని కౌగిలించుకొని యీ గోపికలు తాపమును బాసిరి గదా! ౬౨

ఎవరి హరికథోద్గీతము భువనత్రయమును పరమ పవిత్రము చేయుచున్నదో, ఆయీ నందవ్రజస్త్రీల పాదరేణువును మాటిమాటికి సర్వాత్మనా నమస్కరించుచున్నాడను. ౬౩

శ్రీ శుకుడు చెప్పెను

అనంతరము ఉద్ధవుడు, గోపికలకును, యశోదకును, నందునకును, గోపాలకులకును, చెప్పి, సెలవు గైకొని, మధుర కేగ రథారూఢు డయ్యెను. ౬౪

అట్లు ప్రయాణోన్ముఖుడై యున్న ఉద్ధవుని దరిసి, నానావిధములైన కానుకలను దెచ్చి సమర్పించి నందాదు లనురాగమున కన్నీరు నించుచు ని ట్లనిరి. ౬౫

మనసో వృత్తయో న స్స్యుః కృష్ణపాదాంబుజాశ్రయాః,
వాచోఽభిధాయినీ ర్నామ్నాం కాయ స్తత్ప్రహ్వణాదిషు. ౬౬
కర్మభి ర్భ్రామ్యమాణానాం యత్ర క్వాపీశ్వరేచ్ఛయా,
మంగళాచరితై ర్దానై రతి ర్నః కృష్ణ ఈశ్వరే. ౬౭
ఏవం సభాజితో గోపైః కృష్ణభక్త్యా నరాధిప!
ఉద్ధవః పున రాగచ్ఛన్ మధురాం కృష్ణపాలితామ్. ౬౮
కృష్ణాయ ప్రణిపత్యాహ భక్త్యుద్రేకం వ్రజౌకసామ్,
వాసుదేవాయ రామాయ రాజ్ఞే చోపాయనా న్యదాత్. ౬౯

ఇతి శ్రీమద్భాగవతే దశమస్కంధే సప్తచత్వారింశోఽధ్యాయః.

మా మనోవృత్తులు శ్రీకృష్ణుని పాదాంబుజములయందును, వాక్కులు ఆతనినామోచ్చారణమునందును, కాయ మాతనిసేవా విధానమునందును, నిలుచునుగాక! ౬౬

ఈశ్వరేచ్ఛచే కర్మములకు వశపడి యెందెందో భ్రమించుచు నుండు మాకు, మంగళాచారములచేతను, దానాదికములచేతను, శ్రీకృష్ణపరమాత్మయందు బాయనియనురాగము నిలుచునుగాక!

ఇట్లు శ్రీకృష్ణ భక్తి భావమున గోపాలురచే గారవింపబడి ఉద్ధవుడు శ్రీకృష్ణభుజపాలితమైన మధురకు మరల వచ్చెను.

కృష్ణునకు నమస్కరించి, వ్రజవాసుల భక్త్యుద్రేకమును విన్నవించి, యాతడు బలరామునకును, ఉగ్రసేనునకును, కానుకల నర్పించెను. ౬౯

ఇది శ్రీమద్భాగవతము దశమస్కంధమున
నలుబది యేడవ యధ్యాయము.

3 హంసగీత

ఏకాంతభక్తి కలిగి, గురువులను సేవించి జ్ఞాన మనెడు కఱకు గొడ్డలి సంపాదించుకొని, దానితో త్రిగుణాత్మకమైన లింగశరీరమును ఛేదించివైచి, పరమాత్మను బడసి, ఆ పిదప, సాధనమునుగూడ వదలివేయ వలెను జుమా — అని ఉద్ధవునకు బోధించి శ్రీకృష్ణభగవానుడు – అట్టి జ్ఞానము, సత్త్వగుణాభివృద్ధి వలన గలుగును – అని నిరూపించును, గుణములను, వాని కలయికలను, వాని యెడబాటులను, గుణములద్వారా కలుగు చిత్తవికారాదులను, సత్త్వప్రభావమును, లెస్సగా బోధింప మొదలిడెను. అందుకు నిదర్శనముగా హంసగీతోపాఖ్యానమును వివరించెను.

తన్నడిగిన సనకాదులకు యోగపరాకాష్ఠను వివరింప నేరక, బ్రహ్మదేవుడు తికమకపడుచుండగా, వాసుదేవుడు స్వయముగా హంసస్వరూపియై వారలకు దర్శన మిచ్చి, ఆ దంతయు నుపదేశించిన యీ కథావిధానము, శ్రీమద్భాగవతైకాదశ స్కంధమున త్రయోదశాధ్యాయమున శ్రీ వేదవ్యాస భగవానునిచే గ్రథితమై యున్నది.

నిత్య పారాయణమున దీని నర్థము చేసికొని, అనుభవమునకు దెచ్చుకొనగలుగు పుణ్యాత్ములకు గుణజయము, సత్త్వవృద్ధి, తద్ద్వారా విద్యోదయము, దానివలన యోగపరాకాష్ఠ, లభింప గల దని భగవదాదేశము.

శ్రీకృష్ణ ఉవాచ

సత్త్వం రజ స్తమ ఇతి గుణా బుద్ధే ర్న చాత్మనః,
సత్త్వేనాన్యతమౌ హన్యా త్సత్త్వం సత్త్వేన చైవహి. ౧

సత్త్వా ద్ధర్మో భవే ద్వృద్ధా త్పుంసో మద్భక్తిలక్షణః,
సాత్త్వికోపాసయా సత్త్వం తతో ధర్మః ప్రవర్తతే. ౨

ధర్మో రజ స్తమో హన్యా త్సత్త్వవృద్ధి రనుత్తమః;
అనునశ్యతి తన్మూలో హ్యధర్మ ఉభయే హతే. ౩

ఆగమోఽపః ప్రజా దేశః కాలః కర్మ చ జన్మ చ,
ధ్యానం మన్త్రోఽథ సంస్కారో దశైతే గుణహేతవః. ౪

శ్రీకృష్ణుడు చెప్పెను

సత్త్వము, రజస్సు, తమము, అను నీ గుణములు బుద్ధివి గాని, ఆత్మవు గావు. సత్త్వముతో నితర రజస్తమముల నడంచి వేయవలెను. సత్త్వమును సత్త్వముచేతనే అడచివేయవలెను. ౧

శుద్ధమైన సత్త్వమువలన మద్భక్తిలక్షణ మగు ధర్మము పుట్టును. సాత్త్వికము లైన పదార్థములను సేవించుటచే సత్త్వము వృద్ధి యగును. దానివలన ధర్మము వృద్ధి నొందును. ౨

ధర్మము రజస్తమముల నడచివేయును. కావున, సత్త్వవృద్ధి ఉత్తమోత్తమ మైనది. ఇట్లు రజస్తమములు రెండును నశించిపోగా, తన్మూల మైన అధర్మము అవశ్యము నశించును. ౩

శాస్త్రము, జలము, జనము, దేశము, కాలము, కర్మము, జన్మము, ధ్యానము, మంత్రము, సంస్కారము అను నివి పది, గుణవృద్ధికి హేతువులు. ౪

తత్తత్సాత్త్విక మేవైషాం యద్వృద్ధాః ప్రచక్షతే,
నిందంతి తామసం తత్తద్రాజసం తదుపేక్షితమ్. ౫

సాత్త్వికా న్యేవ సేవేత పుమాన్ సత్త్వవివృద్ధయే,
తతో ధర్మ స్తతో జ్ఞానం యావత్ స్మృతి రపోహనమ్. ౬

వేణుసంఘర్షజో వహ్ని ర్దగ్ధ్వా శామ్యతి తద్వనమ్,
ఏవం గుణవ్యత్యయజో దేహ శ్శామ్యతి తత్క్రియః. ౭

ఉద్ధవ ఉవాచ

విదంతి మర్త్యాః ప్రాయేణ విషయాన్ పద మాపదామ్,
తథాపి భుంజతే కృష్ణ! తత్కథం శ్వఖరాజవత్. ౮

వీనిలో దేనిని వృద్ధు లగువారు ప్రశంసింతురో, అది సాత్త్వికము. దేనిని నిందింతురో, అది తామసము. దేని నుపేక్షింతురో, అది రాజసము. ౫

సత్త్వము వృద్ధియగుటకు, పురుషుడు సాత్త్వికము లగు వానినే సేవింపవలయును. సత్త్వవృద్ధివలన, ధర్మము; దానివలన, జ్ఞానము; దానివలన నాస్వరూపాదికములను గుఱించిన స్మృతి; దానివలన, దేహద్వయముయొక్కయు, తత్కారణభూతము లగు గుణములయు, నిరాసము కలుగును. ౬

వెదురుల రాపిడివలన పుట్టిన అగ్ని, ఆ పొద నంతయు గాల్చివేసి, తానుకూడ శమించిపోవునట్లు, గుణవ్యత్యయమువలన పుట్టిన దేహముకూడ తనకు మూలమైన ఆగుణములను అడగించి, తానుకూడ అడగిపోవుచున్నది. ౭

ఉద్ధవు డనెను

కృష్ణా! విషయము లాపదలకు స్థానము లని మానవులు బాగుగా దెలిసియే యున్నారు. అయినను, వారు కుక్కలు

శ్రీ భగవా నువాచ

అహ మి త్యన్యథా బుద్ధిః ప్రమత్తస్య యథా హృది
ఉత్సర్పతి రజో ఘోరం తతో వైకారికం మనః. ౯

రజోయుక్తస్య మనసః సంకల్ప స్సవికల్పకః,
తతః కామో గుణధ్యానా ద్దుర్ధరః స్యాద్ధి దుర్మతేః. ౧౦

కరోతి కామవశగః కర్మా ణ్యవిజితేంద్రియః,
దుఃఖోదర్కాణి సంపశ్యన్ రజోవేగవిమోహితః. ౧౧

గాడిదలు మేకలు మున్నగువానివలె, వానిని సేవింప బూనుచున్నా రేల ? ౮

శ్రీకృష్ణుడు చెప్పెను

వివేకము లేనివానికి, దేహాదులయందు నేను అను మిథ్యాబుద్ధి కలిగినంతనే, దానివలన వానిమనస్సు సాత్త్వికాహంకారవికారమును బొందిన దగును. దానివలన మహాఘోరమై దుఃఖాత్మక మైన రజోగుణ మాతనిమనస్సును క్రమ్మివేయును. ౯

రజోయుక్తమైన మనస్సునందు సంకల్పములు వికల్పములు పుట్టుచుండును. వానివలన 'అహో రూపం, అహో భావః' ఇత్యాది గుణముల ధ్యానము కలుగును. దానివలన ఆ వివేకశూన్యపురుషునకు దుర్ధర మైన కామము జనించును. ౧౦

కామమునకు గుఱి యయినవాడు, అవిజితేంద్రియుడై, కర్మములను జేయ మొదలిడును. అవి భావికాలమున అత్యంత దుఃఖ ఫలమునే ఈయ గలిగిన వని చూచుచునే యుండియు, రజోవేగవిమోహితుడై యాత డా కర్మములను జేయుచునే యుండును, ౧౧

రజ స్తమోభ్యాం యదపి విద్వాన్ విక్షిప్తధీః పునః,
అతంద్రితో మనో యుంజన్ దోషదృష్ట్యా న సజ్జతే. ౧౨
అప్రమత్తోఽనుయుంజీత మనో మయ్యర్పయన్ శనైః,
అనిర్విణ్ణో యథాకాలం జితశ్వాసో జితాసనః. ౧౩
ఏతావాన్ యోగ ఆదిష్టో మచ్ఛిష్యైః సనకాదిభిః,
సర్వతో మన ఆకృష్య మ య్యద్ధావేశ్యతే యథా. ౧౪

ఉద్ధవ ఉవాచ

యదా త్వం సనకాదిభ్యో యేన రూపేణ కేశవ !
యోగ మాదిష్టవా నేత ద్రూప మిచ్ఛామి వేదితుమ్. ౧౫

విద్వాంసు డగువాడు ఒకప్పుడు, రజ స్తమస్సులచేత వికలము చేయబడిన మనస్సు కలవా డైనను, జాగరూకుడై తెలివి గలిగి, తన మనస్సును మరల నిరోధింప గలుగునేని, విషయదోష దృష్టిబారిం బడడు. ౧౨

కావున, అప్రమత్తుడై, అలసత బోగొట్టుకొని, వివేకి యగువాడు, మనస్సును క్రమక్రమముగా నాయందు నిలిపి, శ్వాసలను ఆసనమును జయించి, నన్నే ధ్యానింపవలెను. ౧౩

అన్ని విషయములనుండియు మనస్సు నాకర్షించివేసి, నాయం దే రూఢముగా నిలిపివేయ వలెను; అని, ఈ రూప మైన యోగమునే, నాశిష్యు లగు సనకాదులకు సైతము నే నుపదేశించితిని. ౧౪

ఉద్ధవు డనెను

కేశవా! నీవు ఎప్పుడు ఏరూపమున సనకాదులకు యోగము నుపదేశించితివో, ఆరూపమును జూడవలయుననియు, ఆ వృత్తాంతమును వినవలయు ననియు, నాకు గోరికగా నున్నది.

శ్రీకృష్ణ ఉవాచ

పుత్రా హిరణ్యగర్భస్య మానసా స్సనకాదయః,
పప్రచ్ఛుః పితరం సూక్ష్మాం యోగ స్యైకాంతికీం గతిమ్. ౧౬

సనకాదయ ఊచుః

గుణే ష్వావిశతే చేతో గుణా శ్చేతసి చ ప్రభో!
కథ మన్యోన్యసంత్యాగో ముముక్షో రతితితీర్షోః? ౧౭

ఏవం పృష్టో మహాదేవః స్వయంభూ ర్భూతభావనః,
ధ్యాయమానః ప్రశ్నబీజం నాభ్యపద్యత కర్మధీః. ౧౮

శ్రీకృష్ణుడు చెప్పెను

బ్రహ్మమానసపుత్త్రులగు సనకాదులు, యోగపరాకాష్ఠను దెలుపు మని, తండ్రి యగు బ్రహ్మదేవు నడిగిరి. ౧౬

సనకాదులు ప్రశ్నించిరి

రాగాదివశమై చిత్తము, విషయములయందు బ్రవేశించును. అనుభూతము లైన ఆ విషయములు, వాసనారూపమున చిత్తమున బ్రవేశించును గదా? అట్టియెడ, వానిని దాటి ముక్తి నొందగోరువానికి, ఆ చిత్త విషయముల యొండొంటిని విడనాడుట యెట్లు ఘటిల్లగలదు? ౧౭

అని సనకాదు లడుగగా, భూతభావను డగు బ్రహ్మదేవుడు చాలసేపు ఆలోచించి, కర్మవిక్షిప్తమతి యగుటచే, ఈ ప్రశ్నము అజ్ఞానమూలకమని యెఱుగ నేరకపోయెను. ౧౮

స మామచింతయ ద్దేవం ప్రశ్నపారతితీర్షయా,
తస్యాహం హంసరూపేణ సకాశ మగమం తదా. ౧౯

దృష్ట్వా మాం త ఉపవ్రజ్య కృత్వా పాదాభివందనమ్,
బ్రహ్మాణ మగ్రతః కృత్వా పప్రచ్ఛుః కో భవా నితి. ౨౦

ఇ త్యహం మునిభిః పృష్ట స్తత్త్వజిజ్ఞాసుభి స్తదా,
య దవోచ మహం తేభ్య స్త దుద్ధవ! నిబోధ మే. ౨౧

వస్తునో య ద్యనానాత్వ మాత్మనః ప్రశ్న ఈదృశః,
కథం ఘటేత వో విప్రా! వక్తు ర్వా మేక ఆశ్రయః. ౨౨

పంచాత్మకేషు భూతేషు సమానేషు చ వస్తుతః,
కో భవా నితి వః ప్రశ్నో వాచారంభో హ్యనర్థకః. ౨౩

అప్పు డాత డా ప్రశ్నమునకు సమాధానమును దెలిసికొనఁగోరి, నన్ను స్మరించెను. అపుడు హంసరూపమున నేనాతనిపాలి కేతేరితిని.

అట్లు వచ్చిన నన్ను జూచి సనకాదులు దరిసి, పాదాభివందన మాచరించి, బ్రహ్మను ముందిడుకొని, నీ వెవఁడ, వని నన్ను బ్రశ్నించిరి? ౨౦

తత్త్వజిజ్ఞాసువు లగు సనకాదు లట్లడుగగా, నేను వారికి జెప్పిన విషయమును నీకు జెప్పుచున్నాను. ఉద్ధవా! వినుము. ౨౧

ఆత్మవస్తువు ఒక్కటియే యయినప్పుడు, ఇట్టి ప్రశ్న యింకెట్లు ఘటిల్ల నేర్చును? బ్రాహ్మణులారా! నాకును మీకును ఆశ్రయ మొక్కటియేకదా? ౨౨

నిజమునకు, పంచాత్మకములైన భూతములు సమానములే అయినప్పుడు, నీ వెవడ వని మీ రడిగిన ప్రశ్న కేవలము వాచారంభమును నిరర్థకమును గదా? ౨౩

మనసా వచసా దృష్ట్యా గృహ్యతేఽన్యై రపీంద్రియైః,
అహ మేవ న మత్తోఽన్య దితి బుధ్యధ్వ మంజసా. ౨౪

గుణే ష్వావిశతే చేతో గుణా శ్చేతసి చ ప్రజాః!
జీవస్య దేహ ఉభయం గుణా శ్చేతో మదాత్మనః. ౨౫

గుణేషు చావిశ చ్చిత్త మభీక్ష్ణం గుణసేవయా,
గుణాశ్చ చిత్తప్రభవా మద్రూప ఉభయం త్యజేత్. ౨౬

జాగ్రత్ స్వప్న సుషుప్తిశ్చ గుణతో బుద్ధివృత్తయః,
తాసాం విలక్షణో జీవ స్సాక్షిత్వేన వినిశ్చితః. ౨౭

మనస్సుచేతను, వాక్కుచేతను, దృష్టిచేతను తక్కుంగల యెల్ల యింద్రియములచేతను, నేనే గ్రహింపబడుచున్నాను గాని, నాకంటె మఱొకటి గా దని, తత్త్వవిచారమున మీరు మీ నిశ్చయాత్మక మైన బుద్ధితో తెలిసికొనుడు. ౨౪

ఓపుత్త్రికులారా! చిత్తము గుణములయందును, గుణములు చిత్తమునందును, ప్రవేశించుట నిక్కవమే. చిత్తము గుణములు ఇవి రెండును, మదాత్మకు డగు జీవునకు అధ్యస్తోపాధిమాత్రమే.

మాటిమాటికి గుణములను సేవించుటచేత చిత్తము గుణములయందు ప్రవేశించును. గుణములు సయితము. వాసనా రూపమున చిత్తమునం దత్యంతము జొచ్చుచున్నవి. కావున, ముముక్షు వగువాడు మద్రూపుడై, ఈ రెంటిని విడువవలెను.

జాగ్రత్తు స్వప్నము సుషుప్తి అను నివి బుద్ధివ్యాపారములు. అవి గుణమువలన గలుగుచున్నవి. జీవుడు వానికంటె విలక్షణుడు. ఆతడు వానికి సాక్షిమాత్రుడుగా నుండు నని విజ్ఞులు చెప్పుచున్నారు. ౨౭

యర్హి సంసృతిబంధోఽయ మాత్మనో గుణవృత్తిదః
మయి తుర్యే స్థితో జహ్యాత్ త్యాగ స్తద్గుణచేతసామ్. ౨౮

అహంకారకృతం బంధ మాత్మనోఽర్థవిపర్యయమ్,
విద్వా న్నిర్విద్య సంసారచింతాం తుర్యే స్థిత స్త్యజేత్. ౨౯

యావ న్నానార్థధీః పుంసో న నివర్తేత యుక్తిభిః,
జాగర్త్యపి స్వప న్నజ్ఞః స్వప్నే జాగరణం యథా. 30

ఈ సంసారబంధము, జీవునకు గుణవృత్తులను గలిగించును. కావున, వీని కన్నిటికి నతీతుడవై తురీయుడ వగు నాయందు నిలిచి, సంసారబంధమును విడువవలెను. అప్పుడు, గుణములను చిత్తమును వదలివైచినట్లే యగును. ౨౮

అహంకారముచేత ఆత్మకు బంధము కలిగింపబడినది. ఆ బంధము, పురుషార్థములను తాఱుమాఱు చేసి, చెఱిచి వేయును. కావున, విద్వాంసు డగువాడు దీని నెఱిగి, నిర్వేదము నొంది, తురీయుడ నగు నాయందు నిలిచి, ఆ సంసార చింతను విడువవలెను. ౨౯

బహువిధములైన భేదభావములతో గూడియుండిన బుద్ధి, తన్నిరాసకములైన ప్రమాణోక్తి యుక్తులద్వారా తొలగిపోకుండునంతవఱకు, పురుషుడు, మూఢుడే అజ్ఞుడే అని చెప్పవలెను. ఆతడు, స్వప్నములో జాగరణమును వలె, మేలుకొనియుండియు స్వప్నమును జూచుచున్నవాడే యగును. 30

అసత్త్వా దాత్మనోఽన్యేషాం భావానాం తత్కృతాభిధా,
గతయో హేతవ శ్చాస్య మృషా స్వప్నదృశో యథా. ౩౧

యో జాగరే బహి రనుక్షణధర్మిణోఽర్థాన్
భుంక్తే సమస్తకరణై ర్హృది తత్సదృక్షాన్,
స్వప్నేఽథ సుప్త ఉపసంహరతే స ఏకః
స్మృత్యన్వయా త్త్రిగుణవృత్తిదృ గింద్రియేశః. ౩౨

ఆత్మకు దేహాదిభావములును, వర్ణాశ్రమాదిరూప మగు నభిధయు, లేవుగావున, దానికి స్వర్గాదిఫలములును, కర్మములును గలుగ జాలవు. స్వప్నమును జూచినవాని కందలి వన్నియు నసత్యము లైనట్లే, ఆత్మ కి వన్నియు నసత్యములు. ౩౧

జాగరావస్థయందు జీవుఁడు, క్షణిక మైన ధర్మము గల వేనివేని ననుభవించునో, వాసనారూపమున హృదయములో నున్న వానినే, స్వప్నమున ననుభవించును. సుషుప్తియందు వానినే ఉపసంహరించుకొనును. కావున, జీవుఁ డొక్కఁడే జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థలు మూటికిని ద్రష్ట యగు చున్నాఁడు. నేను మేలుకొంటి ననియు, స్వప్నమును జూచితి ననియు, నిదురించితి ననియు, ఉత్తరోత్తరము పూర్వాపూర్వస్మృతి జీవున కుండుట వలన, నిశ్చయముగా నాతఁ డొక్కఁడే కావలయును. కావున, విశ్వ తైజస ప్రాజ్ఞ నామములు కూడ అవస్థాభేదమున కలిగినవే కాని, వాస్తవమున జీవుఁ డొక్కఁడే. ౩౨

ఏవం విమృశ్య గుణతో మనస స్త్ర్యవస్థా
మన్మాయయా మయి కృతా ఇతి నిశ్చితార్థాః,
సంఛిద్య హార్ద మనుమాన సదుక్తి తీక్ష్ణ
జ్ఞానాసినా భజత మాఽఖిలసంశయాధిమ్. 33

ఈక్షేత విభ్రమ మిదం మనసో విలాసం
దృష్టం వినష్ట మతిలోల మలాతచక్రమ్,
విజ్ఞాన మేక మురుధైవ విభాతి మాయా
స్వప్న స్త్రిధా గుణవిసర్గకృతో వికల్పః. 3౪

ఇట్లు లెస్సగా విమర్శించి, గుణములవలన మనస్సునకు మూ డవస్థలు సంభవించినవి; అవియు, నామాయచేత నాయందు కల్పితములైనవి; అని నిశ్చయముగా నెఱిగికొని, హృదయము నందు గల సకలసంశయములు అను మహావ్యాధిని, అనుమాన ప్రమాణా ద్యుక్తులతోడను, తీక్ష్ణమైన జ్ఞానఖడ్గముతోడను, ఛేదించి, మీరు నన్నే సేవింపుడు. 33

ఈ జగ మంతయు విచిత్ర మైన దనియు, భ్రమింప జేయున దనియు, మనోవిలాసము మాత్రమే యనియు నెఱుగ వలెను. ఇది కనబడుచు, నశించుచు, నుండును. ఇది తిరుగుచున్న అలాతచక్రము వంటిది. జీవుడు జ్ఞానైకస్వరూపుడు. ఆరూప మొక్కటియే యయ్యు, నానారూపముల దోచుచున్నది. ఈ భేదము సయిుతము, ముత్తెఱగు లైనది. అదియు గుణపరిణా మముచే గావింపబడినది. మేలుకొనినపిదప స్వప్నము అసత్య మైనట్లే, జీవాత్మలస్వరూపము నెఱిగికొనిన పిమ్మట, ఈ భేద మంతయు మాయయు మృషయు నగును. 3౪

దృష్టిం తతః ప్రతినివర్త్య నివృత్తతృష్ణ
స్తూష్ణీంభవే న్నిజసుఖానుభవో నిరీహః,
సందృశ్యతే క్వచి దిదం యద వస్తుబుద్ధ్యా
త్యక్తం భ్రమాయ న భవేత్ స్మృతి రానిపాతాత్. 3౫

దేహం చ నశ్వర మవస్థిత ముత్థితం వా
సిద్ధో న పశ్యతి యతోఽధ్యగమత్ స్వరూపమ్,
దైవా దపేత మథ దైవవశా దుపేతం
వాసో యథా పరికృతం మదిరామదాంధః. 3౬

కావున, ఈ దృశ్యమాన ప్రపంచమునుండి దృష్టి మరలించి, తృష్ణ లడచికొని, నిరీహుడై ఆత్మానందము ననుభవించుచు నుండవలెను. ఈ కనబడున దంతయు అవస్తువు అనగా యథార్థము కానిది; అని నిశ్చయముగా త్రోసివేసిన పిమ్మట, అది మరల భ్రమమును గలిగింప నేరదు. కాని, దేహపాత మగు నంతవఱకు స్మృతిరూపమున అనగా సంస్కారమాత్రముగా నవభాసించుచు నుండును. 3౫

ఇట్లు సమాధినిష్ఠుడై సిద్ధు డగువానికి దేహవిచారమే యుండదు. కల్లు త్రాగి మత్తు గొన్నవాడు, కట్టుకొనిన తన వస్త్రము ఉన్నను ఊడిపోయినను ఏమైనను గమనింపడు. అట్లే ఆ సిద్ధుడును, నశ్వర మైన ఈ దేహము అట్లే నిలిచి యున్నను, కూర్చుండి యున్నను, లేచినను, దైవవశమున ఉన్నను, పోయినను, ఏమైనను గమనింపడు. సమాధి చక్కగా గుదిరినయాత డీ దేహము యొక్క స్వరూపమును లెస్సగా దెలిసికొని యున్నవాడు గావున, అట్లు మెలగును. 3౬

దేహోఽపి దైవవశగః ఖలు కర్మ యావత్
స్వారంభకం ప్రతి సమీక్ష్యత ఏవ సాసుః,
తం స ప్రపంచ మధిరూఢసమాధియోగః
స్వాప్నం పున ర్న భజతే ప్రతిబుద్ధవస్తుః. ౩౭

మయైత దుక్తం వో విప్రా గుహ్యం య త్సాంఖ్యయోగయోః,
జానీత మాగతం యజ్ఞం యుష్మద్ధర్మవివక్షయా. ౩౮

అహం సాంఖ్యస్య యోగస్య సత్య స్యర్తస్య తేజసః,
పరాయణం ద్విజశ్రేష్ఠాః! శ్రియః కీర్తే ర్దమస్య చ. ౩౯

శరీరము దైవవశమున సంభవించుచున్నది. అది ప్రారబ్ధకర్మ ముండునంతవఱకు ప్రాణములతో నిలుచును. కావున, బాగుగా సమాధి కుదిరినయోగి, పరమార్థవస్తువును లెస్సగా దెలిసికొని యున్నవా డగుటవలన, స్వప్నతుల్య మగు ఈ శరీరమును మరల పొందడు. ౩౭

బ్రాహ్మణులారా! సాంఖ్యమునందును యోగమునందును రహస్య మైన యీ విషయమును మీకు నే నెఱిగించినాను. మీధర్మములను వివరించునిమిత్తము ఇట్లరుదేరిన నన్ను యజ్ఞుడు అనగా విష్ణువుగా నెఱుగుడు. ౩౮

ఓ ద్విజశ్రేష్ఠులారా! నేను సాంఖ్యమునకును, యోగమునకును, సత్యమునకును, ఋతమునకును, తేజమునకును, శ్రీకిని, కీర్తికిని, దమమునకును, పరమాశ్రయస్థానము నగుదునుజుండీ! ౩౯

మాం భజంతి గుణాః సర్వే నిర్గుణం నిరపేక్షకమ్,
సుహృదం ప్రియ మాత్మానం సామ్యాసంగాదయో గుణాః. ౪౦

శ్రీ భగవా నువాచ

ఇతి మే ఛిన్నసందేహా మునయ స్సనకాదయః,
సభాజయిత్వా పరయా భక్త్యా గృణత సంస్తవైః. ౪౧

తై రహం పూజిత స్సమ్యక్ సంస్తుతః పరమర్షిభిః,
ప్రత్యేయాయ స్వకం ధామ పశ్యతః పరమేష్ఠినః. ౪౨

ఇతి శ్రీమద్భాగవతే ఏకాదశస్కంధే హంసగీతం నామ
త్రయోదశోఽధ్యాయః.

నిర్గుణుడను నిరపేక్షకుడను సర్వభూతసుహృత్తును ప్రియుడను పరమాత్ముడను అగు నన్నే గుణపరిణామ భూతములు గాకోని సామ్యాసంగాది గుణము లన్నియు నాశ్రయించును.

శ్రీ భగవానుడు చెప్పెను

అని నేను చెప్పగా విని, సనకాది మునులు తమ సందేహములు తొలగి, పరమభక్తితో నన్ను పూజించి, స్తుతించి, సేవించిరి. ౪౧

అట్లు ఆ పరమర్షులచే బూజింపబడి స్తుతింపబడి ప్రీతుడనై నేను, బ్రహ్మదేవుడు చూచుచు నుండగా నా ధామమునకు దిరిగి వచ్చితిని. ౪౨

ఇది శ్రీ మద్భాగవతము ఏకాదశ స్కంధము హంసగీతమను
పదమూడవ అధ్యాయము.

౮ భిక్షుగీత

శ్రీకృష్ణ భగవాను డుద్ధవున కాత్మతత్త్వ ముపదేశించుచు, ముముక్షు వగువానికి ముఖ్యముగా మనస్సంయమము కావలె నని యుపదేశింప మొదలిడెను. సాధారణముగా దుర్జనులవలన సంభవించు నుపద్రవము దుస్సహరూపమున నుండును. ఎంతవారికేని అది మనోవికారమును గలిగింపక మానదు. అయినను, మహాత్ము లగువారు అట్టి వికారమునకు గురి కాకుండునట్లు బుద్ధిబలమున మనస్సు నరికట్టి, భగవత్పరాయణు లగుదురు. మానావమానములు, వానివికారములు, వారి కంటవు. ప్రాపంచిక విషయ వ్యాపారమే లేకుండ వారు అంతర్ముఖులై సంచరింతురు – అని భిక్షుగీతోపాఖ్యాన నిదర్శనమున ఉద్ధవునకు బోధించెను. ఆ కథావిధానమున ఆ భిక్షువుచే గానము చేయబడిన గీతము, శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున ఇరువదిమూడవ యధ్యాయమున వ్యాసభగవానునిచే నిరూపిత మైనది. అది యిటు లున్నది.

శ్రీ శుక ఉవాచ

స ఏవ మాశంసిత ఉద్ధవేన
భాగవతముఖ్యేన దాశార్హ ఋషభః,
సభాజయన్ భృత్యవచో ముకుంద
స్త మాబభాషే శ్రవణీయవీర్యః. ౧

శ్రీశుకు డనెను

దేహాభిమానము రాగద్వేషములు బలీయములు. నీ భక్తులు తప్ప తక్కినవా రెవరును వానిని విడువలేరు. కావున దుష్టులు తమ కవమానము గావించిరేని దానిని సహించుట యెట్టివారికిని కష్ట మని తలతు నని. భాగవతశ్రేష్ఠు డగు నుద్ధవు డనగా, దాశార్హముఖ్యుడు, వినదగిన అద్భుత చరిత్రములు గలవాడు, నగు శ్రీకృష్ణ భగవానుడు, వానినిగూర్చి యిట్లనెను. ౧

శ్రీ భగవానువాచ

బార్హస్పత్య ! స న హ్యాత్ర భాషితై ర్దుర్జనేరితైః,
దురుక్తై ర్భిన్న మాత్మానం య స్సమాధాతు మీశ్వరః. ౨

న తథా తప్యతే విద్ధః పుమాన్ బాణై రజిహ్మగైః,
యథా తుదంతి మర్మస్థా హ్యసతాం పరుషేషవః. ౩

కథయంతి మహ త్పుణ్య మితిహాస మిహోద్ధవ !
త మహం వర్ణయిష్యామి నిబోధ సుసమాహితః. ౪

కేనచి ద్భిక్షుణా గీతం పరిభూతేన దుర్జనైః,
స్మరతా ధృతియుక్తేన విపాకం నిజకర్మణామ్. ౫

శ్రీకృష్ణుడు చెప్పెను

ఉద్ధవా ! దుర్జనులు పలికిన దుర్భాషణములతో నొచ్చిన తన్ను సమాధానపఱచుకొన జాలిన సాధు వెవడేని లేడనుట నిక్కమే. ౨

దుర్మార్గుల పరుషవాక్యములతో నొచ్చి, బాధపడినంతగా, పురుషుడు, తీక్ష్ణములైన పరులబాణములు వచ్చి మర్మములందు దాకి నొప్పించినను, బాధపడడు. ౩

ఉద్ధవా ! ఈ విషయమున అత్యంతము పుణ్యమైన యితిహాస మొకటి వచింతురు. దానిని నీకు నేను చెప్పెదను, సావధానుడవై వినుము. ౪

దుర్జనులు మిక్కిలి పరిభవింపగా నొకానొక భిక్షువు, అది యెల్ల తనకర్మముల ఫలితముగా నిశ్చయించుకొని, ధృతి వహించి, తన యనుభవములను కొన్ని గీతములుగా పలికెను. ౫

అవంతీషు ద్విజః కశ్చి దాసీ దాఢ్యతమః శ్రియా,
వార్తావృత్తిః కదర్యశ్చ కామీ లుబ్ధోఽతికోపనః. ౬

జ్ఞాతయోఽతిథయ స్తస్య వాఙ్మాత్రేణా ప్యనర్చితాః,
శూన్యావసథ ఆత్మాహం కాలే కామై రనర్చితః. ౭

దుశ్శీలస్య కదర్యస్య ద్రుహ్యాంతే పుత్త్రబాంధవాః,
దారా దుహితరో భృత్యా విషణ్ణా నాచరన్ ప్రియమ్. ౮

తస్యైవం యక్షవిత్తస్య చ్యుతస్యోభయలోకతః,
ధర్మకామవిహీనస్య చుక్రుధుః పంచభాగినః. ౯

అవంతీదేశములయం దొక ద్విజుఁడు కలఁడు. ఆతఁడు మిక్కిలి ధనవంతుఁడే యయ్యును, లుబ్ధుడు, అత్యాశాపరుఁడు, అతికోపనుఁడు, స్వోదర పూరణ పరాయణుఁడునై వర్తకము తోడను, వడ్డీవ్యాపారముతోడను జీవించుచుండెను. ౬

ఆతఁడు తన జ్ఞాతులను నోటిమాటతోనైన గౌరవింప లేదు. ధర్మ కామ విహీనమైన ఆతనియింట, వాఁడైనను ఆయా కాలములందు ఆయాకామముల ననుభవించినవాఁడు కాఁడయ్యె. ౭

ఇట్లు దుశ్శీలుఁడై, పుత్త్రదారాదులను బీడించుచు, దేవతాతిథిపూజలు కూడ లేకుండ, బ్రదుకుచున్న ఆతనిని, పుత్త్రీలు, బంధువులు, భార్య, కుమార్తెలు, భృత్యులు మున్నగువారు, చాల ఏవగించుకొని, వాని కేమాత్రము ప్రియము నాచరింప కుండిరి. ౮

ఊరకే ధనమును గూడబెట్టి యిట్లు పోషించుచు, ధర్మ కామవిహీనుఁడై ఉభయలోకములకు గాకుండ పోయిన ఆతనిపై పంచయజ్ఞ దేవతలుకూడ కోపము వహించిరి. ౯

తదవధ్యానవిస్రస్త పుణ్యస్కంధస్య భూరిద !
అర్థోప్యగచ్ఛ న్నిధనం బహ్వాయాసపరిశ్రమః. ౧౦

జ్ఞాతయో జగృహుః కించిత్ కించి ద్దస్యవ ఉద్ధవ !
దైవతః కాలతః కించిద్ బ్రహ్మబంధో ర్నృపార్థివాత్. ౧౧

స ఏవం ద్రవిణే నష్టే ధర్మకామవివర్జితః,
ఉపేక్షిత స్స్వజనై శ్చింతా మాప దురత్యయామ్. ౧౨

తస్యైవం ధ్యాయతో దీర్ఘం నష్టరాయ స్తపస్వినః,
ఖిద్యతో బాష్పకంఠస్య నిర్వేద స్సుమహా నభూత్. ౧౩

ఆ పంచయజ్ఞ దేవతలకు జరిగిన ఆ పరాభవమునకు ఫలముగా అతనిపుణ్యస్కంధము సడలిపోయి ఎంత శ్రమపడినను కృష్యాదులలో సరియగు ఫలము కలుగక, చేతిలోని ధనము కూడ నశించిపోయెను. ౧౦

ఉద్ధవా ! అతని ధనమును కొంత జ్ఞాతులును, కొంత చోరులును, హరించిరి. కొంత దైవము, కొంత కాలము, హరించి వేసెను. కొంత వారు వీరును, కొంత రాజు, హరించి వేసిరి. ౧౧

ఇట్లు తన ధన మంతయు కోలుపోయి, ధర్మకామము లకు గూడ చెడియున్న ఆతని నెవ్వరును జూడక ఉపేక్షించిరి. అప్పు డాతడు చాల చింతపడెను. ౧౨

రేయుంబవళ్లు తన పోయిన ధనమును, తన దుర్గతిని, తలచి తలచి, ఏడ్చి ఏడ్చి, ఖేదపడుచు నుండగా నాతనికి గొప్ప నిర్వేదము కలిగెను. ౧౩

స చాహేహ మహో కష్టం! వృథాత్మా మేఽనుతాపితః,
న ధర్మాయ న కామాయ యస్యార్థాయాస ఈదృశః. ౧౪

ప్రాయేణార్థం కదర్యాణాం న సుఖాయ కదాచన,
ఇహ చాత్మోపతాపాయ మృతస్య నరకాయ చ. ౧౫

యశో యశస్వినాం శుద్ధం శ్లాఘ్యా యే గుణినాం గుణాః,
లోభః స్వల్పోఽపి తాన్ హంతి శ్విత్రం రూప మివేప్సితమ్.

అర్థస్య సాధనే సిద్ధ ఉత్కర్షే రక్షణే వ్యయే,
నాశోపభోగ ఆయాస స్త్రాసశ్చింతా భ్రమో నృణామ్. ౧౭

అప్పు డాత డిట్లనుకొనెను- అక్కటా! కష్టము! ధర్మమునకును కామమునకును గాని యీ అర్థార్జనాయాసమున బడి నేను చాల బాధపడినాను. ౧౪

ధర్మకామములకును దేవతలకును అతిథులకును వినియోగింపక, కూడబెట్టు పరమలోభులకు ధన మెప్పుడును సుఖకారణము కానేరదు. అది యీలోకమునందు పడరాని తాపమును చనిపోయినతరువాత భయంకర నరకమును గూర్చును. ౧౫

యశోవంతు లగువారి శుద్ధయశస్సును గుణవంతు లగువారి ఉత్తమ గుణములను సైతము, లోభము ఈషణ్మాత్రమే యైనను, చిన్న బొల్లుమచ్చ చక్కని రూపమునువలె చెఱచి వేయును. ౧౬

ధనము సంపాదించుటయందును, పెంచుటయందును, కాపాడుటయందును, వ్యయించుటయందును, తఱిగిపోయినను, అనుభవించుటయందును, మనుజులకు కష్టము, ఆయాసము, దుఃఖము, భ్రమము, గలుగును. ౧౭

స్తేయం హింసాఽనృతం దంభః కామః క్రోధః స్మయో మదః,
భేదో వైర మవిశ్వాసః సంస్పర్ధా వ్యసనాని చ. ౧౮

ఏతే పంచదశానర్థా హ్యర్థమూలా మతా నృణామ్,
తస్మా దనర్థ మర్థాఖ్యం శ్రేయోఽర్థీ దూరత స్త్యజేత్. ౧౯

భిద్యంతే భ్రాతరో దారాః పితరః సుహృద స్తథా,
ఏకాస్నిగ్ధాః కాకణినా సద్యః సర్వేఽరయః కృతాః. ౨౦

అర్థేనాల్పీయసా హ్యేతే సంరబ్ధా దీప్తమన్యవః,
త్యజం త్యసూ న్స్పృధో ఘ్నంతి సహసోత్సృజ్య సౌహృదమ్.

దొంగతనము, హింస, అసత్యము, దంభము, కామము, క్రోధము, గర్వము, మదము, భేదము, వైరము, అవిశ్వాసము, స్పర్ధ, స్త్రీవ్యసనము, ద్యూతము, మదము; ౧౮

ఈ పదునైదనర్థములు నరులకు ధనమువలన గలుగుచున్న వని చెప్పబడుచున్నవి. కావున శ్రేయస్సును గోరువాడు అర్థ మనెడు అనర్థమును దూరముగా విడిచివేయవలెను. ౧౯

తమ్ములు, భార్య, తండ్రులు, స్నేహితులు ఒక్కటిగా కలిసియుండి, ఏకప్రాణులై అతిస్నేహముతో నున్నవారు సయితము భేదభావము నొంది, ధనమువలన వెనువెంటనే తీఱని పగవారుగా నగుదురు. ౨౦

అల్పాల్పమైన ధనముమూలమున, శత్రువులై క్రోధమును క్రౌర్యమును బూని, మండిపడి, పరస్పరస్పర్ధలతో తలపడి, తమ సౌహార్దము నడచివేసికొని పరస్పరము తగవాడి కొట్టుకొని, తుదకు ప్రాణములనే కోల్పోదురు. ౨౧

లబ్ధ్వా జన్మామరప్రార్థ్యం మానుష్యం తద్ద్విజాగ్ర్యతామ్,
తదనాదృత్య యే స్వార్థం ఘ్నంతి యాం త్యశుభాం గతిమ్.

స్వర్గాపవర్గయో ర్ద్వారం ప్రాప్య లోక మిమం పుమాన్,
ద్రవిణే కోఽనుషజ్జేత మర్త్యోఽనర్థస్య ధామని ? ౨౩

దేవర్షి పితృభూతాని జ్ఞాతిబంధూంశ్చ భాగినః,
అసంవిభజ్య చాత్మానం యక్షవిత్తః పత త్యధః. ౨౪

వ్యర్థయార్థేహయా విత్తం ప్రమత్తస్య వయో బలమ్,
కుశలా యేన సిధ్యంతి జరఠః కిన్ను సాధయే ? ౨౫

దేవతలుకూడ కావలెనని కోరుకొనుచుండు మానుష జన్మమును, అందును బ్రాహ్మణజన్మమును పొందియు, దానిని లెక్కింపక అనాదరించి, తమపురుషార్థమును నశింపజేసికొను వారు దుర్గతిని పొందుదురు. ౨౨

స్వర్గమునకును అపవర్గమునకును ద్వారమైన యీలోకమున జన్మింప గలిగి, ఏమర్త్యుడు, అనర్థములకు స్థానమైన ధనమునందు ప్రసక్తు డగును? ౨౩

దేవతలకు, ఋషులకు, పితరులకు, భూతములకు, జ్ఞాతులకు, బంధువులకు, పంచయజ్ఞదేవతలకు, పంచి యీయక, అన్నాదులతో తృప్తి గూర్పక, కేవలము ధనమును గూడబెట్టు నాతడు అధఃపతితు డగును. ౨౪

వ్యర్థమైన అర్థకాంక్షతో ప్రమత్తుడ నైన నాకు, ధనము వయస్సు, బలము, మున్నగున వన్నియు నశించిపోయినవి. వివేకవంతు లగువారు ధనముతో ధర్మము కామము మున్నగువాని నార్జించి ముక్తు లగుదురు. ఇపుడు నేను వృద్ధుడనుకూడ నైనాను. ఇం కేమి ఎట్లు సాధింపగలను ? ౨౫

కస్మాత్ సంక్లిశ్యతే విద్వాన్ వ్యర్థమార్థేహయా సకృత్,
కస్యచి న్మామయా నూనం లోకోఽయం సువిమోహితః. ౨౬
కిం ధనై ర్ధనదై ర్వా కిం కామై ర్వా కామదై రుత ?
మృత్యునా గ్రస్యమానస్య కర్మభి ర్వోత జన్మదైః ? ౨౭
నూనం మే భగవాన్ ప్రీత స్సర్వదేవమయో హరిః,
యేన నీతో దశా మేతాం నిర్వేద శ్చాత్మనః ప్లవః. ౨౮
సోఽహం కాలావశేషేణ శోషయిష్యేఽఙ్గ మాత్మనః,
అప్రమత్తోఽఖిలస్వార్థే యది స్యా త్సిద్ధ ఆత్మని. ౨౯

వ్యర్థమైన అర్థాశ, అనర్థములకు మూల మని తెలిసియే యున్నవాడనైతము, దానికొఱకు బాధపడుచునే యుండును. ఏల యన- ఎవనిమాయచేతనో యీలోక మంతయు గాఢముగా మోహితమై యున్నది. ౨౬

ధనముకొఱకే ప్రవర్తింపజేయు నీ ధనములతో నేమి ప్రయోజనము ? కామములనే గలిగించు కామములతో మాత్రము లాభ మేమి ? మార్మారు జన్మముల నిచ్చు కర్మములుమాత్ర మెందుకు ? ప్రతిజీవియు మృత్యువుచే గబళించి వేయ బడుచునే యుండునుగదా ? ౨౭

సర్వదేవమయు డగు శ్రీహరి నిశ్చయముగా నన్ననుగ్రహించినాడు. అందువలననే నా కట్టిదశయు ఆత్మోద్ధారకమైన యీ నిర్వేదమును గలిగినవి. ౨౮

కావున, నే నింక నాశరీరమును గృశింపజేసికొని, యమనియమాదులు గలిగి, ధర్మాదిసాధనమున నేమాత్రము ఏమఱక, ఈ మిగిలియున్న నా జీవితకాలమునకే సంతుష్టుడనై సిద్ధుడ నయ్యెదను. ౨౯

తత్ర మా మనుమోదేరన్ దేవా స్త్రిభువనేశ్వరాః,
ముహూర్తేన బ్రహ్మలోకం ఖట్వాంగ స్సమసాధయత్. ౩౦

శ్రీ భగవా నువాచ

ఇ త్యభిప్రేత్య మనసా హ్యావంత్యో ద్విజస త్తమః,
ఉన్ముచ్య హృదయగ్రంథీన్ శాంతో భిక్షు రభూ న్మునిః. ౩౧

స చచార మహీ మేతాం సంయతాత్మేంద్రియానిలః,
భిక్షార్థం నగరగ్రామా నసంగోఽలక్షితోఽవిశత్. ౩౨

తం వై ప్రవయసం భిక్షు మవధూత మసజ్జనాః,
దృష్ట్వా పర్యభవన్ భద్ర! బహ్వీభిః పరిభూతిభిః. ౩౩

త్రిభువనేశ్వరు లగు దేవత లెల్లరు ఈ నా సంకల్పమున కనుమతింతురుగాక! ముహూర్తమాత్రమున ఖట్వాంగుడు బ్రహ్మలోకమును సాధించెనుగదా! ౩౦

శ్రీ భగవానుడు చెప్పెను

అని మనసున నిశ్చయించుకొని, అవంతీవాసి యగు నా బ్రాహ్మణుడు, హృదయగ్రంథుల నెడలించుకొని, శాంతుడై మునియై భిక్షుకు డయ్యెను. ౩౧

ఇంద్రియములను శ్వాసలను నియమించుచు, నాతడు, ఈ భూమియం దెల్లెడ దిరుగ నారంభించెను. భిక్షార్థమై నగరములయందును గ్రామములయందును ప్రవేశించుచు, అసంగుడై యుండెను. ౩౨

ఉద్ధవా! వృద్ధుడై అవధూతచర్య నవలంబించిన ఆ భిక్షువును దుర్మార్గులగు జనులు దృష్టులై బహువిధములైన పరాభవములతో బాధింప దొడగిరి. ౩౩

కేచి త్త్రివేణుం జగృహు రేకే పాత్రకమండలూ,
పీఠం చై కేఽక్షసూత్రం చ కంథాం చీరాణి కేచన. ౩౪

ప్రదాయ చ పున స్తాని దర్శితా న్యాదదు ర్మునేః. ౩౫

అన్నం చ భై క్షసంపన్నం భుంజానస్య సరి త్తటే,
మూత్రయంతి చ పాపిష్ఠా నిష్ఠీవం త్యస్య మూర్ధని. ౩౬

యతవాచం వాచయంతి తాడయంతి న వ క్తిచేత్,
తర్జయం త్యపరే వాగ్భిః స్తేనోఽయ మితి వాదినః. ౩౭

కొందఱు దండమును, కొందఱు పాత్రమును, కొందఱు కమండలమును, కొందఱు పీఠమును, కొందఱు అక్షమాలను, కొందఱు కటుపాలను, కొందఱు బొంతను, కొందఱు నీర్కావి పంచెలను, లాగికొని సాగిరి. ౩౪

ఇదిగో ఇచ్చుచున్నాము. తీసికొనుము. అని చూపి, ఇచ్చి మరల లాగికొనియు, నీయకయు, నిట్లు పెక్కు తెఱగుల వా రాతనిని బాధించిరి. ౩౫

భిక్షాటనము చేసి తెచ్చికొనిన యన్నమును నదీతీరమున గూర్చుండి భుజించుచు నుండగా, పాపిష్ఠులు కొందఱు చేరి, సరసనే మూత్రములను విడుచుచు, వానితలపై తుబుక్కున నుమియుచు, నుండిరి. ౩౬

వారేమి చేసినను, కిమ్మనక యూరకుండిన, వారు మాటాడించెడివారు. మాటాడకయే యున్న కొట్టెడివారు. కొందఱు దురుక్తులతో అదరించుచు బెదరించుచు నుండెడివారు. వీడు వట్టిదొంగ యని ఊరక నిందించువారు. ౩౭

బధ్నంతి తం రజ్జ్వా కేచి ద్బధ్యతాం బధ్యతా మితి,
క్షిపం త్త్యేకేఽవజానంతి హ్యేష ధర్మధ్వజః శఠః,
క్షీణవిత్త ఇమాం వృత్తి మగ్రహీత్ స్వజనోఝ్ఝితః. ౩౮
అహో ఏష మహాసారో ధృతిమాన్ గిరిరాడివ,
మౌనేన సాధయ త్యర్థం బకవ ద్దృఢనిశ్చయః. ౩౯
ఇ త్యేకే విహాసం త్యేన మన్యే దుర్వాతయంతి చ,
తం బబంధు ర్నిరురుధు ర్యథా క్రీడనకం ద్విజమ్. ౪౦
ఏవం స భౌతికం దుఃఖం దైహికం దైవికం చ యత్,
భోక్తవ్య మాత్మనో దిష్టం ప్రాప్తం ప్రాప్త మబుధ్యత. ౪౧

పట్టుకొనుడు, కట్టివేయుడు, ఈతడు మోసగా డని పలుకుచు, కొందఱు త్రాళ్ళతో కట్టివేయ సాగిరి. కొందఱు విదలించివేయ దొడగిరి. ఈతడు వట్టి ధర్మధ్వజుడు, శఠుడు. ఈ వేషము వేసినాడు. తన ధన మంతయు నయిపోవుటచేత, స్వజనుల కందఱకు దూరమై ఈత డీవృత్తి నవలంబించి, ఈవేషము వేసినా డని ఊరక నిందింప దొడగిరి. ౩౮

ఆహా! ఈతడు చాల బలము గలవాడు. పెద్దకొండవలె అత్యంతము ధైర్యము కలవాడు. కొంగవలె దృఢనిశ్చయముతో చలింపక, ఇట్లు మౌనముగా నుండి, తనకు గావలసిన యర్థమును సంపాదించుకొనుచున్నాడు. ౩౯

అని కొంద ఱిట్లు ఎగతాళి చేయుచుండిరి. మఱికొందఱు వానిపై అపానవాయువులను విడుచుచుండిరి. ఇట్లు దుష్టులు కొందఱు వానిచుట్టును గ్రమ్మి, పెంపుడు పక్షినివలె బట్టుకొని బంధించిరి.

ఇట్లాభిక్షువు, భౌతిక మైనట్టియు, దైహిక మైనట్టియు, దైవిక మైనట్టియు, దుఃఖము నెల్ల నది తన ప్రారబ్ధము వలన

పరిభూత ఇమాం గాథా మగాయత నరాధమైః,
పాతయద్భిః స్వధర్మస్థో ధృతి మాస్థాయ సాత్త్వికీమ్. ౪౨

భిక్షు రువాచ

నాయం జనో మే సుఖదుఃఖహేతు
ర్న దేవతాత్మగ్రహకర్మకాలాః,
మనః పరం కారణ మామనంతి
సంసారచక్రం పరివర్తయే ద్యత్. ౪౩

మనో గుణాన్ వై సృజతే బలీయ
స్తతశ్చ కర్మాణి విలక్షణాని,

సంభవించినదే యనియు, తా ననుభవించి తీరవలసినదే యనియు, తలచి, అనుభవించుచు నుండెను. ౪౧

అట్లాదుర్జనులు పెక్కురీతుల ద న్నవమానించియు, స్వధర్మమున నిలిచి చలింపక యున్న త న్నధఃపతితుని జేయ బూనియు, బాధింపగా, ఏమాత్రము క్రోధముగాని, వికారముగాని, పొందక, ఆతడు స్వాత్త్వికమైన ధృతి వహించి, ఈ గాథ నిట్లు గానము చేసెను. ౪౨

భిక్షు వనెను

ఈ జనముగాని, దేవతలుగాని, ఆత్మగాని, గ్రహములుగాని, కర్మగాని, కాలముగాని, నాకు సుఖదుఃఖములకు హేతువులు కావు. సంసారచక్రమును ప్రవర్తింపజేయు మనస్సే సుఖదుఃఖములకు పరమకారణము అని వచింతురు. ౪౩

మనస్సు అతిబలిష్ఠమైనది. అది గుణములను సృజించును. వానివలన శుక్లములు కృష్ణములు అతిలోహితములు నై విల

శుక్లాని కృష్ణా న్యతిలోహితాని
తేభ్యః సవర్ణాః సృతయో భవంతి. ౪౪

అనీహ ఆత్మా మనసా సమీహతా
హిరణ్మయో మత్సఖ ఉద్విచష్టే,
మనః స్వలింగం పరిగృహ్య కామాన్
జుష న్నిబద్ధో గుణసంగతోఽసౌ. ౪౫

దానం స్వధర్మో నియమో యమశ్చ
శ్రుతం చ కర్మాణి చ సద్వ్రతాని,
సర్వే మనోనిగ్రహలక్షణాంతాః
పరో హి యోగో మనస స్సమాధిః. ౪౬

క్షణములైన కర్మములు కలుగుచున్నవి. వానివలన, తత్తత్కర్మానురూపము లగు దేవ తిర్యఙ్నరాది జాతులలో జన్మములు సంభవించుచున్నవి. ౪౪

నియంతయై మనస్సుతోగూడ వర్తించుచున్నను, ఆత్మకు ఎట్టి క్రియాసంగము లెదు. ఆతడు విద్యాశక్తిప్రధానుడు. కేవలము బుద్ధిసాక్షి. జీవుని నియమించుచు అతిరోహితమైన జ్ఞానముతో చూచుచు, సాక్షియై మాత్రమే యుండును. జీవుడు మాత్రము తనదేహము నాత్మగా దలచి, మనోగుణములైన కర్మలతో సంగతుడై శబ్దాది విషయముల ననుభవించుచు, వానిచే బద్ధు డగుచున్నాడు. ౪౫

దానము స్వధర్మము నియమము యమము శ్రుతము కర్మములు వ్రతములు మున్నగువాని కన్నిటికిని మనోనిగ్రహమే ఫలము. మనస్సు నరికట్టుటయే ఉత్తమోత్తమమైన యోగము.

సమాహితం యస్య మనః ప్రశాంతం
దానాదిభిః కిం వద తస్య కృత్యమ్,
అసంయతం యస్య మనో వినశ్యేద్
దానాభిశ్చే దపరం కిమేభిః? ౪౭

మనోవశేఽన్యే హ్యభవంశ్చ దేవా
మనశ్చ నాన్యస్య వశం సమేతి,
భీష్మో హి దేవ స్సహస స్సహీయాన్
యుంజ్యా ద్వశం తం స హి దేవదేవః. ౪౮

తం దుర్జయం శత్రు మసహ్యవేగ
మరుంతుదం త న్న విజిత్య కేచిత్,
కుర్వాం త్యసద్విగ్రహ మత్ర మర్త్యా
ర్మిత్రా ణ్యుదాసీనరిపూం శ్చ మూఢాః. ౪౯

ఎవనిమనస్సు సమాహితమై ప్రశాంతమై యుండునో, వానికి దానాదులతో నేమి పని? ఎవనిమనస్సు సమాహితము కాకుండ ఆలస్యాదులకు లోనై యుండునో, దానాదు లొనరించియు, వానికి గలుగ గలుగు ప్రయోజనాంతర మేమి గలదు?

దేవతలు తదితరులు సైతము మనస్సునకు లోబడి యున్నారు. మనస్సుమాత్ర మెవనికిని లోబడియుండలేదు. మనో లక్షణ మగు దేవుడు బలవంతులకంటెను బలవంతుడును, భయంకరుడును. కావున ఆ మనోలక్షణదేవుని దనవశమున గొననేర్చు వానిని దేవదేవుడే యని యనవచ్చును. ౪౮

సహింపరాని రాగాదిరూప వేగము గలిగి, జయింప నలవి గాక, మర్మములు ఛేదించు మనశ్శత్రువును జయింపనేరక,

దేహం మనోమాత్ర మిమం గృహీత్వా
మమాఽహ మిత్యంధధియో మనుష్యాః,
ఏషోఽహ మన్యోఽహ మితి భ్రమేణ
దురంతపారే తమసి భ్రమంతి. ౫౦

జనోఽస్య హేతు స్సుఖదుఃఖయో శ్చేత్
కి మాత్మన శ్చాత్ర హి భౌమయో స్తత్ ?
జిహ్వాం క్వచిత్ స్వాం దశతి స్వదద్భి
స్తద్వేదనాయాం కతమాయ కుప్యేత్ ? ౫౧

దుఃఖస్య హేతు ర్యది దేవతా స్తు
కి మాత్మన స్తత్ర వికారయో స్తత్ ?

కొందఱు మర్త్యులు మూఢులై మిత్రు లనియు, శత్రు లనియు, తటస్థు లనియు, నితరులను భావించుచు, వ్యర్థముగా గొందఱితో వైరము బెట్టుకొనుచు నుందురు. ౪౯

మనోమాత్ర పరికల్పిత మైన యీ దేహమును నా దనియు, నే ననియు, దలపోసి, అంధదృష్టులై మనుష్యులు ఇతడు నేను, ఇతఁడు పరుడు నను భ్రమముతో దాట రాక నిరవధిక మైన సంసారమునందు పడిపోయి భ్రమించుచు నుందురు. ౫౦

ఈ దేహమునకు సుఖదుఃఖములను గల్పించునది దేహమే యని యనుకొన్నను ఆ రెండు దేహములు పృథివీవికారములే గదా ! అట్టిచో, నొకటి మఱొకదానిని బాధించు టెట్లు ? తన దంతములతో తననాలుకను కొఱికికొన్నచో, అపుడు కలుగు ఆ బాధనుగుఱించి, ఎవరిపై గోపింప వలనుపడును? ౫౧

ఒకవేళ దేహాధిష్ఠాత లగు దేవతలు దుఃఖమునకు గారణ మని యన్నను వికారములు గలవానికేగదా సుఖదుఃఖములు

య దంగ మంగేన నిహన్య తే క్వచిత్
క్రుధ్యేత కస్మై పురుష స్తతో౽న్యః ? ౫౨

ఆత్మా యది స్యా త్సుఖదుఃఖహేతుః
కి మన్యత స్తత్ర నిజస్వభావః ?
న హ్యాత్మనో౽న్య ద్యది త న్మృషా స్యాత్
క్రుధ్యేత కస్మా న్న సుఖం న దుఃఖమ్. ౫౩

గ్రహా నిమిత్తం సుఖదుఃఖయో శ్చేత్
కి మాత్మనో౽జస్య జనస్య తే వై ?

గలుగునది ? ఆత్మయును దేవతలును నిర్వికారులే. ఒకప్పు డొక యవయవము మఱొక యవయవమును కొట్టిన దగునేని, తదన్యు డగు పురుషు డెవనిని గోపింప నగును ? ౫౨

ఆత్మ సుఖదుఃఖములకు గారణ మని యందుమేని, ఆత్మ యొక్క నిజస్వభావము మఱొకరీతిగా నెట్లు పరిణమింపగలదు ? అంతియగాక, ఒకయాత్మవలన మఱొకయాత్మకు సుఖదుఃఖములు గలుగు టెట్లు ? ఆత్మకంటె వేఱయిన దెయ్యదియు లేదుగదా ? ఒకవేళ ప్రత్యగాత్మ అట్లు చేయుచున్న దని యన్నను, ఆత్మ సుఖదుఃఖాది వికారముల కాశ్రయ మైనదని చెప్పవలసి వచ్చును. అట్టి లక్షణము ఆత్మకు లేదు. అట్టిచో, ఆత్మ కెవనివలన సుఖము గాని, దుఃఖముగాని, కలుగ గలదు ? ఆత్మస్వభావ మిట్టిది కావున, నింక నెవనినిగుఱించి కోపింప వీలగును ? ౫౩

సుఖదుఃఖములకు గ్రహములు కారణ మని యందుమేని అవి జనించువానికి గదా ! ఆత్మ అజము. కావున, గ్రహము లింక నాత్మపై దమ ప్రభావము నెట్లు ప్రసరింపజేయ గలవు ?

గ్రహై ర్గ్రహాస్యైవ వదంతి పీడాం
క్రుధ్యేత కస్మై పురుష స్తతోఽన్యః ? ౫౪

కర్మాఽస్తు హేతు స్సుఖదుఃఖయో శ్చేత్
కి మాత్మన స్తద్ధి జడాజడత్వే ?
దేహ స్త్వచిత్ పురుషోఽయం సుపర్ణః
క్రుధ్యేత కస్మై న హి కర్మమూలమ్ ? ౫౫

కాలస్తు హేతుః సుఖదుఃఖయో శ్చేత్
కి మాత్మన స్తత్ర తదాత్మకోఽసౌ,
నాగ్నే ర్హి తాపో న హిమస్య తత్ స్యాత్
క్రుధ్యేత కస్మై న పరస్య ద్వంద్వమ్ ? ౫౬

అది యటు లుండ, గ్రహములవలన గ్రహములకే పీడ గలుగు చున్న దని యందురు. కావున, వాని యన్నిటికంటె నన్యుడైన పురుషు డెవనిని గోపింప నగును ? ౫౪

కర్మము, సుఖదుఃఖములకు గారణ మని యన్నను, ఆత్మకు కర్మములు లేవు. దేహము జడము. దానికి స్వయముగా నెట్టి ప్రవృత్తియు లేదు. ఆత్మ అజడము. చిత్స్వరూపము. ఇవి రెండును స్వభావమున పరస్పరము విరుద్ధములు. కావున, నిది కర్మమూలము కాదని నిశ్చిత మగుచుండ, నిక నెవనిపై గోపింప వీలగును ? ౫౫

సుఖదుఃఖములకు గారణము కాల మని యన్నను, కాలము ఆత్మస్వరూపమే యగుటవలన దానివలన నాత్మకు గలుగున దేమి? స్వాంశమువలన తనకే యెట్టి వికృతియు గలుగ

న కేనచిత్ క్వాపి కథం చ నాస్య
ద్వంద్వోపరాగః పరతః పరస్య,
యథాహమ స్సంసృతిరూపిణః స్యా
దేవం ప్రబుద్ధో న బిభేతి భూతైః. ౫౭

ఏతాం స ఆస్థాయ పరాత్మనిష్ఠా
మధ్యాసితాం పూర్వతమై ర్మహర్షిభిః,
అహం తరిష్యామి దురంతపారం
తమో ముకుందాంఘ్రినిషేవయైవ. ౫౮

నేరదుకదా? అగ్నికి అగ్నిజ్వాలవలన తాపముగాని, మంచునకు ఒక మంచుబొట్టువలన చల్లదనముగాని, కలుగ నేరదుగదా? ఆ అంశము పరమేకావున, దానివలన ఆత్మకు సుఖదుఃఖములు కలుగు నని యనరాదు. అగ్నిజ్వాల అగ్నికిగాని, తుషారకణము తుషారమునకుగాని, బాధకము కానట్లు, పరము పరము నెన్నడు బాధింప నేరదు. అట్టియెడ నింక నెవనిపై గోపింపవచ్చును? ౫౬

ఇట్లు పూర్వోదాహృతములైన యాఱింటిచేగాని, మఱి యింక దేనిచేతగాని, ఎప్పుడుగాని, ఏవిధముగాగాని, యీ యాత్మకు సుఖదుఃఖాదులు కలుగనేరవు. సంసారమును గలిగించు అహంకారమువలననే యీ సుఖదుఃఖాదు లన్నియు గలుగుచున్నవి. కావున, మనస్సును నియమించుకొనఁ గలవానికి అట్టివానిసా క్యేనియు నుండదు. అని యిట్లు నిశ్చయముగా దెలిసికొనినవానికి, భూతములవలన నేమాత్రము భీతియేగలుగదు.

ఇట్లాభిక్షువు తలపోసి, పూర్వతములగు మహర్షులచే నవలంబింపబడిన పరాత్మనిష్ఠను పొంది, నేనుకూడ ముకుంద

శ్రీ భగవానువాచ

నిర్విద్య నష్టద్రవిణో గతక్లమః
ప్రవ్రజ్య గాం పర్యటమాన ఇత్థమ్,
నిరాకృతోఽసద్భి రపి స్వధర్మా
దకంపితోఽమూం ముని రాహ గాథామ్, ౫౯

సుఖదుఃఖప్రదో నాన్యః పురుష స్యాత్మవిభ్రమః,
మిత్రోదాసీనరిపవ స్సంసార స్తమసః కృతః. ౬౦

పాదారవిందసేవతో దురంతపారమైన సంసారమును దాటుదు నని నిశ్చయించుకొనెను. ౫౮

శ్రీకృష్ణ భగవానుడు చెప్పెను

అట్లు ధన మంతయు పోయి, నిర్వేదము నొంది, దాని వలన నేమియు బాధపడక, సన్న్యసించి, భూమియందు సంచరించుచు, అసత్పురుషు లగువారు నిరాకరించి పరాభవించినను, స్వధర్మమునుండి చలింపక, స్థిరుడై మౌనియై యున్న ఆ ముని ఈగాథను గానము చేసెనుజుమా! ౫౯

పురుషునకు సుఖమును దుఃఖమును గలుగజేయునది మనోవిభ్రమమేగాని, వేఱొండు గాదు. మిత్రులు శత్రులు ఉదాసీనులు సంసారము సమస్తము అజ్ఞానమువలననే కలుగుచున్నది. కావున, ఒకటి చూచి మఱొకటిగా భ్రమించి భావించు మనస్సు వలననే ఈ అనర్థ మంతయు గలుగుచున్నది. ౬౦

తస్మాత్సర్వాత్మనా తాత! నిగృహాణ మనో ధియా,
మయ్యావేశితయా యుక్త ఏతావాన్ యోగసంగ్రహః. ౬౧

య ఏతాం భిక్షుణా గీతాం బ్రహ్మనిష్ఠాం సమాహితః,
ధారయన్ శ్రావయన్ శృణ్వన్ ద్వంద్వైర్నైవాభిభూయతే.

ఇతి శ్రీమద్భాగవతతే ఏకాదశస్కంధే భిక్షుగీతం నామ
త్రయోవింశోఽధ్యాయః.

కావున నో ఉద్ధవా! నాయందు ప్రవేశింపజేయబడి నిరూఢమై నిశ్చయాత్మకమైన బుద్ధి కలిగి, నీవు సర్వాత్మనా మనస్సును నిగ్రహింపుము. ఇదియే యోగము. దీనిని సంగ్రహముగా నీకు నే నుపదేశించినాను. ౬౧

భిక్షువుచే గానము చేయబడిన యీ బ్రహ్మనిష్ఠను సమాహితమైన మనస్సు గలవాడై యెవడు ధారణచేయునో, వినునో వినిపించునో, ఆతడు ద్వంద్వములచే బాధింపబడడు. ౬౨

ఇది శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున భిక్షుగీత మను
ఇరువదిమూడవ యధ్యాయము.

ॐ అవధూతగీత

అవధూతగీత, శ్రీవిష్ణుభాగవతము దశమస్కంధమునందలిది. శ్రీకృష్ణ భగవానుడు, సంన్యాసయోగము నుపదేశింపగా విని, పరమ భాగవతోత్తము డగు నుద్ధవుడు - దేవా! భవన్మాయామోహితుడనై మూఢచిత్తుడ నగు నాకు నీయుపదేశించిన సంన్యాసయోగము సాధింప నలవి గానిదిగా తోచుచున్నది. నే నది యెట్లు ధరించి, సాధింపగలనో, ఉపదేశింపుము. నీకంటె దెలిసిన వాడును, ఉపదేష్టయు లేడు. కావున, నన్ననుగ్రహింపు - మని వేడగా, శ్రీకృష్ణ భగవాను డిట్లనెను —

"ఉద్ధవా! నీ వనినది సత్యమే. లోకములో తత్త్వవిచక్షణు లైన మునులు తమ్ము దామే యుద్ధరించుకొందురు. మానవసృష్టిలో గల విశేషము సయితె మయ్యదియే. పశువులు జ్ఞానరహితములు. మానవు లట్లు గాదు. కావున, దేహ గేహాభిమానములను వదలి, సమభావను లై, అసంగు లై చరించుచు, మదారాధనమున నన్నే పొందవలయును. అట్టి వ్రతమున నుండువా రవధూత లని వచింపబడుదురు. వారికి మద్భావన తప్ప ఇతర ముండదు. వారి నాయా లక్షణ ములతోడనే బుద్ధిమంతు డగువాడు తెలిసికొనవలెను. ఆత్మారాము లగు నట్టి మహనీయులు, నిగూఢతేజమున లోకోద్ధరణ పరాయణు లై సంచరించుచు, నాయా లక్షణములతోడను, ప్రమాణములతోడను, నన్నే విచారించుచుందురు. వివేకము గలవాడు. నిర్విణ్ణుడై, యిట్టి స్థితి నే పొందవలెను. అంతియగాక - లోకములో మత్సృష్టము లైన ప్రాణు లనేకము లున్నవి. వానియన్నిటివలన నొక్కొక విశేషమును తత్త్వవివిత్సు వగువాడు, నేర్చికొనవలెను. అట్టివాడే. తనకు దానే గురువుగా బనుపడి, లోకతత్త్వము నెఱిగికొని, ఆత్మోద్ధరణము గావించుకొన నేర్చును."

అని బోధించుచు, అవధూత యదు సంవాద రూపమైన యితిహాసమును దృష్టాంతమునకై నొడివినట్లు, శ్రీశుకుడు పరీక్షిత్తున కుపదేశించెను. ఇందు, సముడై, లోకవ్యవహారాతీతు డగు మహనీయుని మహోన్నతస్థితి సర్వాత్మనా వర్ణింపబడుచు, సంన్యాసిధర్మములుకూడ, నిరూపితము లైనవి.

శ్రీకృష్ణ ఉవాచ

అవధూతం ద్విజం కఞ్చి చ్చరంత మకుతోభయమ్,
కవిం నిరీక్ష్య తరుణం యదుః పప్రచ్ఛ ధర్మవిత్. ౧

యదు రువాచ

కుతోను ధీ రియం బ్రహ్మ న్నకర్తు స్సువిశారదా,
యా మాసాద్య భవా ల్లోకే విద్వాం శ్చరతి బాలవత్. ౨

ప్రాయో ధర్మార్థకామేషు వివిత్సాయాం చ మానవాః,
హేతునేహ సమీహంతే ఆయుషో యశసః శ్రియః. ౩

త్వం తు కల్యః కవి ర్దక్ష స్సుభగో మితభాషణః,
న కర్తా నేహసే కించి జ్జడోన్మ త్తపిశాచవత్. ౪

శ్రీకృష్ణుడు చెప్పెను

ఎవరివలనను ఎట్టి భయము లేక, చరించుచు, సర్వజ్ఞుడై, యువావస్థలో నున్న ఒకానొక అవధూతను జూచి, ఒకప్పుడు ధర్మవేత్త యైన యదుమహారాజు ఇట్లని ప్రశ్నించెను. ౧

యదు వనెను

బ్రాహ్మణుడా! ఏ కర్మములను జేయ నిచ్ఛగింపక, అతి ప్రసన్న మైన బుద్ధిని నీ వెట్లు పొంద గలిగితివి? ఈబుద్ధితో నీవు, విద్వాంసుడవే అయ్యు, బాలునివలె సంచరించుచున్నావు. ౨

ఈలోకమునందు తఱుచు, మానవులు, ధర్మార్థకామము లను దెలిసికొనుటకును, ఆయువు, యశస్సు, సంపద, వీనిని బడ యుటకును, ప్రయత్నించు చుందురు. ౩

నీవో, సమర్థుడవు, తెలిసినవాడవు, అందగాడవు, గుణ భూషితుడవు, మితభాషివి, అయియుండియు, ఏపనిని జేయ నిచ్ఛ

జనేషు దహ్యమానేషు కామలోభభవాగ్నినా,
న తప్యసేఽగ్నినా ముక్తో గంగాంభస్స్థ ఇవ ద్విపః.

త్వం హి నః పృచ్ఛతాం బ్రహ్మ న్నాత్మ న్యానందకారణమ్,
బ్రూహి స్పర్శవిహీనస్య భవతః కేవలాత్మనః. ౬

శ్రీకృష్ణ ఉవాచ

యదునైవం మహాభాగో బ్రహ్మణ్యేన సుమేధసా,
పృష్టః సభాజితః ప్రాహ ప్రశ్రయావనతం ద్విజః. ౭

గింపక, దేనిని కోరక, జడుడువలె, ఉన్మత్తుడువలె, పిశాచమువలె, ప్రవర్తిలుచున్నావు. ౪

లోకములో నందఱు జనులు, కామ లోభములవలన బుట్టిన అగ్నితో తగులబడి పోవుచున్నారు. నీవు మాత్రము, గంగానదినీటిలో నున్న గజమువలె ఆ అగ్నితాపమునకు గుఱి గాకున్నావు. ౫

కావున, ఓ బ్రాహ్మణుడా! విషయభోగ రహితుడవై, కళత్రాది శూన్యుడవై, కేవలుడవై యున్న నీవు, ఆత్మానందము నె ట్లనుభవించుచున్నావో, చెప్పుము. తెలిసికొనవలె నని మే మడుగుచున్నాము. ౬

శ్రీకృష్ణుడు చెప్పెను

బ్రహ్మణ్యుడు మహామేధావి యగు యదు విట్లు సగౌరవముగా నడుగగా, వినయముతో నమస్కరించుచున్న ఆ యదువునుగూర్చి, ఆ అవధూత యి ట్లనెను. ౭

బ్రాహ్మణ ఉవాచ

సంతి మే గురవో రాజన్! బహవో బుద్ధ్యుపాశ్రితాః,
యతో బుద్ధి ముపాదాయ ముక్తోఽటామిహ తాన్ శృణు. ౮
పృథివీ వాయు రాకాశ ఆపోఽగ్ని శ్చంద్రమా రవిః,
కపోతోఽజగరః సింధుః పతంగో మధుకృ ద్గజః. ౯
మధుహా హరిణో మీనః పింగళా కురరోఽర్భకః,
కుమారీ శరకృ త్సర్ప ఊర్ణనాభి స్సుపేశకృత్. ౧౦
ఏతే మే గురవో రాజం శ్చతుర్వింశతి రాశ్రితాః,
శిక్షావృత్తిభి రేతేషా మన్వశిక్ష మిహాత్మనః. ౧౧

బ్రాహ్మణుడు చెప్పెను

రాజా! నాకు పలువురు గురువులు గలరు. వారి నందఱను నేను నాబుద్ధితోనే ఆశ్రయించినాను. వారిని జూచి నేర్చుకొనిన, యీబుద్ధితో, ముక్తుడనై చరించుచున్నాను. ఆ గురువులను జెప్పెదను వినుము. ౮

పృథివి, వాయువు, ఆకాశము, నీరు, అగ్ని, చంద్రుడు, సూర్యుడు, పావురము, కొండచిలువ, సముద్రము, మిడుత, తేనెటీగ, ఏనుగు; ౯

తేనెను గ్రహించువాడు, హరిణము, చేప, పింగళ యను వేశ్య, కురరము, పసిపిల్లవాడు, కన్య, ఇషుకారుడు, పాము, సాలీడు, తుమ్మెద; ౧౦

రాజా! ఈ యిరువదినలుగురను నేను నా గురువులనుగా స్వీకరించినాను. వారివారి చర్యలనుబట్టి, నాకు నేనుగా నేర్చుకొనినాను. ౧౧

యతో యదనుశిక్షామి యథా వా నాహుషాత్మజ !
తత్తథా పురుషవ్యాఘ్ర ! నిబోధ కథయామి తే. ౧౨

భూతై రాక్రమ్యమాణోఽపి ధీరో దైవవశానుగైః,
తద్విద్వాన్న చలేన్మార్గా దన్వశిక్షం క్షితే ర్వ్రతమ్. ౧౩

శశ్వత్పరార్థసర్వేహః పరార్థైకాంతసంభవః,
సాధు శ్శిక్షేత భూభృత్తో నగశిష్యః పరాత్మతామ్. ౧౪

ప్రాణవృత్త్యైవ సంతుష్యే న్మునిర్నైవేంద్రియప్రియైః,
జ్ఞానం యథా న నశ్యేత నావకీర్యేత వా ఙ్మనః. ౧౫

యదుమహారాజా! ఎవరివలన ఏది నేర్చుకొంటినో, అది యంతయు నీకు జెప్పుచున్నాను. వినుము. ౧౨

దైవవశానుగము లైన భూతము లాక్రమించి పీడించినను, ధీరుడై యుండి, విద్వాంసు డగువాడు, స్వధర్మ మార్గమునుండి చలింపరాదు. ఇది నేను పృథివివలన నేర్చుకొంటిని.

పరులకొఱకే తన సమస్తము నుపయోగించుటయు, పరులకొఱకే పుట్టుటయు, కొండలవలనను, పరాధీనత్వము చెట్లవలనను; సాధు వగువాడు నేర్చుకొనవలెను. (పర్వత వృక్ష స్వరూప మైన పృథివినుండి నే నిది నేర్చుకొంటిని.) ౧౪

జ్ఞానము నశింపకుండుటకును, వాక్కు మనస్సు విక్షేపమును పొందకుండుటకును, ప్రాణాధారణమునకు మాత్రమే సరిపడ నాహారాదికములను సేవింపవలెనేకాని, ఇంద్రియప్రీతికొఱకు గ్రహింపగూడదు. ౧౫

విషయే ష్వావిశన్ యోగీ నానాధర్మేషు సర్వతః,
గుణదోషవ్యపేతాత్మా న విషజ్జేత వాయువత్. ౧౬
పార్థివే ష్విహ దేహేషు ప్రవిష్ట స్తద్గుణాశ్రయః,
గుణై ర్న యుజ్యతే యోగీ గంధై ర్వాయు రివాత్మదృక్. ౧౭
అంతర్హిత శ్చ స్థిరజంగమేషు
బ్రహ్మాత్మభావేన సమన్వయేన,
వ్యాప్త్యా వ్యవచ్ఛేద మసంగ మాత్మనో
ముని ర్నభ స్త్వం విततస్య భావయేత్. ౧౮
తేజోఽబన్నమయై ర్భావై ర్మేఘాద్యై ర్వాయునేరితైః,
న స్పృశ్యతే నభ స్తద్వ త్కాలసృష్టై ర్గుణైః పుమాన్. ౧౯

నానాధర్మము లైన శీతోష్ణాది విషయములయందు జొచ్చియును, యోగి యగువాడు, గుణదోషములకు దూరమై, వాయువువలె నెందును దగులువడ గూడదు. ౧౬

పార్థివములైన దేహములందు ప్రవేశించి, బాల్యాదికము లగు వానివాని గుణముల నాశ్రయించినను, యోగి, ఆత్మద్రష్టయై మెలగుచును, వాయువు గంధముచే లిప్తుడు గానట్లు, గుణములచే లిప్తుడు కాకుండ నుండవలెను. ౧౭

స్థిర జంగమములయం దన్నిటి లోపల వెలుపల, అవ్యవచ్ఛిన్నముగా వ్యాపించియున్నను, ఆకాశము దేనితోను అంటక, విస్తారమై యుండును. అట్లే, యెల్లెడ బ్రహ్మాత్మభావమునే దర్శించుచు, ఎందును సంగము గొనక యుండవలెను. ౧౮

వాయుప్రేరితములై వచ్చి క్రమ్మినను, మేఘములచే ఆకాశము అంటబడదు. అట్లే, పృథివ్యప్తేజోన్నమయములై కాలసృష్టము లైన దేహాదులచే, పురుషు డెన్నడును స్పృశింపబడడు.

స్వచ్ఛః ప్రకృతితః స్నిగ్ధో మాధుర్య స్తీర్థభూ ర్నృణామ్,
మునిః పునా త్యపాం మిత్ర మీక్షోపస్పర్శకీర్తనైః. ౪౪

తేజస్వీ తపసా దీప్తో దుర్ధర్షోదరభాజనః,
సర్వభక్షోఽపి యుక్తాత్మా నాదత్తే మల మగ్నివత్. ౪౫

క్వచి చ్ఛన్నః క్వచిత్ స్పృష్ట ఉపాస్యః శ్రేయ ఇచ్ఛతామ్,
భుంక్తే సర్వత్ర దాతౄణాం దహ న్ప్రాగుత్తరాశుభమ్. ౪౬

స్వమాయయా సృష్ట మిదం సదసల్లక్షణం విభుః,
ప్రవిష్ట ఈయతే తత్ర తద్రూపోఽగ్ని రివైధసి. ౪౭

స్వచ్ఛత్వము, సహజస్నిగ్ధత్వము, మాధుర్యము, పవిత్రత్వము, కలిగి, ముని యగునాతడు, దర్శన స్పర్శన కీర్తనముల చేత, నీరువలె, నరులకు పరమమిత్రము కావలెను. ౪౪

తేజస్వియై, తపోదీప్తుడై, దుర్ధర్షుడై, ఉదరభాజనుడై, అపరిగృహీతయై, సర్వభక్షుడై యుండియు, నియమితేంద్రియుడగు ముని, అగ్నిహోత్రమువలె మాలిన్యము నొందక వెలుగుచుండును. ౪౫

ఒకొక్కచో మఱుగుపడి యుండి, ఒకొక్కచో స్పృశింపబడుచు, శ్రేయోర్థు లగువారిచే నుపాసింపబడుచు, పరులొసంగినదానిని భక్షించుచు, ముని అగ్నిహోత్రుడువలె, పరుల త్రైకాలికపాపమును నశింప జేయుచుండవలెను. ౪౬

స్వమాయచే సృజింపబడి సదసల్లక్షణ మైన యిద్దానియందు ప్రవేశించి, పరమాత్మ, ఉపాధులయందు జొచ్చిన అగ్నివలె తల్లక్షణములతో భాసించుచున్నట్లు, యోగియు వెలగవలెను. ౪౭

విసర్గాద్యాః శ్మశానాంతా భావా దేహస్య నాత్మనః,
కళానా మివ చంద్రస్య కాలేనావ్యక్తవర్త్మనా. [illegible]

కాలేన హ్యోఘవేగేన భూతానాం ప్రభవాప్యయౌ,
నిత్యా వపి న దృశ్యేతే హ్యాత్మనోఽగ్నే ర్యథార్చిషామ్. [illegible]

గుణై ర్గుణా నుపాదత్తే యథాకాలం విముంచతి,
న తేషు యుజ్యతే యోగీ గోభి ర్గా ఇవ గోపతిః. [illegible]

బుధ్యతే స్వేన భేదేన వ్యక్తిస్థ ఇవ తద్గతః,
లక్ష్యతే స్థూలమతిభి రాత్మా చాంభస్థితార్కవత్. [illegible]

జన్మము మొదలు శ్మశానాంతము లైన [illegible] లన్నియు దేహమునకేగాని, ఆత్మకు గావు. వృద్ధి [illegible] కళలకేగాని, చంద్రునకు గాదుగదా! అట్లే, ఆవిర్భావము, అ[illegible] గతి యగు కాలమువలన గలుగుచున్నవి.

అగ్నికి గాక, అగ్నిజ్వాలలకు మాత్రమే [illegible] ములయందు ఉత్పత్తిలయములు గలుగునట్లు, ప్ర[illegible] అతివేగవంతమైన కాలమువలన ఉత్పత్తిలయములు [illegible] కలుగుచున్నవి గాని, ఆత్మకు గాదు.

సూర్యుడు తనకిరణములతో నీటిని గ్రహించి, [illegible] విడిచిపుచ్చునటులు, యోగి, గుణములతో [illegible] గ్రహించి, యథాకాలముగా విడిచిపెట్టు[illegible] [illegible] దభినివేశము బూనడు.

నీటిలో ప్రతిఫలించిన సూర్యునివలె, [illegible] నాత్మను, తమబుద్ధివలననే, స్థూలబుద్ధు లగువారు, [illegible] భేదభావమున దలపోయుచుందురు.

నాతిస్నేహః ప్రసంగో వా కర్తవ్యః కేనచిత్ క్వచిత్,
కుర్వ న్విందేత సంతాపం కపోత ఇవ దీనధీః. ౨౮

కపోతః కశ్చ నారణ్యే కృతనీడో వనస్పతౌ,
కపోత్యా భార్యయా సార్ధ ముువాస కతిచి త్సమాః. ౨౯

కపోతౌ స్నేహగుణితహృదయౌ గృహధర్మిణౌ,
దృష్టిం దృష్ట్యాంగ మంగేన బుద్ధిం బుద్ధ్యా బబంధతుః. ౩౦

శయ్యాస నాటన స్థాన వార్తా క్రీడాశ నాదికమ్,
మిథునీభూయ విస్రబ్ధౌ చేరతు ర్వనరాజిషు. ౩౧

ఎవనితోడను, ఎచ్చటను, ఎన్నడును, అతిస్నేహముగాని, అతిప్రసంగముగాని, చేయగూడదు. చేసినచో, దీనతకు లోనై, కపోతమువలె సంతాపము నొందవలసి వచ్చును. ౨౮

ఒకయడవిలో నొకపావురము ఒకచెట్టుపై గూడు కట్టుకొని, తనపెంటితో సుఖముగా వసించుచుండెను. ౨౯

ఆ పావురములు రెండును పరస్పర మత్యంత స్నేహమున చూపులు బుద్ధి యొకటిగా బనుపడి, గృహధర్మమును నెఱపుచు నుండెను. ౩౦

పరుండుట కూర్చుండుట తిరుగుట నిద్రించుట భుజించుట నిలుచుట మున్నగు పనులయందు రెండును జంటలై, కలసి మెలసి, పాయక, ఆ అరణ్యమున దిరుగుచు, ఆ గూట నివసించుచు నుండెను. ౩౧

యం యం వాంఛతి సా రాజన్! తర్పయం త్యనుకంపితా,
తం తం సమానయ త్కామం కృచ్ఛ్రేణా ప్యజితేంద్రియః. ౩౨

కపోతీ ప్రథమం గర్భం గృహ్ణాతి కాల ఆగతే,
అండాని సుషువే నీడే స్వపత్యు స్సన్నిధౌ సతీ. ౩౩

తేషు కాలే వ్యజాయంత రచితావయవా హరేః,
శక్తిభి ర్దుర్విభావ్యాభిః కోమలాంగతనూరుహాః. ౩౪

ప్రజాః పుపుషతుః ప్రీతౌ దంపతీ పుత్రవత్సలౌ,
శృణ్వంతౌ కూజితం తాసాం విన్వృతౌ కలభాషితైః. ౩౫

ఆడుపావురము ఏమేమి కోరునో, అది యది యెల్ల ఎంత కష్టమైనను ఓర్చి, ఆ మగపావురము, తద్వశమై, సమకూర్చి యిచ్చుచు నుండెను. ౩౨

ఆడుపావురము చూలు మోసి, ప్రసవసమయమున రెండు గ్రుడ్లు పెట్టెను. అపు డా మగపావురముకూడ ఆ గూటి దానిని బాయక యుండెను. ౩౩

ఆ గ్రుడ్లు పగిలి పిల్లలై, యవి, దుర్విభావ్యము లైన కాలకర్మస్వభావముల ననుసరించి, చిన్ని చిన్ని మృదువులైన రోమములు, చిన్ని అవయవములు కలిగిన వయ్యెను. ౩౪

పుత్త్రవత్సలములై ఆ పావురములు రెండును, వాని అవ్యక్తమధురములైన పలుకులు విని మహానందము నొందుచు మిక్కిలి గారాబమున వానిని పోషించుకొనుచు నుండెను. ౩౫

తాసాం పతత్త్రైః సుస్వరైస్త్యైః కూజితైః వల్గుచేష్టితైః,
ప్రత్యుద్గమై రదీనానాం పితరౌ ముద మాపతుః. ౩౬

స్నేహానుబద్ధహృదయా వన్యోన్యం విష్ణుమాయయా,
విమోహితౌ దీనధియౌ శిశూన్ పుపుషతుః ప్రజాః. ౩౭

ఏకదా జగ్మతు స్తాసా మన్నార్థే తౌ కుటుంబినౌ,
పరితః కాననే తస్మి న్నర్థినౌ చేరతు శ్చిరమ్. ౩౮

దృష్ట్వా తాన్ లుబ్ధకః కశ్చి ద్యదృచ్ఛాతో వనేచరః,
జగృహే జాల మాతత్య చరతః స్వాలయాంతికే. ౩౯

వాని కూతలకు, చేతలకు సంతోషపడుచు, వాని ఱెక్కలు సవరించి, వాని మేనులు దువ్వి, తాకి, ముద్దాడి, ఆ పావురములు రెండును మిక్కిలి ఆనందము ననుభవించు చుండెను. ౩౬

ఇట్లు, విష్ణుమాయా మోహితములై ఆ పావురములు రెండును తమపిల్లలయం దత్యంతము మమకారము అభిమానము చేసి, తత్పోషణమున వ్యగ్రములై యుండెను. ౩౭

ఒక్కనా డా పావురములు రెండు తమపిల్లల కాహారము గొనివచ్చుటకై, అడవిలోనికి బోయి, యెప్పటికన్న నెక్కువగా ఆలస్యము చేసెను. ౩౮

ఆ సమయమున వేటకాఁ డొక డడవిలో తిరుగుచు, విధి వశమున గూటిముంగల సంచరించు ఆపిల్లలను జూచి, వల పన్ని, పట్టుకొనెను. ౩౯

కపోత శ్చ కపోతీ చ ప్రజాపోషే సదోత్సుకౌ,
గతౌ పోషణ మాదాయ స్వనీడ ముపజగ్మతుః. ౭౦
కపోతీ స్వాత్మజాన్ వీక్ష్య బాలకాన్ జాలసంవృతాన్,
తా నభ్యధావత్ క్రోశంతీ క్రోశతో భృశదుఃఖితాన్. ౭౧
సాసకృత్ స్నేహగుణిత దీనచిత్తాజమాయయా,
స్వయం చాబధ్యత సిచా బద్ధాన్ పశ్యం త్యపస్మృతిః. ౭౨
కపోత శ్చాత్మజాన్ వీక్ష్య ఆత్మనోఽభ్యధికాన్ ప్రియాన్,
భార్యాం చాత్మసమాన్ దీనో విలలాప సుదుఃఖితః. ౭౩
అహో మే పశ్యతాపాయ మల్పపుణ్యస్య దుర్మతేః,
అతృప్త స్యాకృతార్థస్య గృహ స్త్రైవర్గికో హతః. ౭౪

సరిగా నదే సమయమునకు మగపావురము, ఆడుపావు
రము, ముక్కులనిండ మేత నింపుకొని, తనగూటికి వచ్చెను. ౭౦

వలలో దగుల్కొని యున్న తనపిల్లలను జూచి ఆడుపావు
రము, గుండె, పగిలి పెద్దగా ఏడ్చుచు, దగ్గఱకు బోయెను. ౭౧

దైవమాయా మోహితమై అట్లు పోయి, అది, పిల్లలకై
యేడ్చుచు, తానుకూడ ఆ వలలో దగుల్కొనెను. ౭౨

అట్లు వలలో బడిపోయిన తన పిల్లలను, ప్రాణాధికప్రియ
యగు నిల్లాలిని, జూచి, మగపావురము, మిక్కిలి దీనముగా విల ౭౩
పింప దొడగెను.

అక్కటా! నే నెంత పాపము చేసికొంటిని? వట్టి వ్యర్థు
డను మూఢుడను అయిపోయినాను. ఇంకను గృహధర్మమున
తృప్తి కలుగకపోవుటయే గాక, సంతానాదికములద్వారా నా
కింకను కృతార్థతయు గలుగలేదు. ఈనాడు నా కులమునకే విచ్ఛే ౭౪
దము సంభవించినది.

అనురూపానుకూలా చ యస్య మే పతిదేవతా,
శూన్యే గృహే మాం సంత్యజ్య పుత్రైః స్వర్యాతి సాధుభిః.
సోఽహం శూన్యే గృహే దీనో మృతదారో మృతప్రజః,
జిజీవిషే. కిమర్థం వా విధురో దుఃఖజీవితః ? ౭౬

తాం స్తథై వావృతాన్ సిగ్భి ర్మృత్యుగ్రస్తాన్ విచేతసః,
స్వయం చ కృపణః సిక్షు పశ్య న్న ప్యబుధోఽపతత్. ౭౭

తం లబ్ధ్వా లుబ్ధకః క్రూరః కపోతం గృహమేధినమ్,
కపోతకాన్ కపోతీం చ సిద్ధార్థః ప్రయయౌ గృహమ్. ౭౮

అనుకూలయు అనురాగవతియు నగు నా ప్రియభార్య, నన్ను గూట వదలి, తన కన్నసంతానముతో స్వర్గమునకు వెళ్ళి పోవుచున్నది. ౭౫

భార్యయు పిల్లలును జనిపోయి, శూన్యశూన్యుడనై నేను ఈ శూన్యమైన గృహమున, దుఃఖజీవితముతో విధురుడనై ఇఁకెందుకు బ్రదికియుండవలెను ? ౭౬

అని తలచి, వగచుచు, ఆ మగపావురము, అంతకుమున్నే వలలో బడి చనిపోవుటకు సిద్ధముగా నున్న భార్యను పిల్లలను కన్నులార జూచుచు నుండియు, తెలివిమాలి, తానును దీనదీన స్థితిం బడి, వారితోపాటు తానుకూడ నశించుటకై యా వలలో బడెను. ౭౭

వెంటనే, క్రూరుడగు ఆ లుబ్ధకుడు, వలలో బడి చిక్కుపడిన ఆ మగపావురమును, ఆడుపావురమును, పిల్లలను, జూచి, ఈనాడు పెద్ద అదృష్టము కలిసి వచ్చిన దని సంతోషించుచు, తన యింటికి బోయెను. ౭౮

ఏవం కుటుంబ్యశాంతాత్మా ద్వంద్వారామః పతత్రివత్,
పుష్ణన్ కుటుంబం కృపణః సానుబంధోఽవసీదతి. ౭౩

యః ప్రాప్య మానుషం లోకం ముక్తిద్వార మపావృతమ్,
గృహేషు ఖగవ త్సక్త స్త మారూఢచ్యుతం విదుః. ౭౪

ఇతి శ్రీమద్భాగవతే ఏకాదశస్కంధే సప్తమోఽధ్యాయః.

ఇట్లే గృహమేధి యగువాడు, అశాంతాత్ముడై, ద్వంద్వములయందు దగులువడి, కుటుంబమును పోషించుకొనుచు, దీనుడై, పావురమువలె, తుదిని సానుబంధముగా నశించును. ౭౩

తెఱవబడిన ముక్తిద్వార మగు మర్త్యలోకమును పొందియు, ఇట్లు పక్షివలె, గృహాసక్తుడై యుండువానిని ఆరూఢచ్యుతుడని యందురు. ౭౪

ఇది శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున
ఏడవ యధ్యాయము.

బ్రాహ్మణ ఉవాచ

సుఖ మైంద్రియకం రాజన్! స్వర్గే నరక ఏవచ,
దేహినో య ద్యథా దుఃఖం తస్మా న్నేచ్ఛేత త ద్బుధః. ౧

గ్రాసం సుమ్మృష్టం విరసం మహాంతం స్తోక మేవ వా,
యదృచ్ఛయై వాపతితం గ్రసే దాజగరోఽక్రియః. ౨

శయీతాహాని భూరీణి నిరాహారోఽనుపక్రమః
యది నోపనయే ద్గ్రాసో మహాహి రివ దిష్టభుక్. ౩

ఓజస్సహోబలయుతం బిభ్ర ద్దేహ మకర్మకమ్,
శయానో వీతనిద్రశ్చ నేహేతేంద్రియవా నపి. ౪

బ్రాహ్మణుడు చెప్పెను

రాజా! ఇంద్రియములవలన గలుగు సుఖము, స్వర్గము నందును నరకమునందును గూడ గలుగును. దేహికి దుఃఖ మెట్లు కలుగునో, సుఖముకూడ అట్లే తనకు దానే కలుగును. కావున, పండితు డగువాడు, తాను దానిని గోరగూడదు. ౧

రుచి కలదిగాని, లేనిదిగాని, అధికముగాగాని, స్వల్పముగా గాని, యదృచ్ఛాలబ్ధమైన ఆహారమునే,ఉదాసీనుడై అజగరవృత్తి నవలంబించి భుజించుచుండవలెను. ౨

ఆహారము లభింపకపోవునెడల, ఎన్నినా ళ్ళయినను పరే, నిరాహారుడుగా, ఆ ఆహారముకొరకు ఎట్టి ప్రయత్నము చేయక, మహాహివలె పడియుండవలెను. ౩

ఓజస్సహోబలయుత మైన దేహమును ధరించి, ఎట్టికర్మయం దును బ్రవర్తింపక, జాగరూకుడై శయనింపవలయునేగాని, ఇంద్రి యములు కలవాడే మైనను, తద్వ్యాపారముల నభిలషింపరాదు. ౪

మునిః ప్రసన్నగంభీరో దుర్విగాహ్యో దురత్యయః,
అనంతపారో హ్యక్షోభ్యః స్తిమితోద ఇవార్ణవః. ౫
సమృద్ధకామో హీనో వా నారాయణపరో మునిః,
నోత్సర్పేత న శుష్యేత సరిద్భి రివ సాగరః. ౬
దృష్ట్వా స్త్రియం దేవమాయాం తద్భావై రజితేంద్రియః,
ప్రలోభితః పత త్యంధే తమ స్యగ్నౌ పతంగవత్. ౭

యోషిద్ధిరణ్యాభరణాంబరాది
ద్రవ్యేషు మాయారచితేషు మూఢః,
ప్రలోభితాత్మా హ్యుపభోగబుద్ధ్యా
పతంగవ న్నశ్యతి నష్టదృష్టిః. ౮

ప్రసన్నగంభీరుడై, దుర్విగాహ్యుడై, దురత్యయుడై, అవధి లేనివాడై, క్షోభింపజేయ గలుగనివాడై, ముని, నిశ్చలోదక మైన సముద్రమువలె నుండవలెను. ౫

సమృద్ధకాము డయ్యును, హీను డయ్యును, ముని యగు వాడు, నారాయణపరాయణుడై, నదులతో సముద్రమువలె, ఎదుగు పొడుగులు లేక యుండవలెను. ౬

దేవమాయామయి యైన స్త్రీని జూచి, తద్భావములచే మోహితుడై, ఇంద్రియముల నడచుకొన నేరక, తద్వశు డగు వాడు, అగ్నిలో మిడుతవలె, అంధతామసమున బడి సమూలముగ నశించును. ౭

మాయారచితము లైన ధన కనక వనితా ఆభరణాదుల యందు లోభము గలిగి, మూఢుడై, వాని ననుభవింత మను బుద్ధితో ఆశించునతడు నష్టదృష్టియై, మిడుతవలె నశించును. ౮

స్తోకం స్తోకం గ్రసే ద్గ్రాసం దేహో వర్తేత యావతా,
గృహా నహింస న్నాతిష్ఠే ద్వృత్తిం మాధుకరీం మునిః. ౯

అణుభ్యశ్చ మహద్భ్యశ్చ శాస్త్రేభ్యః కుశలో నరః,
సర్వత స్సార మాదద్యా త్పుష్పేభ్య ఇవ షట్పదః. ౧౦

సాయంతనం శ్వస్తనం వా న సంగృహ్ణీత భిక్షితమ్,
పాణిపాత్రోదరామత్రో మక్షికేవ న సంగ్రహీ. ౧౧

సాయంతనం శ్వస్తనం వా న సంగృహ్ణీత భిక్షితమ్,
మక్షికా ఇవ సంగృహ్ణన్ సహ తేన వినశ్యతి. ౧౨

మాధుకరవృత్తి నవలంబించి తనశరీరము నిలుచునంత పాటిగా మాత్రమే ఆహారమును కొంచెము కొంచెము గ్రహించుచు, తన కాహారము నిచ్చు గృహములను అనగా గృహస్థులను బాధింపక మెలగవలెను. ౯

మనుజుడు, చిన్నవియు పెద్దవియు నగు శాస్త్రములవలన, పుష్పములలోనుండి తుమ్మెదవలె, నేర్చిన సారము గ్రహింపవలెను.

తనదోసిలి నిండునంతయో, లేక తనయుదరము నిండునంతయో, ఆహారమును గ్రహించి, భుజింపవలెనేగాని, సాయంతనమున కని, రేపటి కని, తుమ్మెదవలె, నిలువ చేసికొన గూడదు.

తాను భిక్షించుకొనిన యాహారమును, రేపటి కని మాపటి కని సంగ్రహింప గూడదు. అట్లు చేసినయెడల తేనె కూడబెట్టిన తేనెటీగలువలె, దానితో గూడ నశించును. ౧౨

పదాపి యువతీం భిక్షు ర్న స్పృశే ద్దారవీ మపి,
స్పృశ న్కరీవ బధ్యేత కరిణ్యా అంగసంగతః. ౧౩
నాధిగచ్ఛేత్ స్త్రియం ప్రాజ్ఞః కర్హిచి న్మృత్యు మాత్మనః,
బలాధికై స్స హన్యేత గజై రన్యై ర్గజో యథా. ౧౪
న దేయం నోపభోగ్యం చ లుబ్ధై ర్య ద్దుఃఖసంచితమ్,
భుంక్తే త దపి తచ్చాన్యో మధుహేవార్థవి న్మధు. ౧౫
సుదుఃఖోపార్జితై ర్విత్తై రాశాసానాం గృహాశిషః,
మధుహే వాగ్రతో భుంక్తే యతి ర్వై గృహమేధినామ్. ౧౬

కొయ్యతో చేయబడిన స్త్రీమూర్తినైని కాలితోగూడ దాకరాదు. అట్లు తాకినయెడల, ఆడయేనుగును గోరి పోయిన మగయేనుగువలె, బద్ధుడగును. ౧౩

ప్రాజ్ఞుడగువాడు స్త్రీ నెన్నడు పొందగూడదు. అది తనకు మృత్యువే యని తెలిసికొనవలెను. అట్లు పొందువాడు, అడవిలో మదించిన యితర గజములచేత గజమువలె, వధింపబడును. ౧౪

ఈయక, అనుభవింపక, లోభముతో నెన్నడును కష్టపడి ధనమును గూడబెట్ట గూడదు. అట్లు కూడబెట్టినచో, తేనెటీగలు సంగ్రహించిన తేనెతుట్టెలను గొట్టువాడువలె, ఇతరుడు హరించి వేయును. ౧౫

గృహస్థులు, తమకొఱకని మిక్కిలి కష్టపడి సంపాదించి నిలువ చేసి యుంచికొనిన ధనములను, యతి యగువాడు, తేనెటీగలు ప్రోగుచేసిన తేనెను వానిని గొట్టువాడువలె, తాను ముందు మున్నుగా అనుభవించును. (కావున, వానికి ధనసంగ్రహ నావశ్యకత యేమాత్రము లేదు.) ౧౬

గ్రామ్యగీతం న శ్రుణుయా ద్యతి ర్వనచరః క్వచిత్,
శిక్షేత హరిణా ద్విద్ధా న్మృగయో ర్గీతమోహితాత్. ౧౭

నృత్తవాదిత్రగీతాని జుషన్ గ్రామ్యాణి యోషితామ్,
ఆసాం క్రీడనకో వశ్య ఋష్యశృంగో మృగీసుతః. ౧౮

జిహ్వయాతిప్రమాథిన్యా జనో రసవిమోహితః,
మృత్యు మృచ్ఛ త్యసద్బుద్ధి ర్మీనస్తు బడిశై ర్యథా. ౧౯

ఇంద్రియాణి జయం త్యాశు నిరాహారా మనీషిణః,
వర్జయిత్వా తు రసనం త న్నిరస్య న్న వర్ధతే. ౨౦

వనచరు డైన యతి యెన్నడును గ్రామ్యగీతములను విన రాదు. లుబ్ధకులసంగీతమును విని మోహితమై పట్టుకొనబడు లేడి వలన ఈశిక్షను బాగుగా పొందవలెను. ౧౭

గ్రామ్యము లైన స్త్రీల నృత్త వాదిత్ర గీతాదికములను విని, మృగీసుతు డగు ఋశ్యశృంగుడు అవశ్యము వారలచేతిలో నొక ఆటబొమ్మగా వశపడి పోయినాడుగదా? ౧౮

జిహ్వ మిక్కిలి క్షోభ పెట్టు స్వభావము కలది. కావున, రుచికి ఆశపడువాడు, ఎఱ కాశపడి వచ్చిన చేపవలె, నశించును.

నిరాహారు లైన మనీషులు ఇంద్రియములను త్వరగా జయింప గలరు. కావున, రసనేంద్రియమును పూర్తిగా వర్జింపకున్నచో, మరల నింద్రియవ్యాపారము బలిష్ఠ మగును. ౨౦

తావ జ్జితేంద్రియో న స్యా ద్విజితాన్యేంద్రియః పుమాన్,
న జయే ద్రసనం యావ జ్జితం సర్వం జితే రసే. ౨౧

పింగళా నామ వేశ్యాసీ ద్విదేహనగరే పురా,
తస్యా మే శిక్షితం కించి న్నిబోధ నృపనందన! ౨౨

సా స్వైరి ణ్యేకదా కాంతం సంకేత ఉపనేష్యతీ,
అభూ త్కాలే బహి ర్ద్వారి బిభ్రతీ రూప ముత్తమమ్. ౨౩

మార్గ ఆగచ్ఛతో వీక్ష్య పురుషాన్ పురుషర్షభ!
తాన్ శుల్కదాన్ విత్తవతః కాంతాన్ మేనేఽర్థకాముకా. ౨౪

ఇతర ఇంద్రియముల నన్నిటిని నోంచియు, రసనేంద్రియమును పూర్తిగా జయింపనంతవఱకు, మనుజుడు, జితేంద్రియుడు కానేరడు. కావున, రసమును జయించినంతన సర్వము జయింపబడినదే యగును. ౨౧

పూర్వము విదేహ నగరమునందు పింగళ యను నొక వేశ్య యుండెను. ఆమెవలన నే నొకింత నేర్చికొంటిని. అది చెప్పెదను. వినుము. ౨౨

ఆ స్వైరిణి యొకనాడు బాగుగా అలంకారము చేసికొని, విటునికొఱ కెదురు చూచుచు, వెలుపలివాకిట గూర్చుండి యుండెను. ౨౩

దారిని వచ్చు బోవు పురుషులను జూచి, ఆ జారిణి, అర్థకాముకయై యుండి, వారు తనకొఱకే వచ్చుచున్నా రనియు, ధన మీగల రనియు, నెంచుచు నుండెను. ౨౪

ఆగతే ష్వపయాతేషు సా సంకేతోపజీవినీ,
అ ప్యన్యో విత్తవాన్ కోఽపి మా ముపైష్యతి భూరిదః. ౨౫
ఏవం దురాశయా ధ్వస్తనిద్రా ద్వా ర్యవలంబినీ,
నిర్గచ్ఛతీ ప్రవిశతీ నిశీథం సమపద్యత. ౨౬
తస్యా విత్తాశయా శుష్యద్వక్త్రాయా దీనచేతసః,
నిర్వేదః పరమో జజ్ఞే చింతాహేతు స్సుఖావహః. ౨౭
తథా నిర్విణ్ణచిత్తాయా గీతం శ్రుణు యథా మమ,
నిర్వేద ఆశాపాశానాం పురుషస్య యథా హ్యసిః,
న హ్యంగజాతనిర్వేదో దేహబంధం జిహాసతి. ౨౮

అట్లు పలువురు దారిని వచ్చి పోగా, మఱొక డెవడో, డబ్బు గలవాడు, వచ్చు ననియు, తనకు బుష్కలముగా నిచ్చు ననియు, గోరుకొనుచు, ఆశతో నామె కూర్చుండి యుండెను.

ఇట్లు దురాశతో ఆ జారిణి నిద్ర మాని, వెలుపలికి వచ్చుచు, లోనికి బోవుచు, నుండెను. అప్పటికి అర్ధరాత్ర మయ్యెను. ౨౬

ధనాశతో ముఖ మెండి, దుఃఖితురాలైన యా పింగళ కప్పుడు పెద్ద నిర్వేదము కలిగెను. ౨౭

అట్లు నిర్విణ్ణచిత్తయై యా జారిణి యిట్లని తలపోసెను. రాజా! ఆమె తలపోసిన విధమును నీకు నే జెప్పుచున్నాను. వినుము. పురుషునకు నిర్వేదము, ఆశాపాశములకు కత్తివంటిది. ఎందువలన నన — నిర్వేదము కలుగని పురుషుడు దేహబంధమును బాయ నేరడు. ౨౮

పింగళోవాచ

అహో! మే మోహవితతిం పశ్యతాఽవిజితాత్మనః,
యా కాంతా దసతః కామం కామయే యేన బాలిశా. ౨౯

సతం సమీపే రమణం రతిప్రదం
విత్తప్రదం నిత్య మిమం విహాయ,
అకామదం దుఃఖభయార్తిశోక
మోహప్రదం తుచ్ఛ మహం భజేఽజ్ఞా. ౩౦

అహో! మయాత్మా పరితాపితో వృథా
సాంకేత్యవృత్త్యా హ్యతిగర్హ్యవార్తయా,
స్త్రైణా న్నరా దర్థతృషోఽనుశోచ్యాత్
క్రీతేన విత్తం రతి మాత్మనేచ్ఛతీ. ౩౧

పింగళ యనుకొనెను

అక్కటా! అజితాత్మ నగు నా అవివేకమును, మోహ ప్రకారమును జూడుడు. తుచ్ఛుడైన కాంతునిద్వారా కామమును గామించుచు నున్నాను. ౨౯

చేరువనే పాయక యుండి, రమింప జేయుచు, రతిప్రదుడై విత్తప్రదుడైన కాంతుని వదలి, కామము నీయ రాకుండుటయే గాక, దుఃఖమును భయమును ఆర్తిని శోకమును మోహమును గలుగజేయు తుచ్ఛకాంతుని బొంద గోరుచుంటిని. ౩౦

అక్కటా! నేను అతిగర్హ్యమైన జారిణీవృత్తి ననుసరించి, నాయాత్మను వ్యర్థముగా తపింప జేసికొనినాను. స్త్రీలంపటులు అర్థలుబ్ధులు అనుశోచ్యులు నగు నరులకు నమ్ముడుపోయి, రతిని విత్తమును పొంద గోరితినిజుమా! ౩౧

యదస్థిభి ర్నిర్మితవంశవంశ్య
స్థూణాం త్వచా లోమనఖైః పినద్ధమ్,
క్షరన్నవద్వార మగార మేత
ద్విణ్మూత్రపూర్ణం మ దుపైతి కాన్యా ? ౩౨

విదేహానాం పురే హ్యస్మి న్నహ మేకైవ మూఢధీః,
యాఽన్య మిచ్ఛ న్త్యస త్యస్మా దాత్మదా త్కాంత మచ్యుతాత్.

సుహృ త్ప్రేష్ఠతమో నాథ ఆత్మా చాయం శరీరిణామ్,
తం విక్రీ యాత్మనై వాహం రమేఽనేన యథా రమా. ౩౪

లావులైన వెదురుగడలను బోలిన యెముకలతో నిర్మింపబడి, లోమములతో నఖములతో కప్పబడి, స్రవించు నవ ద్వారములు గలిగి, విణ్మూత్రములతో నిండియున్న ఆగారరూప మగు నీ శరీరమును, నేను కాక, మఱొకతె యెవతె, కాంతునిగా దలచి, వాంఛించును ? ౩౨

ఈ విదేహ పురమునందు నిజముగా నే నొక్కతెనే మూఢురాలను. ఎందువలన నన — ఆత్మప్రదు డైన అచ్యుతుని కంటె నితరుని మఱొకనిని కాంతునిగా నమ్మి, దుష్టురాలనై, వానినే కోరుకొనుచున్నాను. ౩౩

శరీరధారులకు సుహృత్తు, మిక్కిలి ప్రియుడు, నాథుడు, ఆత్మయు నగు నీ యీశ్వరునకు నన్నమ్ముకొని, వానితో లక్ష్మీ దేవివలె నిక రమింతును. ౩౪

కియత్ ప్రియం తే వ్యభజన్ కామా యే కామదా నరాః,
ఆద్యంతవంతో భార్యాయా దేవా వా కాలవిద్రుతాః? ౩౫
నూనం మే భగవాన్ ప్రీతో విష్ణుః కేనాపి కర్మణా,
నిర్వేదోఽయం దురాశాయా యన్మే జాతః సుఖావహః. ౩౬
మైవం స్యు ర్మందభాగ్యాయాః క్లేశా నిర్వేదహేతవః,
యేనానుబంధం నిర్హృత్య పురుష శ్శమ మృచ్ఛతి. ౩౭
తేనోపకృత మాదాయ శిరసా గ్రామ్యసంగతాః,
త్యక్త్వా దురాశాః శరణం వ్రజామి త మధీశ్వరమ్. ౩౮

కామములకును, నరులకును, కామప్రదు లగు దేవతలకును, ఆద్యంతములు గలవు. కాలముచే నివి యెల్ల నుపద్రవము నొందుచుండును. కావున, నిట్టివారు భార్య కేమి ప్రియమును సమకూర్ప గలిగి యుందురు? ౩౫

పూర్వము నే నొనరించిన యేసుకృతవిశేషముననో, సర్వవ్యాపి యగు భగవంతుడు ప్రీతు డై నాడు. తదనుగ్రహమున, సుఖావహ మైన యీ నిర్వేదము, దురాశాహత నైన నా కీనాడు కలిగినది. ౩౬

నేను మందభాగ్యురాలనే అయి యుందునేని, నిర్వేదము కలుగుటకు కారణము లైన యిట్టి క్లేశములు నాకు కలుగవు. ఈ నిర్వేదముచేతనే సంసారబంధము నెడసి, మనుజుడు పరమశమము నొంద గలుగుచున్నాడు. ౩౭

ఇంతదనుక, గ్రామ్యవిషయములయందు దగిలి మూఢనై యున్న నే నీనాడు భగవంతుని మహోపకార రూప మగు ఈ నిర్వేదము నవలంబించి, తుచ్ఛ మైన ఆశను త్యజించి, సర్వాధీశ్వరు డగు ఆ భగవంతునే శరణు పొందెదను. ౩౮

సంతుష్టా శ్రద్దధ త్యేవం యథాలాభేన జీవతీ,
విహారా మ్యమునై వాహ మాత్మనా రమణేన వై. ౩౯

సంసారకూపే పతితం విషయై ర్మూషితేక్షణమ్,
గ్రస్తం కాలాహినాత్మానం కోఽన్య స్తం త్రాతు మీశ్వరః? ౪౦

ఆత్మైవ హ్యాత్మనో గోప్తా నిర్విద్యేత యథాఽఖిలాత్,
అప్రమత్త ఇదం పశ్యేద్ గ్రస్తం కాలాహినా జగత్. ౪౧

బ్రాహ్మణ ఉవాచ

ఏవం వ్యవసితమతి ర్దురాశాం కాంతతర్షజామ్,
ఛిత్వోపశమ మాసాద్య శయ్యా ముపవివేశ సా. ౪౨

ఈ నిశ్చయమును బాయక, శ్రద్ధబూని, నిత్యసంతుష్టనై యదృచ్ఛాప్రాప్త మగుదానితో జీవించుచు, హృదయరమణు డగు నాత్మారామునితో విహరింతును. ౩౯

విషయములవలన కనులు కానరాక, సంసారకూపమున బడిపోయి, కాలసర్పముచే కాటువేయబడిన తన్నుద్ధరింప భగవంతుడుగాక, మఱొక డెవడు కలడు? ౪౦

ఇట్లు సమస్తజగము కాలాహిచే గ్రస్త మగుచున్న దని ప్రత్యక్షముగా జూచి, ప్రమాదము పొందక, సమస్తమును రోసి, నిర్వేదమును బొందినవానికి రక్షకుడు పరమాత్మయే. ౪౧

బ్రాహ్మణు డనెను.

ఇట్లు నిశ్చయించుకొని, విటులమీది యిచ్ఛచే గలిగిన దురాశ బోనడచికొని, ఆ పింగళ, అత్యంతము ఉపశమమును బొంది, ప్రక్కపై పరుండి సుఖముగా నిద్రించెను. ౪౨

ఆశా హి పరమం దుఃఖం నైరాశ్యం పరమం సుఖమ్,
యథా సంఛిద్య కాంతాశాం సుఖం సుష్వాప పింగళా. ౪౩

ఇతి శ్రీమద్భాగవతే ఏకాదశస్కంధే అష్టమోఽధ్యాయః.

బ్రాహ్మణ ఉవాచ

పరిగ్రహో హి దుఃఖాయ య ద్యత్ ప్రియతమం నృణామ్,
అనంతం సుఖ మాప్నోతి త ద్విద్వాన్ య స్త్వకించనః. ౧

కావున, ఆశ, పరమ దుఃఖములకు మూలము. నైరాశ్యము, పరమసుఖముసుమా! పింగళ, విటులపై నాశను త్యజించి వేసినపిదప, సుఖముగా నిద్రించినదికదా ! ౪౩

ఇది శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున
ఎనిమిదవ అధ్యాయము.

బ్రాహ్మణుడు చెప్పెను

తమ కేదేది యిష్టమో, అది యది కూడబెట్టుకొనుట వలన మిక్కిలి దుఃఖము సంభవించును. ఇది యెఱిగిన అకించనుడు అనంత మైన సుఖము ననుభవించును. ౧

సామిషం కురరం జఘ్ను ర్బలినోఽన్యే నిరామిషాః,
త దామిషం పరిత్యజ్య స సుఖం సమవిందత. ౨

న మే మానావమానౌ స్తో న చింతా గేహపుత్రిణామ్,
ఆత్మక్రీడో హ్యాత్మరతో విచరా మీహ బాలవత్. ౩

ద్వా వేవ చింతయా ముక్తౌ పరమానంద ఆప్లుతౌ,
యో విముగ్ధో జడో బాలో యశ్చ బుద్ధేః పరం గతః. ౪

క్వచిత్ కుమారీ త్వాత్మానం వృణ్వానాన్ గృహ మాగతాన్,
స్వయం తా నర్హయామాస క్వాపియాతేషు బంధుషు, ౫

ఒక కురరపక్షి, మాంసమును సంపాదించుకొని వచ్చు చుండగా, మాంసము దొరకని యితరపక్షులు, బలము గలవి, దానిని తన్ని, ఆ మాంసమును లాగికొనెను. ఆ మాంసమును వదలివైచిన తరువాత ఆ కురరపక్షి మిక్కిలి సుఖముగా నుండెను. ౨

నాకు మానావమానములుగాని, గేహపుత్రాదులు గల్గ గృహస్థుల కుండు దిగులు మున్నగునవిగాని, లేవు. నేను నాలోనగ ఆడుకొనుచు, నాలో నేనే సంతోషపడుచు, బాలకుడువలె చరించుచుందును. ౩

చింత లేక, పరమానందరసమున మునిగి యుండువారు ఇరువురే సుమా! వా రెవ రన — విముగ్ధుడు జడుడు నగు బాలుడును; ప్రకృతికంటె పరుడగు పరమేశ్వరుని పొందినవాడును. ౪

ఒక కన్యకను పరిణయమునకు నిశ్చయము చేసికొనుటకు బంధువులు వచ్చిరి. అపు డాకన్యతలిదండ్రు లింట లేరు. అపు డాకన్యయే స్వయముగా వారిని గౌరవింపవలసి వచ్చెను, ౫

తేషా మభ్యవహారార్థం శాలీ న్రహసి పార్థివ!
అవఘ్నంత్యాః ప్రకోష్ఠస్థా శ్చక్రుః శంఖాః స్వనం మహత్. ౬

సా త జ్జుగుప్సితం మత్వా మహతీ వ్రీడితా తతః,
బభం జైకైకశః శంఖా న్ద్వౌ ద్వౌ పాణ్యో రశేషయత్. ౭

ఉభయో ర ప్యభూ ద్ఘోషో హ్యవఘ్నంత్యాః స్మ శంఖయోః,
తత్రా ప్యేకం నిరభిన దేకస్మా న్నాభవ ద్ధ్వనిః. ౮

అన్వశిక్ష మిమం తస్యా ఉపదేశ మరిందమ!
లోకా ననుచర న్నేతాన్ లోకతత్త్వవివిత్సయా. ౯

వారి కాహారమును వండి పెట్టుట కాకన్య, స్వయముగా రహస్యముగా వడ్లు దంప మొదలిడెను. అపు డామె ముంజేతుల గాజు లూరక పెద్ద చప్పుడు చేయ దొడగెను. ౬

అది చూచి, అగౌరవముగా తలచి, ఆ కుమారిక, ఒక్కొక్కటి పగులగొట్టి, రెండుచేతుల రెండేసి రెండేసి గాజులను మిగిల్చికొనెను. ౭

అట్లు చేసి, మరల వడ్లు దంప మొదలిడగా, ఆ గాజులు కూడ పెద్ద చప్పుడు చేయ సాగెను. అపు డాకుమారి ఒక్కొక్కటి పగులగొట్టి, ఒక్కొక్క చేతికి ఒక్కొక్కటి మాత్రమే మిగిల్చెను. అప్పు డవి యేమాత్రము చప్పుడు చేయలేదు. ౮

లోకతత్త్వము నెఱిగికొను కోర్కెతో చరించుచు నేను, ఆకుమారికవలన ఈ ఉపదేశమును బడయ గలిగితిని. ౯

వాసే బహూనాం కలహో భవే ద్వార్తా ద్వయో రపి,
ఏక ఏవ చరే త్తస్మా త్కుమార్యా ఇవ కంకణః. ౧౦
మన ఏకత్ర సంయుజ్యా జ్జితశ్వాసో జితాసనః,
వైరాగ్యాభ్యాసయోగేన ధ్రియమాణ మతంద్రితః. ౧౧

యస్మి న్మనో లబ్ధపదం యథైత
చ్ఛనై శ్శనై ర్ముంచతి కర్మరేణూన్,
సత్త్వేన వృద్ధేన రజ స్తమశ్చ
విధూయ నిర్వాణ ముపై త్యనింధనమ్. ౧౨

తథైవ మాత్మ న్యవరుద్ధచిత్తో
న వేద కించి ద్బహి రంతరం వా,

పెక్కు రున్నచో, కలహము బయలుదేఱును. ఇరువు రున్నను సంతియే. కావున, కుమారీకంకణమువలె, ఒక్కడే సంచరింపవలెను. ౧౦

ఏమాత్రము అలసత్వమును పొందక, శ్వాసలను గెలిచి, ఆసనజయము గలిగి, వైరాగ్యాభ్యాస యోగ వశమున నిరోధించి, మనస్సు నొక్కచో నిలుపవలెను. ౧౧

మనస్సు, భగవంతునియందు నిలుకడ నొందుకొలది, మెల్లమెల్లగా కర్మరేణువులను త్యజించివేయును. అపుడు వృద్ధి పొందిన సత్త్వముతో రజస్సును తమమును దూరము చేసివేసి, గుణకార్యములతో విక్షేపము నొందక, అచంచలమైన బ్రహ్మస్థితిని పొందగలడు. ౧౨

అట్లు పరమాత్మయందు నిలిపిన చిత్తము గలవాడు, ఇషుకారుడు తనప్రక్కనే పోవుచున్న మహారాజునుగూడ జూడ

యథేషుకారో నృపతిం వ్రజంత
మిషౌ గతాత్మా న దదర్శ పార్శ్వే. ౧౩

ఏకచార్యనికేతః స్యా దప్రమత్తో గుహాశయః,
అలక్ష్యమాణ ఆచారై ర్ముని రేకోఽల్పభాషణః. ౧౪

గృహారంభో హి దుఃఖాయ విఫల శ్చాధ్రువాత్మనః,
సర్పః పరకృతం వేశ్మ ప్రవిశ్య సుఖ మేధతే. ౧౫

ఏకో నారాయణో దేవః పూర్వసృష్టం స్వమాయయా,
సంహృత్య కాలకలయా కల్పాంత ఇద మీశ్వరః. ౧౬

నట్లే, లోపలగాని, వెలుపలగాని, ఏదిగాని ఏకాంచెమేని, తెలియడు. ౧౩

ముని యగువాడు ఏకాకియై చరింపవలెను. ఒక్కచోట స్థావరము నేర్పఱుచుకొని, నిలువరాదు. ప్రమత్తుడు కాగూడదు. గుహాశయుడై, తన యాచారములు వెలిగాకుండ నుండవలెను. అల్పభాషియై యుండవలెను. ౧౪

నశ్వర మైన దేహము గలవాడుగావున, మనుజునకు గృహారంభము కేవలము దుఃఖమునకే గాక, వ్యర్థముకూడ అగును. సర్పము, ఇతరులు చేసినయింట ప్రవేశించి యుండి, సుఖముగా నిలుచుచున్నదిగదా! ౧౫

ఒక్కడే యగు శ్రీమన్నారాయణుడే, స్వమాయచే పూర్వసృష్ట మగు నీ సమస్తమును కాలకలచే నుపసంహరించి —

ఏక ఏ వాద్వితీయోఽభూ దాత్మాధారో నిరాశ్రయః,
కాలే నాత్మానుభావేన సామ్యం నీతాసు శక్తిషు,
సత్త్వాది ష్వాదిపురుషః ప్రధానపురుషేశ్వరః. ౧౭
పరాపరాణాం పరమ ఆస్తే కైవల్యసంజ్ఞితః,
కేవలానుభవానందసందోహో నిరుపాధికః. ౧౮

కేవలాత్మానుభావేన స్వమాయాం త్రిగుణాత్మికామ్,
సంక్షోభయన్ సృజ త్యాదౌ తయా సూత్ర మరిందమ! ౧౯
తా మాహు స్త్రిగుణవ్యక్తిం సృజంతీం విశ్వతోముఖమ్,
యస్మిన్ ప్రోత మిదం విశ్వం యేన సంసరతే పుమాన్. ౨౦

అప్పు డాత్మానుభావమున, సత్త్వాదిశక్తులు సామ్యము నొందగా, పరమేశ్వరు డగు నాతడు, ఏ స్ఫూర్తియు లేక, కేవలుడై, సజాతీయ విజాతీయ భేద రహితుడై, సర్వాధారుడై, నిరాశ్రయుడై, ప్రధానపురుషుడై, యుండును. ౧౭

అపుడు, పరములు అనగా బ్రహ్మాదులకును, అపరములు అనగా ముక్తజీవాదులకును, పొంద దగినవాడై, కైవల్య డను పేర వెలయుచుండును. అప్పు డాతని కేయుపాధియు లేదు. కేవలానుభవానంద సందోహమే ఆ పరమేశ్వరుని లక్షణము. ౧౮

అరిందముడ వగు నో యదుమహారాజా! అట్లు కేవలుడై యున్న ఆ పరమాత్మయే కేవలాత్మానుభావముచే, త్రిగుణాత్మిక యగు నిజమాయను సంక్షోభపెట్టి, మొట్టమొదటగా మహత్తత్త్వ మును సృజించుచున్నాడు. ౧౯

ఆ మహత్తత్త్వమే, త్రిగుణములకు కార్య మనియు, నానావిధమై త్రిగుణాత్మక మైన అహంకారముద్వారా విశ్వమును

యథోర్ణనాభి ర్హృదయా దూర్ణాం సంతత్య వక్త్రతః,
తయా విహృత్య భూయ స్తాం గ్రస త్యేవం మహేశ్వరః. ౨౧

యత్ర యత్ర మనో దేహీ ధారయే త్సకలం ధియా,
స్నేహాద్ ద్వేషా ద్భయా ద్వాపి యాతి త త్తత్సరూపతామ్. ౨౨

కీటః పేశస్కృతం ధ్యాయన్ కుడ్యాం తేన ప్రవేశితః,
యాతి తత్సాత్మ్యతాం రాజన్! పూర్వరూప మసంత్యజన్. ౨౩

సృజించుచున్న దనియు, చెప్పుచున్నారు. దానియందే ఈ విశ్వమంతయు ప్రోతమై యున్నది. దానివలననే పురుషుడు సంసారమున బడుచున్నాడు. ౨౦

సాలెపురుగు, తనకడుపులో నుండి దారమును నోటి ద్వారా వెలుపలికి విడిచి, గూడుగా విస్తరింపజేసి, మరల నోటి ద్వారా దానిని మ్రింగివేయునటులే, పరమేశ్వరుడును వ్యవహరించుచున్నాడు. ౨౧

దేహధారి, నిశ్చయాత్మక మగు తన బుద్ధిద్వారా ఎందెందు మనస్సు నిలుపునో, స్నేహమువలనగాని, ద్వేషమువలనగాని, భయమువలనగాని, క్రమముగా నాయా స్వరూపములను బొందును. ౨౨

తుమ్మెద, పురుగును దెచ్చి, గూటిలో బెట్టగా, ఆపురుగు భయముచే నిరంతరము ఆ తుమ్మెదనే ధ్యానించుచు ఉండియుండి, ఆ తుమ్మెదతో సమానమైన రూపమును బొందును. తన స్వరూపమును విడనాడకయే అదేదేహమున అట్టిది సంభవించును. (అట్టిదో, దేహాంతరమున తత్సరూపత్వము కలుగుటన నాశ్చర్య మేమి?) ౨౩

ఏవం గురుభ్య ఏతేభ్య ఏషా మే శిక్షితా మతిః,
స్వాత్మోపశిక్షితాం బుద్ధిం శ్రుణు మే వదతః ప్రభో! ౨౪

దేహో గురు ర్మమ విరక్తివివేకహేతు
ర్బిభ్రత్ స్మ సత్త్వనిధనం సతతార్త్యుదర్కమ్,
తత్త్వా న్యనేన విమృశామి యథా తథాపి
పారక్య మి త్యవసితో విచరా మ్యసంగః. ౨౫

జాయాత్మ జార్థ పశు భృత్య గృహా ప్తవర్గాన్
పుష్ణాతి యత్ప్రియచికీర్షతయా వితన్వన్,

ఇట్లీ గురువులవలన నే నిట్టిది నేర్చుకొంటిని. ఇంక, నా దేహమునుండియు కొంత నేర్చుకొంటిని. అది చెప్పుచున్నాను. వినుము. ౨౪

ఈ నా శరీరము, చావు పుట్టువులు గలదియు, నిరంతరము దుఃఖమే ఉత్తరఫలముగా గలదియు నగుటచే నాకు విరక్తి నొందుటకు గురువైనది. తత్త్వములను లెస్సగా విమర్శించి యథార్థమును దెలిసికొనుటకు సాధన మగుటచే నిది నాకు విరక్తికిని గురు వగుచున్నది. అయినను, ఇది యంతమున సృగాలాది పరాధీనమే యని నిశ్చయించుకొని, అసంగుడనై చరించుచున్నాను.

తనకు భోగాదిప్రియమును సంపాదింప వలె నను నిచ్ఛతో, భార్యను, సంతానమును, ధనమును, పశువులను, భృత్యులను, గృహములను, ఆప్తవర్గములను, బోషించి పోషించి, వృద్ధి నొందించుచు, పడరాని బాధలు పడి ధనములను సంపాదించి యుంచి,

స్వాంతే సకృచ్ఛ్వ మవరుద్ధధన స్స దేహః
సృష్ట్వాస్య బీజ మవసీదతి వృక్షధర్మా. ౨౬

జిహ్వైకతోఽము మపకర్షతి కర్హి తర్షా
శిశ్నోఽన్యత స్త్వగుదరం శ్రవణం కుతశ్చిత్,
ఘ్రాణోఽన్యత శ్చపలదృక్ క్వచ కర్మశక్తి
ర్బహ్వ్య స్సపత్న్య ఇవ గేహపతిం లునంతి. ౨౭

సృష్ట్వా పురాణి వివిధా న్యజయాత్మశక్త్యా
వృక్షా న్సరీసృపపశూ న్ఖగదంశమత్స్యా న్,
తై స్తై రతుష్టహృదయః పురుషం విధాయ
బ్రహ్మావలోకధిషణం ముద మాప దేవః. ౨౮

తుట్టతుదకు దేహాంతరప్రాప్తికి బీజరూపమైన కర్మమును సృజించి, ఈ దేహము, వృక్షమువలె నశించిపోవును. ౨౬

నాలుక, ఉదరము, చర్మము, ముక్కు, చెవి మున్నగు నింద్రియములు బలవంతములై, దేహిని, పలువురు సవతులు గృహయజమానునివలె, వేఱువేఱు త్రోవలకు లాగి చిక్కుపఱచుచుండును. ౨౭

బ్రహ్మదేవుడు, అజ యగు నాత్మశక్తిచే, వివిధములైన పురములను, వృక్షములను, సరీసృపములను, పశువులను, పక్షులను, దోమలను, మత్స్యములను, సృజించి, వానివానితో తృప్తిపడక, బ్రహ్మదర్శనమునకు సమర్థుడగు వానిని పురుషుని సృజించి, మిక్కిలి సంతోషపడెను. ౨౮

లబ్ధ్వా సుదుర్లభ మిదం బహుసంభవాంతే
మానుష్య మర్థద మనిత్య మపీహ ధీరః,
తూర్ణం యతేత న పతే దపమృత్యు యావ
న్నిశ్శ్రేయసాయ విషయః ఖలు సర్వతః స్యాత్. ౨౯

ఏవం సంజాతవైరాగ్యో విజ్ఞానాలోక ఆత్మని,
విచరామి మహీ మేతాం ముక్తసంగోఽనహంకృతిః. ౩౦

న హ్యేకస్మా ద్గురో ర్జ్ఞాన ముత్థితం స్యా త్సుపుష్కలమ్,
బ్రహ్మైత దద్వితీయం హి గీయతే బహుధర్షిభిః. ౩౧

అనిత్య మైనను పురుషార్థములను సమకూర్చి ఈయగల యీ మనుష్యశరీరమును, అత్యంతము దుర్లభ మైన దానిని, అనేకజన్మములతుదిని బడయ గలిగి, పూరుషుడు ధీరుడై, యీ శరీరము మృత్యుముఖమున బడకపూర్వమే, నిశ్శ్రేయసమునకు వేగమే ప్రయత్నింప వలయునుగాని, విషయములలో బడి, కూలిపో గూడదు. ౨౯

ఇట్లు వైరాగ్యమును బొంది, విజ్ఞానదృష్టి గలవాడనై, ఆత్మదర్శనము చేసికొనుచు, నేను ముక్తసంగుడనై, అహంకారమును వదలి, ఈ భూమియందు సంచరించుచున్నాను. ౩౦

ఒక్కగురువువలన పుష్కలమైన జ్ఞానము కలుగనేరదు. అద్వితీయ మగు నీ బ్రహ్మమును బ్రహ్మవేత్త లగు మహర్షులు పలుతెఱగుల గానము చేయుచున్నారు. ౩౧

శ్రీభగవానువాచ

ఇత్యుక్త్వా స యదుం విప్ర స్తమామంత్ర్యాంగ! ధీరధీః,
వందితోఽభ్యర్చితో రాజ్ఞా యయౌ ప్రీతో యథాగతమ్. ౩౨

అవధూతవచః శ్రుత్వా పూర్వేషాం న స్స పూర్వజః,
సర్వసంగవినిర్ముక్త స్సమచిత్తో బభూవ హ. ౩౩

ఇతి శ్రీమద్భాగవతే ఏకాదశస్కంధే అవధూతగీతం నామ
నవమోఽధ్యాయః.

శ్రీకృష్ణుడనెను

అని చెప్పగా విని, యదుమహారాజు ఆ బ్రహ్మణ్యమూర్తిని మరల మరల నమస్కరించి, పూజించెను. ఆ అవధూతచంద్రుడును, పోయి వత్తు నని యదువును వీడ్కొని, పరమ ప్రీతితో యథేచ్ఛముగా నేగెను. ౩౨

ఆ అవధూత వాక్యములను విని, మా పూర్వులకు బూర్వుడగు యదుమహారాజు, సర్వసంగవినిర్ముక్తుడై సమచిత్తుడయ్యెను. ౩౩

ఇది శ్రీమద్భాగవతము ఏకాదశస్కంధమున అవధూతగీత మను
తొమ్మిదవ యధ్యాయము.

మా ప్రచురణలు

భారతీయ తత్త్వశాస్త్రము (షడ్దర్శనములు)	2_0_0
రాధారహస్యము (40 గ్రంథముల సారము)	1_4_0
కల్యాణకుంజము	1_4_0
మహాత్మా ఉపాసనీబాబా	1_8_0
భక్తిరసాయనము	2_0_0
పద్మపురాణము	
,, (ఆదిసృష్టిఖండము)	1_8_0
,, (బ్రహ్మఖండము)	1_0_0
,, (భూమిఖండము)	2_0_0
మానవధర్మము	1_0_0
సిద్ధాంత కల్పవల్లి	1_0_0
బదరీయాత్ర (సచిత్రము) (మూడవ కూర్పు)	1_0_0
గురుశిష్యులు (శ్రీరామకృష్ణ వివేకానందులు)	1_0_0
సంకీర్తన మీమాంస	1_0_0
అర్థపంచకము	0_12_0
పరమార్థతత్త్వము	0_12_0
జడభరతుడు	0_12_0
భక్తితత్త్వము	0_12_0
శ్రీ శుకుడు	0_12_0
కాళహస్తీశ్వర శతకము (విపులపీఠిక - 2 వ కూర్పు)	0_8_0
శ్రీ త్రిపురాంతకేశ్వర శతకము	0_4_0
శ్రీ సీతారామ శతకము	0_2_0
హరినామ మహిమ శతకము (2 వ కూర్పు)	0_4_0
భగవత్ప్రాప్తి - ఉపాయములు (2 వ కూర్పు)	0_4_0
ఈశ్వర సాక్షాత్కారము	0_3_0
అష్టాదశశ్లోకగీత	0_12_0
శ్రీరామ పూజావిధానము	0_4_0
శ్రీరామనామ ప్రభావము	0_6_0

☞ వరా:- రు. 1/- కు లోపు వి. పి. లేదు. రు. 5/- లకు మించిన రు. 1_0_0 కి 0_3_0 లు కమీషను. రు. 25/- లకు 0_4_0 లు, రు. 100/- లకు రు. 33_0_0 లు కమీషను ఇవ్వబడును.

—: వివరములకు :—

సాధన గ్రంథ మండలి, తెనాలి.

జానకిరాం ప్రెస్, తెనాలి.